REGD: NO. H 18 విడిప్రతి 0-20పై. 29-10-65 శుక్రవారం

ఉదయాచలము

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 43

అండమాన్‌లో డాక్టరుగానేతేలిన రేణిగుంట దగ్గా 'డాక్టర్'

మెట్రిక్యులేషన్ పరీక్షలు కూడా రాయకుండా, వైజాగ్ విశ్వవిద్యాలయం ఎం.బి.బి.ఎస్., పట్టభద్రుణ్ణని దొంగసర్టిఫికేట్లు సృష్టించి దాదాపు పదేళ్లు ఆంధ్ర ప్రభుత్వంలో డాక్టరుగా పనిచేసి, రేణిగుంటలో వుండగా సి. ఐ. డి. లచే పట్టుబడి, విచారణ ప్రారంభమైనదని తెలిసి వారం రిత్రగించిన పనియా మొదలియార్ అండమాన్‌లో తేలాడట. అక్కడకూడా ప్రభుత్వ డాక్టరుగానే పనిచేస్తున్నాడట. అతనిని యిక్కడకు తీసుకొనివచ్చుటకు ప్రయత్నం జరుగుతున్నదట.

మైసూరు సహాయ నిరాకరణ


నీరివ్వకుంటే నష్టం ఆంధ్రకేనా? కాదు, దేశానికి!

(మా హైదరాబాదు విలేఖరి)

వ్యవసాయోత్పత్తిని పెంచేందుకు పెట్టుబడుల్లాంటి తీసుకోవాలని, దేశరక్షణ చర్యలతో సరిసమానమైన ప్రాముఖ్యత ఆహారోత్పత్తికి యిస్తున్నామని ప్రధాన మంత్రి మొదలు వ్యవసాయమంత్రి వరకూ పదేపదే చెబుతున్నారు. అయినా యిందుకెన్నో అడ్డంకులు ఏర్పడుతున్నాయి.

ఉదాహరణకు రెండవపంటకు కృష్ణా డెల్టాలో నీటిసరఫరావిషయమే తీసుకోండి. గత ఐదారేండ్లనుండి, కృష్ణాడెల్టా భూములకోసమని తుంగభద్ర రిజర్వాయరునుండి నీళ్లువదులుతున్నారు. తుంగభద్ర అంధ్ర, మైసూరురాష్ట్రముల సంయుక్తప్రకటన. ఇందులో నీరు వుభయ రాష్ట్రాల్లోని భూములకు లభ్యంకావలసి వుంది. అయితే, దాదాపు రెండుమూడు లక్షల ఎకరాల్లో రెండవపంటపొగాకు సరిపోయే నీటిని మైసూరుప్రభుత్వం తమ భూములు తయారుగాలేనందువల్ల వుపయోగించుకోలేక పోతున్నది. అక్కడ భూములు తయారై రెండవపంటకు నీరు వుపయోగించుకోగలస్థితి వచ్చేవరకు, ఆంధ్రతోనిధామలకు నీరును సరఫరా చేయవలసిందనీ, నాగార్జునసాగర్ డామ్ పూర్తిగా నిర్మాణం జరిగేవరకు యిలాంటి సౌకర్యం కలిగించేందుకు మైసూరుప్రభుత్వము అంగీకరించాలని ఆంధ్రప్రభుత్వం కోరింది. కృష్ణాడెల్టాలో భూములు తయారుగావున్నాయి. నీరు అందగానే సాగుబడికి రైతులు పూనుకునేటందుకు సంసిద్ధంగావున్నారు. నీరు తమపాలుకు చెందినవేఅయినా, వృధాకానివ్వడం యిందుకని మైసూరు మొదట నమ్మకంచింది. అయినా ఏమేడుకాయేడు ఈ విషయమై మైసూరుతో చర్చలుజరపడం, అందులో కొంత అలస్యంగావడం, ఏరోజుకారోజు రైతులు సిరొస్తాయని సరీక్షిస్తూకూర్చొనడం జరుగుతూవుంది.

ఈ సంవత్సరం మైసూరువారు అనలు నీరివ్వం పొమ్మన్నారు. మైసూరు తానన నట్యులు ఇల్లావతిదీదా అంధ్రకుమనసీరు యిస్తూ పోయినట్లయితే వారు ఒకరోజున తమకీసీరుపై హక్కువీర్పడి పోయిందన వచ్చును, కాబట్టి మనభూములు తయారైనా



నెల్లూరులో గవర్నరు శ్రీ కొనుపిల్లి సమక్షంలో బాలానందం (ఫోటో: ఎతిరాజ్)

ఆన్నీ తెలిసిన నాయకుడు—ఆంధ్రకు స్నేహితుడు, అయినా...
మైసూరు ముఖ్యమంత్రి
శ్రీ నిజలింగప్ప

కాకపోయినా నీరివ్వడం మానాలని వారు పట్టుబట్టారు. మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్పగారు ఆరితేరిన నాయకులు, సంజీవరెడ్డిగారి సన్నిహిత మిత్రులు. నీరు అంధ్రకివ్వక పోవడం, వాటిని వృధాచేయడమేనని వారికి బాగాతెలుసు. పొరుగు రాష్ట్రాల మధ్య తగాదాలన్నింటినీ స్నేహపూర్వకమైన వాతావరణంలో పరిష్కరించుకోవాలని సమ్మేటపుటంబిచారు. అయినా ఈ సంవత్సరం అంధ్రకు నీరివ్వం పొమ్మన్నారు.

ఆహారోత్పత్తిని ఏమైనాసరే సత్వరంగా హెచ్చించాలని దేశనాయకులంతా స్థిర సంకల్పాలైన ఈ సమయంలోనే మైసూరు నాయకులు యిలాంటి వైఖరి సవలంబించారు. ఇందువల్ల కృష్ణాడెల్టా రైతుల కన్నా, దేశం కనీసం 2-50 లక్షల ఎకరాల్లోవండేవరి లభ్యంకాక నష్టపడుతుంది.

కేంద్రప్రభుత్వం కనుక వెంటనే తగు విదేశీ నాణమును కేటాయించినట్లయితే, రెండుమూడు డ్రెడ్జర్లు తెప్పించుకొని, ఇప్పటి కృష్ణ, గోదావరి ప్రధాన కాలవల్లోని ఇసుకను తొలగించి, కనీసం మరో మూడు లక్షల ఎకరాల్లో వరిపంట వండించవచ్చును. కేంద్రంకనుక అదికోత్పత్తిని సత్వరంగా వాంఛిస్తున్నట్లయితే, వెంటనే మైసూరు ప్రభుత్వం తన సహాయ నిరాకరణవైఖరిని త్యజించేట్లు చూడాలి. అవసరమైతే ఈ సీరుపైన అంధ్రకు హక్కు భవిష్యత్తులో ఎన్నటికీ పోదని హామీ నివ్వవచ్చును. అలాగే డ్రెడ్జర్ల దిగుమతికి అనుమతించాలి. ఈ విషయాన్నే మన్య మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీ వెళ్ళి కేంద్ర ఆహారమంత్రి సుబ్రహ్మణ్యంగారికి, ప్రధాని శాస్త్రిగారికి నచ్చజెప్పి వచ్చారు. సుబ్రహ్మణ్యంగారు, డాక్టర్ కె. ఎల్. రావుగారు, వి. సి. సుబ్బారెడ్డిగారు

—కొరవ 7 వ పేజీలో



పాకిస్తాన్ విమానదాడులకు వేలమట్టమైన ఒక పంజాబీగ్రామ దృశ్యం.

వింటే భారతం వినాలె
తింటే గారెలు తినాలి
మరి, త్రాగితే?
నిర్మల కాఫీ త్రాగాలె!
ఇది మా మాటకాదు; అసంఖ్యాకులైన
మా వినియోగదార్ల అభిప్రాయం.
అపురూపమైన మా రెడ్‌లేబిల్
వక్కపొడిని కూడా మరచిపోకండి!
నిర్మల కాఫీ వర్క్స్,
ట్రంకురోడ్డు (ఫోన్ : 280) నెల్లూరు

స్థలం అమ్మబడును

నెల్లూరు నవాబుపేట గంగులనాయుడు గారి మిషన్ వద్ద యిండ్లు-ఫ్యాక్టరీలు కట్టుకొనుటకు సౌకర్యముగా నుండు స్థలము అమ్మబడును. వివరములకు:-

సంతానం అండ్ కో.,
(బుక్ సెల్లర్సు)
ట్రంకురోడ్డు-నెల్లూరు

అడ్రెసు మార్పు

మాయొక్క హోమియో, ఆయుర్వేద మందులషాపు కమల విలాస్ యెదురు మిద్దెపైనుండి, తివ్వరాజువారిసత్రం ప్రక్క వీధిలో బస్సుస్టాండు యెదురుగా గల గదిలోకి మార్చబడినది. ఇది మాయొక్క కష్టమర్సు గమనించగోరుచున్నాము.

సదాశివ మెడికల్ హాల్
(ప్రొప్రైటర్సు: సాధనా ఔషధాలయం, తెనాలి)
ట్రంకురోడ్డు – నెల్లూరు

ఆదవాని జిల్లా ము॥ కోర్టులో

E. P. No. 157 of 1964,
Claim Suit No. 105 of 53-54.
The B. C. C. Stores Ltd., by its Managing Director
—Decree Holder.
AND
K. Bogaiah Chetty
—Judgment Debtor.

పై నెంబరులో వ్రాతివాది తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా యిల్లును పై కోర్టులో 19-11-1965 తేదిన బహిరంగముగా యాలము వేయబడును. కొనదలచినవారు నదరు తేదిన పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరుకావలయునని ఇందువల్ల అందరికీ తెల్పడమైనది.

—: షెడ్యూలు :—

House situated in the village of Chippagiri in Alur Taluk, within the Regn Dt. of Kurnool and Sub-Regn. Dt. of Alur.

(1.) House bearing Door No. 2/19 in ward No. II house facing to East.

Boundaries:-
East.- Rastha. West:- House of Devakkagari Anjinaiah, North - House of Mangoli Pullamma, South:- House of Kasetty Lakshmaiah.

—యం. గురుస్వామిఅయ్యర్,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

In the Court of D. M. C. PUTTUR

E.P. 95/64. T.P.T. Sc. 457/58.
P. S. Govindaswamy Mudally
—Decreeholder.
M. Chokkalinga Mudally
—Judgment Debtor.

The Schedule mentioned properties will be sold in public auction on 29-11-65 within the premises of Puttur D.M.C.

Schedule:-

చిత్తూరు డి. పుత్తూరు సబ్ డి. గంగమక్కగారిపేట అనే కొత్తపేట గ్రామంలో శెట్టి వినాయకర్ గుడి వీధిలో మద్దెల శె. శంకరమొదలి ఇంటికి [ప] శంకరాచార్యుని సత్రము నకు [ఉ] పుత్తూరు అమ్మగ మొదలి యింటికి [తూ] వీధికి [ద] ఈ మధ్య ఉత్తరప్రశ్రేణిలో ఓడుబిళ్లఇండ్లు 2, [తూ-ప] 7 గజాలు [ఉ-ద] 40 గజాలు యిండులోని పై రెండుయిండ్లు, అడుగు భాగాలోసహా. ఇందులో మైనరు షణ్ముగ మొదలి ½ భాగం పోను మిగత ½ భాగం మాత్రం.

—పి. ఆర్. పంజీవిరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

హైదరాబాదులో జమీన్ రైతు ప్రతులు
క్రిందిచోట దొరకును:

1) జనాబ్ అహ్మద్ ఆలీ
న్యూస్ ఏజంటు
అబీద్‌రోడ్డు
హైదరాబాదు-1.

2) సిటీ బస్ స్టేషన్
A. P. S. R. T. C.
బిల్డింగ్సు
హైదరాబాదు-12.

జమీన్ రైతు

శ్రీ విశ్వావసు కార్తీక శుద్ధ పంచమి
శుక్రవారం 29-10-1965

ధాన్యం లెవీ

ఆంధ్రప్రభుత్వం లెవీ పద్ధతిని ప్రవేశపెట్టింది; దానికి సంబంధించిన నిబంధనలనుకూడా ప్రకటించింది; ధాన్యం గరిష్ఠ ధరలనుకూడా నిర్ణయించింది; ధాన్యసేకరణ వ్యవహారాన్నంతా ఫుడ్ కార్పొరేషనుకు అప్పగించింది.

ఈ లెవీ కృష్ణ, గోదావరి జిల్లాలకుతప్ప, తక్కిన అన్నిజిల్లాలకు వర్తింపచేయబడుతున్నది. సరిహద్దు జిల్లాలనుండి దొంగరవాణా ఎక్కువగా వుంటుంది కాబట్టి, ఆ జిల్లాలలో మాత్రం లెవీ ప్రవేశపెట్టడం ప్రభుత్వ వుద్దేశ్యమా? లెవీ వుద్దేశ్యం, అవసరాలకు కావలసిన నిల్వలను సేకరించి నిల్వచేయడంగా వుండాలకాని, దొంగరవాణా ప్రశ్నతో ముడిపడి వుండగూడదు. లెవీ ఒకవిధంగా రైతుకు, వ్యాపారికీకూడా లాభావకాశాలను తగ్గిస్తుందనే అభిప్రాయంవుంది. అలాంటప్పుడు కొన్ని జిల్లాలను మినహాయించడం వివక్షణను చూపడం క్రిందకురాదా?

ఒక్కఎకరాభూమిమాత్రం లెవీనుండిమినహాయించబడింది. 2 ఎకరాలనుండి 3 ఎకరాలవరకు ఎకరాకు 2 క్వింటాల్సు (4½ తూములు), 3 నుండి 5 ఎకరాలవరకు ఎకరాకు 3 క్వింటాల్సు (6 తూముల 6 ముంతలు), 5 నుండి 10 ఎకరాలవరకు ఎకరాకు 4 క్వింటాల్సు (8½ తూములు), 10 నుండి 15 ఎకరాలవరకు ఎకరాకు 5 క్వింటాల్సు (11 తూములు), 15 ఎకరాలపైన ఎకరాకు 6 క్వింటాల్సు (15 తూములు) లెవీగా నిర్ణయించబడింది. ఏ రైతు ఎంత లెవీ ధాన్యం యివ్వవలసింది పటిలోతకు ముందో, ఆయినతర్వాతనో నోటీసు యిస్తారు. ఆ ధాన్యాన్ని యెవరికి కొలవవలసిందికూడా అందులో పేర్కొంటారు. ఆ ప్రకారం ధాన్యం కొలవాలి; దానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరప్రకారం డబ్బుచెల్లిస్తారు. లెవీధాన్యం కొనుగోలుకు ఫుడ్ కార్పొరేషన్ ఫిర్కాకు ఒకరు చొప్పున ప్రతినిధులను నియమిస్తుంది. నిర్ణయించిన లెవీధాన్యం యిచ్చేవరకు ఏ రైతూ తనధాన్యాన్ని అమ్ముకోకూడదు, మరొకరుకూడా కొలవకూడదు. లెవీధాన్యం పోను, మిగతధాన్యాన్ని తన యిష్టం వచ్చినవారికి అమ్ముకోవచ్చు. ఏ పరిస్థితులవల్లనైనా పంట దెబ్బతిన్నపుడు ఆ విషయాన్ని అధికార్లకు తెలియజేస్తే, వారు విచారించి లెవీ పరిమితిని తగ్గించడమో, లేక మినహాయించడమో చేస్తారు. అయితే ఎకరాకు 3 క్వింటాల్సు (పుట్టికి 8⅓ క్వింటాల్సు) కంటే తక్కువ పండినప్పుడే ఆ ప్రశ్న వుదయిస్తుంది. ఇవీ స్థూలంగా లెవీకి సంబంధించిన నిబంధనలు.

ధాన్యం గరిష్ఠ ధరలనుకూడా ప్రభుత్వం నిర్ణయించింది. నెల్లూరుకు సంబంధించినంతవరకు మొలగొలుకులు, జి. బి., పుట్టి రూ 399-91 లు, శేనర్లు రూ. 324-14 లు ధర నిర్ణయింపబడినవి. అంటే క్వింటాల్ మొలగొలుకులకు గత సంవత్సరంకంటే ఒక్క రూపాయ మాత్రం పెంచబడిందన్నమాట.

ఆహారధాన్యాల కొరత వుండేటప్పుడు, ధాన్యసేకరణకు ప్రభుత్వం పూనుకోదలచినపుడు, మిల్లర్లమీద ఆధారపడి వెలువడేబదులు; రైతులనుండి వివక్షణారహితంగా, క్రమరహితంగా ధాన్యం సేకరించడంకంటే, ఈ లెవీ పద్ధతే మంచిది. దీనివల్ల తాను ఎంత ధాన్యం ప్రభుత్వానికివ్వవలసింది రైతుకు స్పష్టంగా తెలిసివుంటుంది; ప్రభుత్వానికీ ఎంతధాన్యం వచ్చేది తెలివుంటుంది. ఒత్తిడిలకు, బలంకు, లాలూచీలకు అవకాశం తక్కువగా వుంటుంది. గింజ ధాన్యం యివ్వకుండా తప్పించుకోడానికి వీలుకాకుండా వుంటుంది.

అయితే యిందులోను కొన్నిబాధలు లేకపోలేదు. రైతునుండి ధాన్యాన్ని తీసుకోవడంలో ఫుడ్‌కార్పొరేషన్ ప్రమాణాలు రైతుకు తీరని నష్టదాయకంగా పరిణమించే ప్రమాదం వుండకుండాపోదు. తరకవుందని, మట్టివుందని, తేమవుందని, అదని యిదని ధరలో ఎన్నో కోతలు జరుగవచ్చు. ఎన్ని లోపాలు చూపినా, ధరలో ఎన్నికోతలు కోసినా ఫుడ్‌కార్పొరేషన్ ఏజంటుకు రైతు తన ధాన్యాన్ని చచ్చినట్లు యిచ్చితీరవలసిందే, వేరేదిక్కు లేదు. ఇది రైతుకు అపకారంగా పరిణమిస్తుందేమోనని భయపడవలసివస్తున్నది. లెవీ ధాన్యాన్ని రైతుకోరినప్పుడుతీసుకుంటారని, వెంటనే డబ్బుచెల్లిస్తారని, పీటికొరకు రైతు ఫుడ్‌కార్పొరేషన్ఏజంటుచుట్టూ తిరగవలసిన అవసరంవుండదనే నమ్మకం కలుగడం లేదు. ఫిర్కాకు ఒక్క ఏజంటుమాత్రం నియమింపబడుతున్నందువల్ల, ధాన్యసేకరణ-ధర చెల్లింపు సకాలంలో అతనికి సాధ్యమా అనేది ఆలోచించదగిన విషయం. కోరినప్పుడే లెవీధాన్యం తీసుకొనని పరిస్థితుల్లో, రైతు మిగిలిన ధాన్యాన్ని వాడుకోడానికిలేక, యిబ్బంది పడవలసివస్తుంది. ఫుడ్ కార్పొరేషన్ నియమించే ఏజంటు పెద్దమొత్తాన్ని ధాన్యం కొనుగోలుకు చెల్లింపలేనివాడైనప్పుడుకూడా రైతుకు యిక్కట్లు తప్పవు. అందువల్ల ఏజంట్లసంఖ్య పెరగడం, వారు ధనవసతి కలిగినవారుగా వుండడం అవసరం. రైతు బియ్యంగా యిచ్చే సౌకర్యం ఒకటి కల్గించబడింది కాని, అది వందలాది ఎకరాలుండే పెద్ద రైతులకుతప్ప, చిన్నవారికి వుపయోగకరంకాదు.

లెవీ విధించడం బాగానేవుంది. ధాన్యానికి గరిష్ఠధర నిర్ణయించడంకూడా సముచితమే. కాని, లెవీపోను మిగతా ధాన్యాన్ని స్వేచ్ఛావ్యాపారానికి వదలి నందువల్ల తప్పేమి? నష్టమేమి? రైతుకు వ్యవసాయ ఖర్చులు రెట్టింపయ్యాయి. పంట మామూలుగావుండి, కొన్నిసందర్భాలలో తక్కువవుతున్నది కూడా! అలాంటి సందర్భంలో రైతుకు కొంతరైనా ఎక్కువధర ముట్టనిదే అతని పరిస్థితి బాగుండదు, వ్యవసాయకృషిని వుత్సాహంగా, సమర్థవంతంగా నిర్వహించలేడు. వినియోగదారు దృష్టితో చూస్తే పుట్టి రూ 400 లు తక్కువేమీ కాదనిపిస్తుంది. రైతు సాధక బాధకాలు గమనిస్తేమాత్రం అధర ఎక్కువని చెప్పడానికి వీలులేదు. ఉత్పత్తి ఎక్కువ కావాలంటే రైతుకు కొంత ఆశ కల్పించడం అవసరం.

ధాన్యం ధరల నిర్ణయంలో గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం కొంతమేలనే సంతోషంతప్ప, యితర రకాల ధాన్యాలతోపోల్చితే, శ్రేష్ఠమైన నెల్లూరు ధాన్యానికి న్యాయం జరగలేదని చెప్పకతప్పదు. బంగారు తీగలకు, అక్కుళ్లకు క్వింటాలుకు 5 రూపాయలు పెంచబడింది. మొలగొలుకులకు మాత్రం ఒక్కరూపాయి ఎక్కువ చేయబడింది. ఈ పక్షపాతాన్ని ప్రభుత్వం ఎందుకు ప్రదర్శిస్తున్నదో వూహించలేము. సర్కారు జిల్లాలవారు ఆందోళన చేయగలిగినవారుకావడం, నెల్లూరువారు నోరులేనివారుకావడం ఈ పక్షపాతానికి కారణమైతే, నెల్లూరువారూ ఆమార్గాన్ని అనుసరించవలసివస్తుంది. ప్రదేశాన్నిబట్టి, ఆందోళననుబట్టి, ఒత్తిడినిబట్టి ధర నిర్ణయించడంకాకుండా, ధాన్యం మేలు కీడులనుబట్టి నిర్ణయించడం న్యాయం.

శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు స్వయంగా రైతు. రైతు కష్టసుఖాలు బాగా ఎరిగినవారు. వారి అధ్యక్ష్యంలోని ఆహారశాఖ లెవీకి సంబంధించి, ధాన్యం ధరలకు సంబంధించి రైతుకు ఎలాంటి అసౌకర్యము, కష్టము, నష్టముకలుగకుండా, తగినచర్యలు తీసుకోగలదని ఆశిస్తాము, లెవీ పోను, మిగతాధాన్యాన్ని స్వేచ్ఛావ్యాపారానికి వదిలే విషయాన్నిగూర్చికూడా ఆలోచించగలదని ఆశిస్తాము

———

ఈవారం విశేషాలు


మత్తుదురహంకారి, సభ్యతలేని పాకిస్థాన్ విదేశాంగమంత్రి భుట్టో.

వాదించడం చేతగాకపోతే దూషించడానికి దిగతాడు సభ్యతలేని మనిషి. తర్కం అయిపోతే తిట్టడానికి పూనుకుంటాడు మూర్ఖుడు. అప్పుడు నాగరికమైన పాత్యసీతిని సరెలరపడిపోయి పశ్వనీతికి దిగజారిపోతాడు. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో మహాశయుడు అదేపని చేసి అందరిసోట్లో పడ్డాడు.

భద్రతామండలి సమావేశం కావాలని పాకిస్తాన్ కోరడం, అది సమావేశం యేర్పాటుచేయడం జరుగుతున్నది. మొన్న జరిగిన భద్రతామండలి సమావేశంలో భుట్టో అజంతాను అతిక్రమించి, మండలి అధ్యక్షుని మందలింపులను లక్ష్యపెట్టకుండా గొంతుచించుకొని భారత్‌మీద అభాండాలువేస్తూంటే భారత ప్రతినిధివర్గం సమావేశంనుండి వాకౌట్ చేసింది. సభను కొంచెంసేపు వాయిదావేయించి, తిరిగి సమావేశంలో పాల్గొనేటట్టు అమెరికా ప్రయత్నం చేసింది. అప్పుడు భుట్టో భాయి ''భారతీయ కుక్కలు భద్రతామండలి భవనంలోనుంచి పారిపోయాయి గానీ, జమ్మూ కాశ్మీరునుంచి మాత్రం పోలేదు'' అన్నాడు. అక్కడున్నవారెవరూ ఆయన ట్లా నోరు పారేసుకుంటే అదేమిటన్నా పాపానపోలేదు. భుట్టో వున్మత్త ప్రలాపంలో మరోవాక్య పుంజం: ఇండియాను 800 యేండ్లు పాకిస్తాన్ (ముస్లిం రాజ్యం) పరిపాలించిందట.

ఇంతటి అనాగరిక, నీచ, పరుష, దూషణ భాషణ బహుశా ఏ అంతర్జాతీయ సమావేశంలోనూ జరిగివుండదు. ఇంత అటందరగా గొంతుచించుకొని నోరు పారేసుకోవడంద్వారా పాక్ తన వాద దౌర్బల్యాన్నిమాత్రం బయటపెట్టుకోగలిగింది. నిజానికి ఇండియాకు క్షమాపణ చెప్పుకోవల్సింది భుట్టోకాదు, పాకిస్తాన్ కాదు; అతని అనాగరికప్రసంగాన్ని అరికట్టలేకపోయిన భద్రతాసంఘమే. శ్రీ కామరాజ్ మద్రాసులో అన్నట్లు భుట్టో వున్మత్తప్రేలాపనను సహించి వూరుకున్న భద్రతామండలే తన గౌరవస్థానాన్ని ఒక మెట్టు క్రిందికి దింపుకున్నది.

* * *

ఇంతవరకూ ఒక్క రష్యా మినహా ఏ దేశమూ భద్రతామండలిలో చర్చలు జరుగుతూవుంటే 'వాకౌట్' చేయలేదంటారు. ఇంతకూ ఈ సమావేశం ఎందుకు పిల్చినట్టు, ఎందుకు జరిగినట్లు? కాల్పుల విరమణ పాటింపు, సాయుధవ్యక్తుల వుపసంహారణ షరత్తులను పాటించకుండా, వాటిని తుంగలోతొక్కి అనుక్షణమూ వాటిని వుల్లంఘిస్తూ పాకిస్తాన్ యెట్లనైనా కాశ్మీర్ అంతరంగికపరిస్థితిని, కాశ్మీర్ వివాద రాజకీయ వ్యవహారాలనుగూర్చి చర్చలేపి తాడో పేడో తేల్చుకోవాలనే ధోరణిలోనే ఈ సమావేశాన్ని పాక్ పిల్పించింది. కాల్పుల విరమణ, వుపసంహరణల మినహా యితర రాజకీయవ్యవహారాలప్రసక్తి వుండకూడదని, ఆ ప్రసక్తి తెస్తే భారతదేశం ఆ సమావేశంలో పాల్గొనదని స్పష్టంగాచెప్పింది. ఆ ప్రసక్తి రాదని అధ్యక్షుడు హామీయిచ్చినమీదటే భారత్ సమావేశానికి హాజరైంది. కాని చర్చ ప్రారంభమయ్యాకాకముందే పాక్ ప్రతినిధి తన మామూలుధోరణిలో పడిపోయాడు. మండలి అధ్యక్షుడు అభ్యంతరంచెప్పాడు, భుట్టోను మందలించాడు. కాని ఐవరీకోస్టు, జోర్డాన్, ఫ్రాన్సులు పాక్ ప్రతినిధికి అనుకూలంగా యెగద్రోశారు. పరిస్థితి యింతదాక విషమించింది. భుట్టోగారు చైనా అడుగుజాడల్లో నడుస్తున్నాడు. చైనా కూడా పూర్వం యిట్లాగే భారతదేశాన్ని 'సామ్రాజ్యవాదపు కాపలా కుక్క' అని దూషించివుంది.

* * *

భారత-పాక్ హైకమీషనుల స్థాయిలో మరో పెద్దగండి పడేటట్టున్నది. కరాచీనుంచి భారత హైకమీషనర్ ఢిల్లీకి తిరిగి వచ్చారు. భారతప్రభుత్వం ఆయన్ను 'మంతనాల' కోసం రమ్మన్నది. అయితే ఆయన్ను మళ్ళీ కరాచీకి పంపే ఆలోచన లేదట. సెప్టెంబరు నెలలో కరాచీలో భారత హైకమీషన్ సిబ్బందిమీద జరిపిన అమానుషమైన అత్యాచారాలకు పాకిస్తాన్ క్షమాపణచెప్పి, నష్టపరిహారం చెల్లించినప్పుడే మన హైకమీషనర్ కరాచీకి వెళ్లగలరంటున్నారు. ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ కూడా తమదేశానికి మంతనాలకోసం వెళ్లనున్నారు. ఇక తర్వాత ఏమిజరుగుతుందో తెలియదు. రెండుదేశాలమధ్య దౌత్యసంబంధాలు త్రెంచుకోవడం జరుగుతుందా? అయితే ఆ ఆలోచన రెండుదేశాలలో కనపడడంలేదు. చైనాకూడా మనతో బద్ధవిరోధంచేస్తూ దౌత్యసంబంధాలను

—కొంవ 7 వ పేజీలో

లోకసంచారి

జాగ్రత్తగా యోచించాలె-

ఇండొనీషియా కల్లోలంవల్ల మనకేమి లాభము? చెరపకురా చెడెదవు అనగల సంతృప్తికాక, మనకు మరేమైనా ప్రయోజనమున్నదా?

చెరపకురా చెడెదవు!

ఇండొనీషియా ప్రజలను రెచ్చగొట్టి ఇండియామీదకు దూకించి రాజకీయ ప్రయోజనం పొందవలెనని ఎర్రచైనా ఆశించింది. పర్యవసానం 'చైనాను అణచివేయి' 'చా-ఎజాలాయిని చంపివేయి' అనే కేకలు ఇండొనీషియా వీధులలో వినిపించినవి. ఆ సీమలోని చైనీయుల విశ్వవిద్యాలయం, చైనా దౌత్యకార్యాలయం ధ్వంసమైపోయినవి. పాకిస్తానీ దేశ ఇండియా దౌత్య కార్యాలయాలలో చేయించిన దుర్మార్గం కంటే పదిరెట్ల దుష్కృత్యానికి చైనా కార్యాలయాలు (ఇండొనీషియాలో) గురియైనవి.

ఆసీమలో (ఇండొనీషియాలో)వుండిన కమ్యూనిస్టుపార్టీ ప్రపంచంలోని పెద్దపార్టీలలో మూడవది. అది సుకర్ణుని వశవరచుకున్నది. ఇటువంటి సాధనం తనకున్నప్పటికీ చైనాకీదుర్గతి పట్టిందేమి?

ఆ పార్టీ బలంకుబడియే దాని అంతానికి, చైనా ప్రతిష్ఠ బుగ్గిలో కలియడానికి కారణమైనది!

నిజం, అమాట.

మంత్రిమండలిలో ఆపార్టీవారిద్దరు చేరినారు. పార్టీ కార్యదర్శి అదిత్యుడు సుకర్ణుని చెవి కొరికేవాడు. 'మలేషియాను ధ్వంసం చేస్తాం' అనే ఉద్యమానికిపోగైన వలంటీర్లలో చాలమంది ఎర్రబివారికి అనుకూలురు; వీరు సైనికులతో సమానంగా శిక్షణపొందినారు. సైనికులలో సగంమంది యీ పార్టీవారు. ఇంకొక పది లక్షలమంది పార్టీ స్వంతజనం మిలిటరీ శిక్షణపొందివుంటిరి. నౌకా, వైమానిక శాఖలలో పార్టీవారు కీలక స్థానాలలో ఆఫీసర్లుగావుండిరి. సేనసంతటినీ చైనాలో వున్నట్లుగా పునర్నిర్మాణం చేయవలెనని పార్టీ సంకల్పించింది. సుకర్ణుని ఆమోదాన్ని పొందినది. చైనా వారు యిందుకై ఒక పథకం సిద్ధం చేసియుంచినారు.

పార్టీకి యువజనులందు, మహిళలయందు, రైతులయందు, విద్యార్థులయందు బలమైన సంస్థలుండినవి.

ఆపార్టీ నికముందుకు పోనిస్తే లాభం లేదని సేనానాయకులు ఆలోచించారు. వీరంతా కమ్యూనిజం అంటే గిట్టనివారు.


ఇదిట్లావుండగా ఇతరపార్టీలలో తమ కార్యక్రమానికి అనుకూలురు గానివారిని తొలగించవేసే ప్రయత్నానికి ఈ పార్టీ (క. పార్టీ) పూనుకున్నది.

ఇటువంటి సమయంలో సెప్టెంబర్ 30 న విద్రోహం జరిగింది. రక్షణమంత్రిని అక్టోబరు 1 న చంపదలచినారుగాని ఆయన ప్రాణం దక్కింది. ఆర్గురు సేనానాయకులను దక్కించుకొని చంపివేశారు. ఆ శవాలచుట్టూ క. పార్టీ మహిళలసంఘ సభ్యురాండ్రు నృత్యంచేసిఆనందోత్సవంలో ఆర్భాటి గడిపినారు. క. పార్టీకి సంబంధించినవారు యింకా యెన్నో ఘోరకృత్యాలను చేశారని అంటారు. దీనితో సేనలో మిగిలిన చమూపతులకు క్రోధంవచ్చింది. దేశంలో తమకుగల పలుకుబడిని ప్రదర్శించారు.

సుకర్ణుడీనాడు దేశంలోగి కమ్యూనిస్టు విరోధుల కీలుబొమ్మగా నటించవలసిన పరిస్థితి కలిగింది. చైనా లేక క. పార్టీ వాసన వనికిరాకుండాపోయింది. అమెరికా అంటే అసహ్యించుకునే సభలు జరిగిన సీమలో అమెరికానుకూలమైన నినాదాలు వినిపించినవి. పాశ్చాత్యుల ఆశ్రయాలను తీసివేయవలెనని కేకలు వేయడంకోసం సుకర్ణుడు పిల్చినసభలో చైనా నాశనమైపోవాలనే కేకలు బయలుదేరినవి.

ఇండొనీషియాలో జరిగే అల్లకల్లోలం

—తొగవ 9 వ పేజీలో



సియాల్ కోటరంగాన్ని దర్శించి మన సైనికులను కలసుకొని ఉపన్యసిస్తున్న ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి

దేశంలో క్రొత్తధోరణి

పాశ్చాత్యులవల్ల పొందిన ఆశాభంగాన్ని తూర్పువారివల్ల పొంది బాధపడకూడదు!

మనం ఈ తరుణంలో మనకు సహాయపడేవారికి కృతజ్ఞులం. కాని అధికంగా ఆపలనుంచి సాయాన్ని అపేక్షించక స్వయంశక్తిపై మనం ఆధారపడవలెనని మన పెద్దలు నిశ్చయించినారు. ఫలం.

ఈ సమయంలో మరొక ధోరణి వినవస్తున్నది. దీనికి వైతాళికులు 'లింక్' 'బ్లిట్జ్' పత్రికలు, కృష్ణమీనన్, రైటిస్టు కమ్యూనిస్టుపార్టీ, ఆపార్టీ పాల్గొనే ముఖ్యమైన వేదికలు. ఈ ధోరణి యేమిటిది? పాశ్చాత్యులు మోసగించినారు ఇకరష్యా, తూర్పుయూరప్ సీమలవారు, నాజర్,

వారం... వారం...
దీక్షితుల్ల మూర్తి


టిటోగారలు మన రక్షకులు. ఇది నిజంగా నిజమైతే మంచిదే. కాని పాశ్చాత్యులవలన పొందిన ఆశాభంగాన్ని మరొక విధంగా ఈ తూర్పువారివలన పొంది బాధపడకూడదని మా తాపత్రయం.

ఇందులో మనం గమనించవలసిన విషయాలేవనగా ఆయాదేశాల విదేశవ్యవహారాలు, సమస్యలు. రష్యా సంగతి ఆలోచించండి. పాశ్చాత్యరాజ్యాలకు పవర్ పాలిటిక్సు ముఖ్యం – వ్యాపారం, ప్రాబల్యం, పలుకుబడి కావలసినవి – వీరికి కమ్యూనిజం అడ్డువస్తుంది గనుక అంతర్జాతీయ కమ్యూనిజానికి విరోధం సిద్ధాంతం – ప్రజాస్వామిక రక్షణ అనేది నమ్మదగిన మాటకాదు – ఈ రాజ్యాల సాయాన్ని అప్రజాస్వామికులే ఎక్కువగా పొందినారు–ప్రజాస్వామికులమైన మనకూ నియంతృత్వంగల పాక్‌వారికీ పోరువస్తే, ప్రజాస్వామిక అమెరికా మిలిటరీ సహాయం లన్నీ ఆవలివారికే ఉపకరించినవి.

రష్యా అటువంటిదికాదు. దీనికి పవర్ పాలిటిక్సు వున్నమాట నిజమే; కాని అది కేవలం అప్రజాస్వామికంకాదు, కావలసిన అవసరంలేదు – ఎందుకంటే ఎవిటి వారూ అప్రజాస్వామికులైనవారికికావలసినంత సాయం చేస్తున్నారు – దీనికి పాక ఆదర్శవాదం ముఖ్యంగా వున్నది. దానిని వ్యాపింపచేయడానికి పూర్వం మతప్రచారకులు చేసినట్లు ప్రవర్తించే అలవాటు రష్యన్లకు అబ్బింది.

అనగా పాశ్చాత్యులు పవర్ పాలిటిక్సు + అంతేకమ్యూనిజం ముఖ్యం

—తొరవ 8 వ పేజీలో



వేలకొలది హృదయాలు ఒక్కటిగా స్పందిస్తున్నాయి.
చిన్న చిన్న వాగులు సాగర గర్భంలోకి ప్రవహిస్తున్నాయి.

విభిన్న జాతులతో కూడిన నేటి మన సంఘం కూడా యిలాగే ఉంది. ఈ మన సంఘం స్వాతంత్ర్యాన్నిగలిగి ఉండి శాంతి సౌజన్యాలతో జీవిస్తోంది. ఈ సంఘముకోసం పాటుబడి పోరాడటం, నిలబెట్టడం అవసరం. జ్ఞాపకముంచుకోండి. ఈ సంఘానికి మీరెంత ప్రధానమో మీ పొరుగువారు కూడా అంత ప్రధానమే.

భారతదేశం ఒక్కటే
భారత జాతి ఒక్కటే

6A-65/F4

★ పూర్వకాలంలో రాజులు మజిలీచేసినట్లు ★

గవర్నర్‌గారి నెల్లూరు మకాం

మూడురోజుల సంచార విశేషాలు

ప్రజాస్వామ్యంలో రాచరికాలు ఉండేందుకే అనవసరం. పూర్వకాలంలో—అంటే—స్వాతంత్ర్యం రాకముందు గవర్నరు అనే పదంలో, పదవిలో ఒక విధమైన గౌరవం, గ్లామర్ వుండేది. స్వాతంత్ర్యానంతరం కూడా కొంత కాలంపాటు యిదే ధోరణి కొనసాగింది కాని, ఇప్పుడు మాత్రం గవర్నరు అంటే గౌరవం వుందనుకొన్నా, గ్లామర్ మాత్రం శిథిలమైపోతున్నది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో గవర్నర్ పదవి ఒక అలాగ కలసినంగా అలంకారప్రాయంగా మిగిలిపోయింది.

గవర్నర్లుగా వచ్చేవారు కూడా అట్లనే తయారయ్యారు. రాష్ట్ర పార్టీ రాజకీయాల్లో తలమున్కలై; కొన్ని తరాలపాటు మంత్రులుగానో, ముఖ్యమంత్రులుగానో పనిచేసి రాజకీయాల్లో అలసిపోయి రిటైరైనమీదట గవర్నర్లుగా నియమింపబడి పొందుతున్నారు. మేడలో కావురంమాదిరి జీవయాత్ర కొనసాగిస్తుంటారు. పాపం, సంవత్సరాలపాటు రాజకీయాల్లో ప్రజలమధ్య మెలిగినవారు గనుక యీ పొందుతున్నది మేడజీవితం వారికి ముళ్లమీదవున్నట్లు అనిపించి ప్రజల మధ్యకు రావాలని, జనముఖాలు చూడాలని వులాటపడుతుంటారు. అందుకోసంగానే యీరకం సంచారాలు యేర్పాటవుతూ వుంటాయి.

ఆంధ్రగవర్నరు శ్రీ పట్టం థానుపిళ్ళె గారుకూడా యిలాంటివారేగదా. గవర్నరుగా ఒక్కసారైనా ప్రతిజిల్లా చూడాలి కాబట్టి, మద్రాసుతో ఎటూ పిలో తీసు కాబట్టి, మద్రాసుకు నెల్లూరు దగ్గరకాబట్టి యీ పర్యటన పిర్యాసైవుంటుంది.



పర్యటనైతే యేర్పాటైందిగానీ జిల్లా అధికారుల గుండెల్లో రాళ్లుపడ్డట్లయింది. గవర్నరుగారు జిల్లాలో మూడురోజుల పాటు మకాం చేస్తున్నారంటే మాటలా? పూర్వపురోజుల్లో రాజులు మకాంచేసినట్లే కదా! మంత్రులపర్యటనలకు యేర్పాట్ల తతంగమంతా చాలవరకు స్థానిక చిల్లర నాయకులు, అనధికారుల యెదాన పడ్డట్లుగా గవర్నరు పర్యటనలో యేర్పాట్ల తతంగం చాలవరకు అధికారవర్గం యెదాన పడుతుంది. వారు యేయే ప్రదేశాలను సందర్శిస్తారు, యేయే వ్యక్తుల్ని కలుసుకుంటారు, వారిని యేయే మార్గాలగుండా తీసుకెళ్లాలి అనే విషయాలదగ్గరనుంచి; వారు యేయే పదార్థాలు భోంచేస్తారు, యేయే రకాలపడకలమీద నిద్రిస్తారు—అనే అనేకవిషయాలదాకా రాజభవనంనుండి వివరాలు సేకరించబడి ముందుగా పకడ్బందీమైన కార్యక్రమం యేర్పాటైంది. వీరిపర్యటన తేదీ ఒక నెలరోజుల ముందువుండగానే కలెక్టరు పర్యవేక్షణలో రివెన్యూ అధికారుల అధ్వర్యంలో యేర్పాట్ల తతంగం ప్రారంభమైంది.

వారి విడిదిస్థానాలుగా నెల్లూరు పబ్లిక్‌వర్క్సు ఇన్‌స్పెక్షన్ బంగళా, గూడూరు ట్రావెలర్స్ బంగళా నిర్ణయింపబడ్డాయి. చిల్లరమల్లర వాళ్లంతా దిగడానికి మాత్రమే నిర్మింపబడినవి కనుక వీటిల్లో అట్లనే గవర్నరుగార్ని దింపడమా? అమ్మో యింకేమైనా వుందా, గవర్నరుగారి హోదాకు తగినట్లు యీ బంగళాల హోదా కూడా పెంచాలగనుక బంగళాల అలంకరణకు కొంత తతంగం జరిగింది. రాజు దల్చుకొంటే దెబ్బలకు కొదువా అన్నట్లు ప్రభుత్వం తల్చుకొంటే యీ బంగళాల రూపురేఖలు నిమిషంలో మారిపోవూ! అంతే, గోడలకు రంగులు, కిటికీలకు అలంకరణలు, గదులలో ఫర్నిచర్ చేర్పులు, మార్పులు జరిగి మొత్తంమీద రూ. 10 వేలకు మించి ఖర్చుఅయివుంటుం

—తరువ 11-వ పేజీలో

రాజధానిలో ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్

వైమానికశిక్షణలో ప్రధానకేంద్రం కాబోతున్న బేగంపేట

నమ్రత, మితభాషణం, గడ్డం నెరుస్తున్నవ్యక్తికి తగ్గని తరుణత్వం—ఇవి ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్‌లో మనకు వెంటనే ద్యోతకమయే విశిష్టలక్షణాలు.

రాష్ట్ర ప్రజారక్షణ సమితి సభ్యులైన మంత్రులు యితర ప్రముఖుల నుద్దేశించి ప్రసంగిస్తున్నప్పుడేమి, సంపూర్ణ రక్షణ పొందుతున్న ప్రజల కృతజ్ఞతలనందుకుంటున్నప్పుడేమి, శిక్షణపొందిన యువ వాయు సైనికులను ప్రబోధిస్తున్నప్పుడేమి, ఆయనలోని ఈ విశిష్టమైన గుణాలు ప్రస్ఫుటముగా కనిపించాయి.

ఎయిర్‌మార్షల్ అర్జున్‌సింగ్, జనరల్ చౌదరిలాంటి సేనానుల అండన దేశభద్రతకెలాంటి భంగం వాటిల్లదన్న విశ్వాసం అందరికీ వారిని చూసినప్పుడు కలుగక మానదు. గతశుక్రవారంనాడు మన వాయుసేనానికి స్వాగతమిస్తూ, రాష్ట్రరక్షణ సమితిలో, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఈ విషయాన్నే చెప్పారు. అంతేకాక మీరూ, మీ అధికారంక్రిందవున్న వాయుదళము భారతీయులందరికీ గర్వకారణము లని ముఖ్యమంత్రి అర్జున్‌సింగ్‌గారికి చెప్పారు.

రక్షణ సమితి సమావేశంలో ప్రసంగించినప్పుడు ఆయనొక విషయాన్ని స్పష్టపరచారు: గత 18 సంవత్సరాలలో పాకిస్తాను తదితరదేశాలుకూడా మన దేశాన్ని పలుసార్లు అవమానపరచాయి; ఇకముందు అది జరగదు. యుద్ధ విరమణతో ఒక ఘట్టం ముగిసింది. మరొకటి ఎప్పుడైనా ప్రారంభం కావచ్చును. ఆ విషయమై మేమేమీ బాధపడడంలేదు. కాని మళ్లీ యుద్ధమే జరిగితే, మా సైనికులు వెనుకంజవేయరనీ, దేశసంరక్షణలో

మా హైదరాబాదు విలేఖరి

ఎలాంటిలోటు రానీయరని హామీ యిస్తున్నాను.

ఇలాంటి హామీ ఆయనివ్వనక్కరలేదు. మన సైనికుల శక్తి సామర్థ్యాలపైన భారతప్రజలకేనాడూ అపనమ్మకంలేదు. ఎవరికైనా ఏమాత్రమైనా సందేహమున్నట్లయితే, అవి 22 రోజులపాటు కొనసాగిన పాక్‌యుద్ధంతో పూర్తిగా తొలగిపోయాయి. కాని ఆయనిచ్చిన హామీలో, తన, తన సహచరుల శక్తి సామర్థ్యములపై ఎయిర్‌మార్షల్‌కుకల అకుంఠితమైన విశ్వాసం మనకు కనపడుతుంది.

రక్షణసమితి సమావేశంలో మాట్లాడినప్పుడు, తరువాత విలేఖరులతో బేగంపేటవద్ద ఎయిర్‌ఫోర్సు స్టేషను కార్యాలయంలో మాట్లాడినప్పుడుకూడా ఆయన మరొక విషయాన్ని చెప్పారు. మన వాయుదళం విదేశ విమానాలపైన చాలావరకు ఆధారపడివుంది. అయితే మనకంటే హెచ్చుగా పాకిస్తాన్ ఆధారపడివుంది; మనకదే యిప్పట్లో సంతృప్తి అన్నారు.

యుద్ధ విమానాల నిర్మాణంలో మన దేశం యిటీవల చాలా వేగంగా ప్రగతి చెందుతున్నది. కాని గత ఐదారేండ్లలో ఈ కృషి ఇంకా వేగంగా కొనసాగివుంటే బాగుండేదని ఆయన అంగీకరించారు.

పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో తమకూ తమదేశానికి శాశ్వతమైన కీర్తిని తెచ్చేవిధంగా పోరాడిన వాయుదళ సభ్యులలో అధిక సంఖ్యాకులు హైదరాబాదు (బేగంపేట)లోని వైమానికదళ శిక్షణా కళాశాలలో తర్ఫీదు పొందినవారేననీ, ఈ కళాశాలను ముందు మన వైమానిక దళానికి ప్రధానమైన శిక్షణాకేంద్రంగా (ఎకాడమీ) వృద్ధిచేస్తారని శ్రీ అర్జున్‌సింగ్ వెల్లడించారు. ఈ ఎకాడమీ ప్రస్తుతం జోధ్‌పూర్‌లోవుంది. మొన్నటియుద్ధంలో, పాకిస్తాన్ వాయుదాడులకు అధికంగా గురియైన కేంద్రాలలో జోధ్‌పూర్ ఒకటి. ఈ ఎకాడమీ పూర్తిగా హైదరాబాదు మారేటప్పటికి రెండు సంవత్సరాలైనా పట్టవచ్చుననీ, ఇందుకవసరమైన భవనాలు వగైరా నిర్మాణానికి ఇప్పటి అంచనాల ప్రకారం పిడున్నరకోట్లు అవుతుందనీ తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ పంజాబీసభవారు, అగ్రసేన్ జయంతి సమారోహసమితివారు సంయుక్తంగా, నిజాం క్లబ్ విశాలమైన లాన్సులో, ఎయిర్‌మార్షల్ అర్జున్‌సింగుకు సన్మానం చేశారు. ఉభయసంస్థల పక్షాన, వాయుసేన కుటుంబాల సంక్షేమనిధికి సుమారు రూ 11,000 విరాళమిచ్చారు. పంజాబీసభవారు అదివరకే రూ 15,000 సైనికుల కుటుంబాల సంక్షేమంకోసం యిచ్చారు. అంతేకాక ఈ సభవారు, పాకిస్తాన్‌తో యుద్ధమారంభమైన నాటి నుంచి, హైదరాబాదు బేగంపేట రైల్వే స్టేషనుల్లోను, కాజీపేట రైలు స్టేషనులోను, యుద్ధరంగానికివెళ్ళి, లేక తిరిగి వస్తున్నవారికోసం వుచిత ఫలహారశాలలను నిర్వహిస్తున్నారు. ఆంధ్రదేశంలో ఆంధ్రేతర్లు ఇలాంటి సత్కార్యం చేయవలసి రావడం మనందరికీ ఆత్మపరిశీలన చేసుకోవలసిన విషయమైనప్పటికీ, వారైనా చేసినందుకు మనమంతా సంతోషించాలి. శుక్రవారంనాటి సాయంత్రం వారు జరిపిన సన్మానంలో నిర్వాహకుల నిజమైన భక్తిశ్రద్ధ అడుగడుగునా కనిపించింది. అక్కడున్నవారిలో అధిక సంఖ్యాకులు స్థానిక పంజాబీయులు. వారి కుటుంబాలను, ఆస్తిపాస్తులను, మాన మర్యాదలను కాపాడినందుకు సైనికులపట్ల వారికున్న ప్రగాఢమైన కృతజ్ఞతాభావాన్ని వారు వ్యక్తం చేశారు. అనక మనపేరానికి సంప్రదాయ సిద్ధమైన దీపపూజ ధోరణిలో జరిగింది. పాల్గొన్న వారినందరిని పులకాంకితులను చేసింది.



లాహోర్ రణరంగాన్ని సందర్శించి, మన సైనికులకు విజయాభినందనలు తెలియజేసి, మన హస్తగతమైన పాకిస్తానువారి పట్టన్ ట్యాంకుముందు సైనికాధికారులతోటి నిలబడివున్న ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి.

★★ మన ప్రధాని ★★

శ్రీ ముదివర్తి కొండమాచార్యులు

గాండీవచాపమ్ము కరమునం దాల్పని
సమరదుర్జయసవ్యసాచి యితఁడు
పేడినమ్ముఖమందు భీరమ్ము గోల్పోయి
పడుకఁబెట్టని గంగకొడు కితండు
పగవాఁడు తరుమంగ పరుగిడి గుహలలో
తలదాచుకొనని మాధవుఁ డితండు
మీనగడ్డంబుల మిడిసెడు ఋషిఁజూచి
క్రుంగిపోవని వింధ్యకుధర మితఁడు

మూఁడుమూరల తనువుతో ముజ్జగముల
నిండుతనమును బొందిన నేత యితఁడు
రండు భారతరథమహారథికుఁడైన
లాలు బహదరు విజయగీతాలు పాడ.

రాణాప్రతాపుని రాజితదేశాభి
మానంబునకు లక్ష్య మైనవాఁడు
శివజీమహారాజు స్వేచ్ఛాప్రియత కింత
హెచ్చులొచ్చులు లేక యెనఁగువాఁడు
శ్రీకృష్ణరాయల స్థిరపరిపాలనా
దక్షత కుద్దియై తనరువాఁడు
గౌతమబుద్ధుని కారుణ్యసంపత్తి
కరడుగట్టినయట్టు క్రాలువాఁడు

ఆర్ష ధర్మంబునకు ఊత యైనవాఁడు
శాంత్యహింసల మనువుగాఁ జాలువాఁడు
మెండుకొని శాస్త్రిజీయనోడించిమమ్ము
ఖండఖండాల ప్రోగింప కదలి రండు!

ఐహ్వరుం డెక్కి దిగినట్టి బారుపీఠి
విక్రమార్కునిగద్దె యై వెలయునంచు
పగవుగొన్నట్టి జాతి నీపామనుండు
మేదురాద్భుతంబశక్తి మించి శెత్తె.

పదియునెనిమిదియేండ్లుగా ప్రాలుమాలి
ముడ్డిజరిగిళ్ళ కలవాడువడ్డ జాతి
మగసిరింగల్గి జరినిల్చి పగఁజల్బు
దిట్టయగుటకు హేతు వీపొట్టివాడు.

బంటుతనమేడ? భారతప్రజ యదేడ?
ఇహిహి యని వండ్లు నిగిలించి యీల లిడిన
'పాకు' తిమ్మిరికీర్చి విశ్వప్రశస్తి
బోఁవుగొన్నట్టి వీరభద్రుం డితండు.

మాతృసద్భక్తి కితఁడు మచ్చుతునక
సహజసౌజన్యమునకు విశ్రాంతభూమి
టక్కు టకటొంకు డబ్బర డాబు లేని
అద్భుతచరిత్ర గల్గిన యనఘుఁ డితఁడు

కట్టుపంచెయొకఁడు, ఖద్దరుటోపియు
అకుచెప్పుజోళ్లు అంగి దక్క
నిలువుదోఁపుగొన్న జలువ వైసి దొలంగు
శాస్త్రికంటె పేద జగతి లేఁడు.

ఇట్టి ధర్మవీరు లెందరున్నారలో?
పదవి దొరక కున్న పైకి బదరా!
శాస్త్రితోనముందు స్మామంతలిన లేఁడు
పాడుపిటికిగుండె పట్టబలకె!

మనప్రధానిమాట మల్లెపూవులతోఁట
మనకు ముక్తిబాట మందిరోఁట
నిండుమనసుతోడ నెత్తిపై నిడుకొని
అనుసరింప వలయు అలర వలయు.

రారండోయి! వినూత్నసృష్టి నిత
డారంభించె వేళంగులన్
కారాకూరములైన తెండములకున్
గల్పించె నాశ్వానమున్
ధూర్జటిపాశవశక్తి భారతరథంబున్
గమ్యముం జేర్పఁగా
నేరంజాలిన ధీరుఁ డీతఁ డనుచున్
నేమంబునం జాటఁగన్.



* సూళ్ళూరుపేట రామలింగంగారివిూద దౌర్జన్యప్రయత్నానికి కారణం?
* విడవలూరు కళాశాల విద్యార్థిసంఘం
* చెన్నూరుహైస్కూలుకు వస్తుసేకరణ
* కొన్నిగ్రామాలలో మంత్రి శ్రీ నాయుడు



రోటరీ గవర్నరు శ్రీ టి. వెంకటరామశాస్త్రిగారు నెల్లూరుపవచ్చిన సందర్భంలో నెల్లూరు రోటరీక్లబ్ సమావేశంలో వారికి స్వాగతమిస్తున్న క్లబ్ అధ్యక్షుడు శ్రీ వేణుంబాక వీరరామవరెడ్డి. కూర్చున్నవారు ఎడమనుండి: క్లబ్ మాజీఅధ్యక్షుడు శ్రీ గునుపాటి బాలకృష్ణారెడ్డి, గవర్నరు శ్రీ శాస్త్రి, క్లబ్‌కార్యదర్శి శ్రీ జక్కా వెంకటరామరెడ్డి.

ఒంగోలువార్తలు

ఒంగోలు క్షామ పరిస్థితి

వర్షాభావంవల్ల తాలూకాలో యింత వరకు మెట్ట పైరు బాగలేదు. బాగ మొక్కలు నాటలేదు. పెరువులక్రింద మాగాణిపైర్లుకూడా మాడిపోతున్నవి. ఇదే పరిస్థితి యింక పదిరోజులు కొనసాగితే తీవ్రమైన క్షామం తప్పక పొవచ్చునని ప్రజలు భయపడుతున్నారు. ఈలీలు పనులులేవు. అధిక ధరలతో నన్న జనం అల్లాడుతున్నారు. వరుణదేవునికి దయకలుగలేదు. ప్రభుత్వానికికూడా కరుణ కలుగకుంటే ప్రజలు బ్రతకలేరు.

మునిసిపాలిటీ

సెకండ్‌గ్రేడుగావున్న ఒంగోలు మునిసిపాలిటీని ఫస్ట్‌గ్రేడ్‌కు మార్చింది

—కొరవ 12 వ పేజీలో

సూళ్ళూరుపేట వార్తలు

20 వేది రాత్రి తనపై జరిగిన దౌర్జన్య ప్రయత్నాన్నిగూర్చి శ్రీ యాగంటి రామలింగం సూళ్ళూరుపేట పొలిసువారు రిపోర్టు చేశారు. వారుఅందులో ఇలావివరించారు–

20 వేది రాత్రి 9 గంటలవ్యవు రుద్రపాటి వెంకయ్య, రుద్రపాటి మోహన్ కరెంటెత్తుకొని తనయింటిలోకిదూరి బండబూతులు తిడుతూ "నీవు పేపర్లో వ్రాసినంతమాత్రాన మా వ్యాపారం పోతాయా?" అంటూ తనమంచం నమీపానికి చేరారని, తన కుమార్తెలిద్దరూ గగ్గోలుగా అరుస్తూ, వచ్చి అడ్డునిల్చారని; ఇంతలో యిరుగు పొరుగునవున్న పంచాయతీ నమితి హెడ్ క్లర్కు శ్రీ సింహాద్రియులు, పంచాయతీ, నమితి క్లర్కు శ్రీ వెంకటేశ్వర్లు, కాలేషా గారలు కేకలువిని వరుగెత్తుకొనివచ్చి అయిదరిని తరిమివేశారని; వారంరోజులుగా తనకు ఆరోగ్యం సరిగాలేక బయటకు వెళ్ళలేదని; ఈ సంఘటనకు ఐదునిమిషాల ముందు కాను యింటిబయట ఒంటికివెళ్ళానని, పదమటివైపురోడ్డు కూడలిలో ముగ్గురువ్యక్తులు నిలబడివుండినారని,తార్చి లైటువేసి చూడగా వారు అగ్రికల్చరల్ డెమాన్‌స్ట్రేటరు శ్రీ సుబ్బయ్య, శ్రీ ఇద్దె

—కొరవ 7 వ పేజీలో

రక్షణనిధి

గవర్నరుకు రూ. 20,690

గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్ళై నెల్లూరుకు వచ్చినప్పుడు వివిధ సంస్థలు దేశ రక్షణనిధికి మొత్తం రూ. 20,690-19 లు. విరాళాలిచ్చాయి. వాటి వివరం–

నెల్లూరు జిల్లాపరిషత్తు ద్వారా రూ. 12,500; నెల్లూరు మునిసిపల్ అధికార్లు, ఉద్యోగులునిచ్చింది రూ. 3,516-19; నెల్లూరు శర్మల్ శేషమ్మ కాలనీలోని ఆంధ్ర కేసరివిద్యాలయం పిల్లలు రూ. 50 లు; కృష్ణామైనింగు కంపెనీ ఉద్యోగులు రూ. 1116; గూడూరు పంచాయతీ నమితి సిబ్బంది రూ. 758; శ్రీ వేమమల్లి బాల కృష్ణారెడ్డి ఒక నవర బంగారుపతకం; నెల్లూరు లేడీస్‌క్లబ్ రూ. 2,500; హోంగార్డులు రూ. 250.

—కొరవ 12.వ పేజీలో

జిల్లారాజకీయాలు

సెగలు–పొగలు–రవరవలు

(ఒక రాజకీయ పరిశీలకుడు)

మునిసిపాలిటీల మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారు ఈనెల 13 తేదినుండి 22 తేదివరకు పదిరోజులపాటు కందుకూరు డివిజన్‌లో పర్యటించారు. ఒక్కరోజు–15 తేది –ఇద్దిగేషన్ మంత్రి శ్రీ పి. సి. నుబ్బారెడ్డిగారిని కందుకూరు తాలూకాలో త్రిప్పారు. చెంచు రామానాయుడుగారు మంత్రి కాబోయేముందు వి. సి. కార్యక్రమాన్ని తన తాలూకాలో పర్యటుజేసారు శ్రీ నాయుడుగారు. తన మంత్రిత్వంతో అప్పుడు వాయిదాపడిన ఆ కార్యక్రమాన్ని యిప్పుడు పూర్తిజేసారు. మధ్యలో ఎన్ని వరిణామాలు కలిగినా, ఎన్ని మార్పులొచ్చినా, ఎన్ని అనుభవాలు సంభవించినా వి. సి. – నాయుడుగారల మధ్యమాత్రం ఆ పాతఅనుబంధాలు తెగి పోలేదుగదా!

ఇక్కడ మేము వివరించదలచుకున్నది నాయుడుగారి కందుకూరు సందార వార్తావళిగాదు. ఆ వార్తావళి వెనుకవున్న రాజకీయ విశేషాలనుగూర్చి కొంచం వ్రవ్రాయించదలచాము.

నాయుడుగారి మంత్రిత్వం ఏ వాతావరణంలో వచ్చింది మీకుతెలును. ఏ వుద్దేశ్యంతో యివ్వబడింది అనేదికూడా మీరు వినేవుంటారు. జిల్లాలో వారి మంత్రిత్వం రక్షించిన సంచలన, సంరంభ, సంప్రీతులు కూడా మీరు గమనించే వుంటారు. మంత్రిత్వం వచ్చిన తర్వాత, వారు జిల్లా సందర్శనం ప్రారంభించిన తర్వాత మీకు తెలియని సంగతులు (భవిష్యత్తుమీద వాటి ప్రభావం లేకుండేటట్లు నిజంగా చెప్పదగినవికూడా కావు!) కొన్ని జరిగాయి చూడంగా చూడంగా అవి నమసిపోయే విగా కనుపించడంలేదు; ముఖ్యంగా రెండు బలమైనవర్గాలను, నరివుద్దిగల వర్గాలను జిల్లాలో చాటుకొల్పేట్లుగానే కనబడుతుంది. రెండువర్గాలనేవి ఈనాడు ప్రొత్తాని మీకుతగవచ్చు. రెండువర్గాలు పొద్దాడుకోవడం మాత్రం నరికొత్తా అని కూడా మీరు ప్రశ్నించవచ్చు. నిజమే; దాని ఒక్కతేడావుంది. పూర్వం ఎప్పుడూ ఒకవర్గం అధికారంలోవుంటే, ఇంకోవర్గం దూరంగావుండేది. వలుదుబడులు, బలాలు అవమానంగా వుండేది. అదీకాకుండా ఒక వర్గ నాయకత్వం బలంగా, స్థిరంగావుండే దైతే, ఇంకోవర్గనాయకత్వం బహుముఖమైనదిగా, పేలవమైనదిగా, అస్థిరమైనదిగా, పనాదిలేనిదిగా వుండేది. అందువల్ల అధికారంలోవున్నా లేకున్నా అధిపత్యం ఒక వర్గంవారిచేతిలోనే వుండేది. ఇవ్వడబాకాదు. రెండవవర్గానికికూడా అధికారప్రాపు లభించింది. దానిని పూర్తిగా వినియోగించుకోగల 'నరికినరి' నాయకత్వం లభ్యమైంది. అందుకే సురనురలు, రవరవలు, సెగలు పొగలు ప్రారంభమైనాయి. ఇవి ఎక్కడకు దారితిస్తాయో మరి!

గత వర్షాయం నాయుడుగారు నెల్లూరుకు వచ్చినపుడు ఒక విందు పార్టులో ప్రారంభమైనాయి పోటీలు, పంతాలు. ఒకరు లౌకికంగా నవ్వుకున్నారు. మర్షణ నివారణైంది. వారి కార్యక్రమ పర్యటనలో కూడా ఒకరు దొరవతినుకున్నారు, సంఘర్షణ దూరంగావుండినారు. ఆ సందర్భంలోనే మంత్రిగారు కావలికి పొతే ఆనమితి అధ్యక్షుడు తిరువతి యాత్రకు పోయాడు. అది వుద్దేశ్య పూర్వకంగా జరిగింది కాదన్నారు. మనం నిజమేననుకున్నాము. అతర్వాత కందుకూరులో సభలు జరిగాయి. అక్కడి కాంగ్రెస్‌వారిలో ఒకరు సభాధ్యక్షునిగా సంజీవరెడ్డిగారిని పిలిచారట. సంజీవరెడ్డిగారేమో పోయారు. కాని

—కొరవ 12.వ పేజీలో

దేశస్వాతంత్ర్య సమగ్రతాపరిరక్షణ


విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరుల ప్రతిజ్ఞ

ప్రభుత్వ పిలుపునందుకొని పెక్కు గ్రామాలలోని విద్యాసంస్థలు జాతీయ సమైక్యతాదినాన్ని దీక్షాబద్ధంగా, పరమ పవిత్రంగా జరిపాయి; భారతజాతియంతా ఒకటి అనేసత్యాన్ని గట్టిగా చాటాయి.

విద్యానగర్ (వాకాడు) కళాశాలలో జాతీయ సమైక్యతాదినోత్సవం ప్రత్యేక శ్రద్ధాసక్తులతో జరుపబడింది. కాలేజి స్థాపకుడు, రెక్టార్ శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి జాతీయపతాకావిష్కరణ జరిపారు. కోట సమితిఅధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టరు జె. వి. విలియమ్సుగారలు ముఖ్యఅతిథిగా ఆహూతులై వుపన్యసించారు. యూనివారందుస్తులో ఎన్. సి. సి. క్యాడెట్లు, విద్యార్థులు తదితరులు సమైక్యతాప్రతిజ్ఞను గైకొన్నారు.

ఈ సందర్భంలో ప్రధాని శ్రీ లాల్ బహదూర్ విద్యార్థిమేధరకు జాతీయ ఆహార స్వయంపోషక దినోత్సవంగూడా జరుపబడింది. ఎన్. సి. సి. వారి ముద్దాహా నివారణ కార్యక్రమంగూడా దీనితో జతకలసింది. కాలేజిహాస్టళ్లకు నరపరాజేసే నిమిత్తం రెండు ఎకరాల భూమిలో వివిధ రకాల కూరగాయలు పండించే కార్యక్రమానికి అనాడు ప్రారంభం జరిగింది.

ముఖ్య అతిథిగా ఆహూతుడైన జి. వ. రెడ్డి శ్రీ నల్లపరెడ్డి పంచదశేశ్వరరెడ్డి అరటిమొక్కల వనమహోత్సవం జరిపించి, చిన్న వుపన్యాసమిచ్చారు. లెఫ్టినెంట్ ఎన్.



వెంకటసుబ్బయ్యగారు వందనసమర్పణం చేసారు.

* * *

నర్వాయపాళెం హైస్కూలులో హెడ్మాస్టరు శ్రీ వి. చానుచేవరావు అధ్యక్షతన సమైక్యతాదినం జరిగింది. రక్షణనిధి సేకరణకు విద్యార్థులు – ఉపాధ్యాయులు తీసుకున్న నిర్ణయాలు ప్రశంసనీయంగా వున్నాయి.

* * *

రావూరు సమితి కార్యాలయంలో బి. డి. ఓ. శ్రీ డి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ అత్యయిక పరిస్థితిలో ప్రభుత్వోద్యోగుల ధర్మాలనుగూర్చి అధ్యక్షుడు వుపన్యసించారు. ప్రతిజ్ఞ గైకొనబడింది.

* * *

వరిగొండ సంస్కృతోన్నత పాఠశాలలోకూడా సమైక్యతాదినం సమధికోత్సాహంతో జరిగింది. శ్రీ కోడూరు కోటారెడ్డి అధ్యక్షించారు. శ్రీ కోడూరు శేషారెడ్డి ప్రధాని శ్రీ శాస్త్రి రూపపటాన్ని ఆవిష్కరించారు. హెడ్మాస్టరు శ్రీ ఎం. రామరెడ్డి ప్రభృతులు వుపన్యసించారు.

* * *

నెల్లూరుజిల్లా భారత్ స్కౌట్ససంఘం అధ్వర్యంలో, రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ సుందరశంకర్ అధ్యక్షతన టవున్ హాలులో జరిగింది. వివిధస్కూళ్లకుచెందిన కాంభటులనేకమంది పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ కె. ఎన్. సుందరరాజారావు సభని అందరిచేత సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు.

—కొరవ 12 వ పేజీలో



నెల్లూరుజిల్లా కిసాన్ కాంగ్రెస్ కన్వీనరుగా నియమించబడిన సర్వేపల్లి శాసనసభ్యులు

శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి

పంచాయతి సమితి కార్యాలయము - రాపూరు

టెండరు నోటీసు

★★★★

ఈ దిగువ పేర్కొనిన ప్రకారము S.W. ప్రభుత్వబాలురహాస్టలు రాపూరులో వున్న 50 మంది విద్యార్థులకు బియ్యము తదితర ఆహారవస్తువులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండరు 15-11-65 తేది సాయంత్రము 5 గంటల వరకు రాపూరు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే కోరబడుతున్నవి.

వివరములు:-

(1) పనిపేరు:- 50 మంది విద్యార్థులకు బియ్యము తదితర పదార్థముల సరఫరా చేయుట.

(2) ఒక విద్యార్థికి ఒక రోజుకు సరఫరా చేయవలసిన వస్తువులు.

(1) బియ్యము 438 గ్రాములు.
(2) పప్పు 44 గ్రాములు.
(3) నువ్వులనూనె 17.5 గ్రాములు.
(4) పాలు 8.8 గ్రాములు.
(5) కూరగాయలు 0-03 పైసలు.

(పై సరకులకు కావలసిన మిగిలిన వస్తువులు అనగా మిరప, ఉప్పు, చింతపండు, ధనియాలు, ఆవాలు, కట్టెలు వగైరాలతో సహా.)

అన్ని వస్తువులు మొదటితరగతికి చెందినవిగా ఉండవలెను.

(3) సరఫరా చేయవలసిన కాలము:- 5 మాసములు అనగా 1-12-1965 తేదినుండి 30-4-1966 తేదివరకు.

(4) చెల్లించవలసిన డిపాజిటు రు. 100/-

(5) ప్రభుత్వంవారు ఒక్కొక్క విద్యార్థికి నిర్ణయించిన రేటు నెల 1-కి రు. 20/-

టెండరు ఫారములు తదితర వివరములతో స్వయంగా గాని - పోస్టుద్వారా గాని 14-11-65 తేది సాయంత్రం 5 గంటలలోగా రాపూరు పంచాయతి సమితి కార్యాలయము నుండి పొందవచ్చును. టెండర్లు 20-11-65 తేది సాయంత్రం 2 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే తెరువబడును.

సరావతుసొమ్ము గవర్నమెంటు ట్రెజరీలో 'రాపూరు పంచాయతి సమితి నిధికి' చెల్లించి సదరు రసీదును టెండరుతో జతపరచవలయును. ఎన్నికైన టెండరుదారుడు రూ. 10,000/- లకు సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలుచేసి, ఆహార వస్తువులు సరఫరా చేయుటకు అగ్రిమెంటు చేయవలయును.

ఏ టెండరునైనను కారణములు తెలుపకయే నిరాకరించుటకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారికి సర్వహక్కులున్నవి.

డి. సత్యనారాయణమూర్తి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.
పంచాయతిసమితి, రాపూరు. 28-10-65.

నెల్లూరు జిల్లాజడ్జిగారి కోర్టులో

ఓ. పి. నెం. 47/1965 రు.

చేలా వెంకటసుబ్బారెడ్డి —పిటిషనరు.
(1) బోయిళ్ళ శీతమ్మ (2) నాగులకుంట గోపమ్మ (3) చల్లా అచ్చమ్మ వగైరా
... —రెస్పాండెంట్లు.

(1) బోయిళ్ళ గోపమ్మ (2) బోయిళ్ళ గోపిరెడ్డిగార్ల కు॥ అమ్మెలకు పరపలప్ & ప్రావర్టి గార్డియన్‌గా పిటిషనరును నియమించవలసినదిగా పిటిషనరు పిటిషను దాఖలు చేసినందుకు నోటీసు నిమిత్తము 1-11-65 తేదికి వున్నది. గాన ఆక్షేపణ లున్నవారు ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

—టి. వి. రమణారెడ్డి,
పిటిషనరు అడ్వకేటు.

నెల్లూరు కబుర్లు

విమర్శకుడు

స్నేహా కాలేజి - కావలి కళాశాలపేరు మార్పు

శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి నిస్వార్థ నిరుపమాన విజ్ఞానమయ సేవానంపత్తితో, విస్తృత్వంలో విశిష్టమైన అధ్యాపకుల అపూర్వ ఐక్యకృషితో మూడుపూలు ఆరుకాయలుగా వికసిస్తున్న కావలి కాలేజి పదిహేనేళ్ల అనంతరం పేరు మార్చుకో బోతున్నది. నవభారత నిర్మాత స్వర్గీయ పండిత జవహర్లాల్ నెహ్రూ స్మృత్యంకితం కాబోతున్నది. ఈ నామాంకిత కార్యక్రమాన్ని విశ్వోదయవారు చాల గొప్పగా, ఘనంగా నిర్వహించబో తున్నారు. ఈ సందర్భంలో నవంబరు 13 నుండి 19 తేది వరకు నెహ్రూ వారోత్సవాన్ని జరుపబోతున్నారు. దీనికి దేశ-రాష్ట్ర నాయకులనేక మందిని రప్పిస్తు న్నారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుసేన్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, శ్రీమతి విజయలక్ష్మీపండిట్, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇంకా పెక్కుమంది పార్లమెంటుసభ్యులు, శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు తమ సమ్మతిని తెలియజేసారట. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభృతులుకూడా రావచ్చేమో.

కాలేజి పేరుమార్పు; డాక్టర్ జకీర్ హుసేన్, కామరాజ్, సంజీవరెడ్డి, మెహ్దీ నవాజ్‌జంగ్, విజయలక్ష్మీపండిట్, డాక్టరు మేల్కోటేగార్లకు విశ్వోదయ జీవిత సభ్యత్వ ప్రదాన కార్యక్రమాలు నవంబరు 13, 14 తేదులలో వుంటాయి. సభలు, ఉపన్యాసాలు కాక, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా యేర్పాటుచేయబడుతున్నవి. విశ్వోదయవారి సాంస్కృతిక కార్యక్రమాలంటే మన కళానరస్వతికి దర్పణప్రాయమనేది వేరుగా చెప్పవలసిన అవసరంలేదు.

పవిత్రమైన ఈ నామాంకిత కార్యక్రమము, అసాధారణమైన ఈ రాజకీయ నాయకుల-విద్యావేత్తల సమ్మేళనము మనం మిస్ చేయదగిందికాదు.

ఒక్క సందేహం: కావలి విద్యాసంస్థలు విశ్వోదయవి. విశ్వోదయ- నవీనమైన, గంభీరమైన, మహోన్నతమైన, సువిశాలమైన, విలువ తరగని భావస్ఫోరక నామధేయం. దానికి సాటియైన పేరేమున్నది? ఈ పేరుమార్పులోని ఔచిత్యం మాకర్థం కావడంలేదు. నిర్వాహకుల వుద్దేశ్యాలేమిటోమరి!

పూలమాలలద్వారా 27 వేలు!

మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారి నెల్లూరుజిల్లా పర్యటన దేశరక్షణనిధికి సుమారు 27 వేల రూపాయలు చేకూర్చింది. మంత్రి మాలలను రక్షణనిధికివేలం వేయడాన్ని శ్రీ జి. సి. కొండయ్య నెల్లూరు సభలో ప్రారంభించారు; మొదటిమాలను శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు రూ. 120 లకు కొన్నారు. ఆ పద్ధతి నాయుడుగారి రెండు పర్యటనల్లో కొనసాగి, పూలమాలలన్నీ సార్థకమయ్యాయి.

మొదటి పర్యటనలో రూ 9,800 లు వచ్చింది. ఇప్పుడు రెండవ పర్యటనలో పదేసినుండి వేలా చిల్లర వచ్చింది. ఏమంత్రి పర్యటనలోనూ పూలమాలల రూపంగా రక్షణనిధికి యింత చేకూరివుండదేమో!

ఇది బాగనేవుందికాని; ఈ యుద్ధ వాతావరణంలో ఈ ఫుత్సవ సంరంభ వేడుకలు వాయిదావేయడం వుచితంగదా!

రక్షణదొరికిన 'పిచుక'

'పిచ్చుకపై బ్రహ్మాస్త్రం' అని ఇంతకు పూర్వం మేము యీదినపత్రికలో వ్రాశాము. ఇప్పుడు ఆ బ్రహ్మాస్త్రానికి గురియైన ఆ పిచుకకు రక్షణదొరికింది. దురుద్దేశ్య పూర్వకమైన కారణాలతో అపకారానికి గురిచేయబడిన ఒక అసహాయకు న్యాయం జరిగింది. దాదాపు రెండుసంవత్సరాలు ఆరోపణలు-విచారణలు-చర్యలు-అప్పీళ్లతర్వాత తన పూర్వస్థానంలో ప్రతిష్ఠింపబడిన మునిసిపల్ గరల్సు హైస్కూలు ప్రధానోపాధ్యాయిని కుమారి పి. సీతారామమ్మ వృత్తాంతం విన్నతర్వాత మేము పైవిధంగా అభిప్రాయపడినాము.

ఆమెమీద చేయబడిన ఆరోపణల జాబితాను చదివాము. అహాయిత్యపు మాటలను చూచాము. సీతారామమ్మగారి సమస్యకు సంబంధించి మొదటినుండి మా నమ్మకము, వైఖరి ఇదీ-

ఆమెమీద చేయబడిన ఆరోపణలు దురుద్దేశ్యపూర్వకమైనవి, కొందరు పలుకుబడిగల వ్యక్తుల స్వార్థప్రేరితములైనవి. ఆ ఆరోపణల పరిశీలన, విచారణకూడా అసాధారణమైన మార్గంలో నడచింది. లోటుపాట్ల స్వరూపస్వభావాలనుబట్టి విచారణ-చర్యకాకుండా, చర్యలకొరకు ఆరోపణలు అన్నట్లు తంతుజరిగింది. అందువల్లనే మా దృష్టిలో మొదటినుండి ఆరోపణలు కాకుండా, దానివెనుక దాగిన వుద్దేశ్యం ప్రాధాన్యం వహిస్తూవచ్చింది. సర్వసాధారణమైన లోటుపాట్లు, మహాపరాధాల క్రింద పరిగణింపబడి, కఠినచర్య దీనుకోబడిందనే అభిప్రాయానికి ఆస్కారం కలిగింది. తనపైవచ్చిన ఆరోపణలకు ఆమె యిచ్చిన సంజాయిషీకూడా సానుభూతి పూర్వకంగా, సమగ్రంగా పరిశీలింపబడినట్లుకూడాలేదు. అలాంటప్పుడు ఆమె వాదాన్నివిని, న్యాయంచేయడంలో తప్పేముంది? రాజకీయమైనప్రమేయంతో ప్రారంభమైన ఈవ్యవహారం రాజకీయజోక్యంతో పరిష్కారం కావడంలో ఆక్షేపణేమివుంది? అసలు రాజకీయవాదుల జోక్యమనేది లేకుంటే ఈ చిన్న విషయాన్ని ఎవ్వరూ గమనించివుండరు. ఇక ముందైనా యిలాంటి స్వల్పవిషయాల్లో పెద్దలు ప్రమేయం పెట్టుకోకుండా వుండగలిగితే, వాటి స్వభావాన్నిబట్టి మామూలుమార్గంలో పరిష్కారాలుజరిగే అవకాశం వుంటుంది. రాజకీయజోక్యాలున్నప్పుడే ఒప్పుతప్పుగా, తప్పుఒప్పుగా చలామణి అవుతుంటుంది.

గోడ కూలింది- లేచింది

శీలామహల్‌వద్ద కాల్వకు క్రొత్తగా సిమెంటుతో కట్టినగోడ కొంత కూలింది, వెంటనే పునర్నింపబడింది. దీనికి ఫలాని వారు కారణమనికాని, ఫలానిదానివల్ల కూలిందనికాని మనం ఆరోపించలేము. పూర్వం కూలిన గోడల నిర్మాత లేదీం నిర్మాతలూ కావడం ఒక్కటే మనకు తెలిసిన విషయం.

అవీ-ఇవీ

హిందీ వ్యతిరేకోద్యమ సందర్భంలో 15-2-65 తేది సాయంకాలం పోలీస్‌స్టేషన్ వద్ద జరిగిన అల్లర్లు, కాల్పులకు సంబంధించి 29 మందిమీద మోపబడిన ఆరోపణలను అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ జి. ఎల్. శాస్త్రిగారు విచారించి, సందేహాలాభాన్ని ముద్దాయిలకిస్తూ, కేసును త్రోసివేస్తూ, 27 తేది తీర్పుచెప్పారు. ఈ 29 మంది ముద్దాయిలలో 'శంకరాగడా' సంపాదకుడు శ్రీ వి. శ్రీనివాసులు రెడ్డి ఒకరు.

—8వ 7-వ పేజీలో

పవ్వేటి విశ్వనాధరావు కాలధర్మం



న్యాయవాది, సంఘసేవాజీవి, జిల్లాసహకారోద్యమ జనకులు శ్రీ పవ్వేటి విశ్వనాధరావుగారు 23 తేది కాలధర్మం చెందారు. వారి వయస్సు 77 సంవత్సరాలు. వృద్ధురాలైన ధర్మపత్ని, ముగ్గురు కుమార్తెలువున్నారు. అడ్వొకేటు శ్రీ ఆర్. వి. గోవిందరావు, ఇర్మాషెల్ వీరుంటు శ్రీ చెరుకుమూడి సదాశివరావు (శివయ్య), ఇజాకెంటాక్సు అధికారిగావున్న శ్రీ సత్యనారాయణరావు వీరి అల్లుళ్ళు.

శ్రీ విశ్వనాధరావు హెమరేజ్‌కు గురియై ఇరవైరోజులుగామంచంలోవుండినారు. అంతవరకు నిర్విరామంగా సేవాకార్యక్రమాల్లోనిమగ్నులైవుంటుండినారు.

శ్రీ విశ్వనాధ రావుగారితో సంబంధంలేని సేవా సంస్థ నెల్లూరులో లేదంటే అతిశయోక్తికాదు. పేరు ప్రఖ్యాతులను అపేక్షించని పాత కాలపు నిజమైన సంఘసేవకుడు శ్రీ విశ్వనాధరావు. సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షుడుగ, వి. ఆర్. కాలేజి కమిటీ కార్యదర్శిగ, క్షయానువత్రి స్థాపక సంఘమైన వెల్ఫేర్ కమిటీ కార్యదర్శిగ, జిల్లా రెడ్‌క్రాస్ సంఘ అధ్యక్షుడుగ, ఒక్కటేమిటి అసంఖ్యాకమైన సంఘాలద్వారా అవిరళంగా సేవచేసిన వ్యక్తి శ్రీ విశ్వనాధరావు. పబ్లిక్ ప్రాసిక్యూటరుగాకూడా పనిచేసినవారు. జాతీయోద్యమంలో పాల్గొనలేదుగాని, దానిని విరోధించలేదు. ప్రభుభక్తి పరాయణుడు. సనాతన ధర్మనిష్ఠుడు.

విశ్వనాధ రావుగారి మరణం సింహపురి సేవాక్షేత్రానికి తీరనిలోటు. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక. వారి కుటుంబీకులకు, ఆత్మబంధువులకు మా సానుభూతి. భారత్ స్కౌట్ల సంఘం పక్షంగా శ్రీ కె. ఎస్. సుందరరాజారావుగారుకూడా సానుభూతం ప్రకటిస్తున్నారు.

నెల్లూరుతో పెనవేసుకున్న

ఇరువురు అమెరికన్ డాక్టర్లు

బేరమ్మ, డాక్టరమ్మ అని అప్యాయంగా పిలుస్తుంటారు నెల్లూరు అమెరికన్ ఆస్పత్రిలో చికిత్సానుభవం 'నోచుకున్న' మన గ్రామీణ స్త్రీ జనం. ఒక దశాబ్దంపాటు నెల్లూరు అమెరికన్ అనుపత్రి డాక్టరుగా, చికిత్సా విధానాల్లో మంచి ప్రతిభావంతురాలుగా పేరు ప్రఖ్యాతులు గడించిన వ్యక్తిగా డాక్టర్‌బేర్ నెల్లూరీయులకు చిరపరిచయమైనవారు. ఆ అమెరికన్ అనుపత్రి సూపరింటెండెంటుగా ఆ హాస్పిటల్‌ను క్రమశిక్షణతో, కట్టుదిట్టాలతో నిర్వహించింది.



డాక్టర్ బేర్

ఆమె యిప్పుడు అమెరికాలో వైద్య శాస్త్రంలో మరికొంత వున్నతశిక్షణను పొందిరావడానికి, చర్చివనులలో పాల్గొనడానికి అమెరికాకు పయనమై వెళ్తున్నది. డాక్టర్‌బేర్ 1953 లో ఇండియాకువచ్చి నెల్లూరు జిల్లాలోని రామాయపట్నంలో తెలుగు నేర్చుకొని,ఒంగోలు సి. ఎం. హాస్పిటల్‌లో కొంతకాలంపాటు డాక్టరుగా పనిచేసినమీదట 1954 లో నెల్లూరు ఎ. బి. ఎం. హాస్పిటల్‌కు వచ్చారు. 1957 లో అమెరికాలో కొంతకాలంపాటు నర్సరీలో శిక్షణపొంది 1958లో యీ హాస్పిటల్ సూపరింటెండెంటుగాచేరారు. నెల్లూరు హాస్పిటల్ ఎక్సిక్యూటివ్ కమిటి సభ్యురాలుగాకూడావుండి అక్కడి హాస్పిటల్‌తో సంబంధాలు కలిగివుండినారు. డాక్టర్ బేర్ మళ్లీ అమెరికాలో వొక సంవత్సరం గడిపిన తర్వాత తిరిగి ఇండియాకు రాగలదంటున్నారు. ఆమె అమెరికావెళ్లే సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు-ఇండో-అమెరికన్ స్నేహసంఘసూత్రధారి శ్రీ పత్తి సుబ్బారావు గత శుక్రవారం రెడ్‌క్రాస్ భవనంలో చిన్న వీడ్కోలుసభ ఏర్పాటు చేశారు. శ్రీ రేబాల దశరథ రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, సి. శామ్యూల్, శ్రీమతి రేబాల దమయంతిదేవిగార్లు బేర్ సేవలనుకొనియాడారు. డాక్టర్ మేరియన్. ఇ. బేర్ అనేది ఆమె పూర్తిపేరు.

. . .

ఈ సందర్భంలోనే ఇంకొక అమెరికన్ డాక్టరును సంస్మరించవల్సి వుంటుంది. నెల్లూరు జిల్లాలోని వొక గ్రామంపేరును తనపేరుగా పెట్టుకొన్న అమెరికన్ అతడు. ఇటీవల దినపత్రికలలో వొక చిన్నవార్త వచ్చింది - నెల్లూరులో జన్మించి, బి-1 విటమిన్‌ను కనిపెట్టిన డాక్టర్ ఆర్. ఆర్. విలియమ్స్ అమెరికాలో మరణించాడు-అని. ఎవరీ ఆర్. ఆర్. విలియమ్స్? ఆర్. ఆర్. విలియమ్స్ అంటే రాబర్ట్స్ రామాయపట్నం విలియమ్స్ అని. నెల్లూరు జిల్లా రామాయపట్నంలో వొక శతాబ్దం క్రితం క్రిస్టియన్ సెమినరీని నిర్మించింది వీరితండ్రి విలియమ్స్‌అట. డాక్టర్ రాబర్ట్ రామాయపట్నం విలియమ్స్ 1886 లో నెల్లూరులోని స్టార్ చర్చిబంగళాలో జన్మించారట. బాల్యమంతా యీ ప్రాంతంలోనేగడిపి ఆతర్వాత అమెరికావెళ్ళి రసాయనశాస్త్రంలో పరిశోధనలుచేసి వడ్లు పండే ప్రాంతంలో 'బెరిబెరీ' వ్యాధి నివారణకై ఎన్నో పరిశోధనలుచేసి విటమిన్ బి-1 కనిపెట్టారట. Toward the conquest of Beriberi (బెరి బెరి వ్యాధి నివారణ) అనే వీరి పుస్తకాన్ని హార్వర్డ్ విశ్వవిద్యాలయంవారు 1961 లో ప్రచురించారు. నెల్లూరు హాస్పిటల్‌లో న్యూట్రిషన్ రిసర్చికై కొంత ధనాన్ని 1944 లో విరాళంగాకూడా యిచ్చారట. వీరు గతమాసం అమెరికాలో మరణించారు.

— —



కర్నూల్‌స్టేషనును సందర్శించి, విజిటర్సు పుస్తకంలో అభిప్రాయం వ్రాస్తున్న గవర్నరు శ్రీ ఖాజుపిళ్లె. సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ బి. పి. శాస్త్రి, తదితర ఇంజనీర్లు ప్రక్కనున్నారు. (ఫోటో: ఎతిరాజ్.)

కోవూరువద్ద ప్రేలుడు

కోవూరు రైల్వేస్టేషను సమీపంలో మొన్న వొక టైంబాంబు ప్రేలిందని వొక వదంతి రేగింది. కర్నూల్‌స్టేషనను ధ్వంసం చేయడానికి దుండగులెవరో యీబాంబు పెట్టారని అవాయి. కాదు రైల్వేలైనును చెడగొట్టడానికి యీప్రేలుడు జరిగివుంటుం దనుకోవూహ. కాదు, ఇదేదో పెద్దటపాసా అన్నారు మరికొందరు. ఏమైతే నేం కోవూరు రైల్వేస్టేషను పూపిరి సల్పకుండా ఘోష్ణమోగాయి. పోలీసులు శీవు లేసుకొని తిరిగారు. సంచలనం కల్గించిన ఆ బాంబు కథనం వినండి:

27 తేది వుదయం పదిగంటలప్పుడు కోవూరు రైల్వేస్టేషన్‌కు వుత్తరాన అవుటర్ సిగ్నల్‌వద్ద దక్కా పెంచలయ్య అనే యువకుడు బాతులు మేపుకొంటూ వుండినాడు. రైలుకట్టకిందనే వొక దోనకాయ ప్రమాణంలో లేదా వెంకాయప్రమాణంలో వొక యినుపగుండువంటి వస్తువు పడి వుండింది. కుతూహలంకొద్దీ దాన్ని చేత్తో తీసుకొన్నాడు. అగుండ్రటిదాని పైభాగాన రెండు ఇనుపతీగలవంటివి విడివడి వుండినాయట.

ఈ బాతులతను రైలుకట్టమీదకూర్చొని దీనిమీద పరిశోధన ప్రారంభించాడు. ఆ ఇనుపతీగలు రెంటినీకల్పి బయటకు పూడపెరికాడట అంతే-భూగలాంటిదేదో క్రమ్మింది. భయపడిపోయి కిందపడేశాడు. ఢాం అన్నిప్రేలింది. ప్రక్కనేవున్న దిమ్మె మీదిసిమెంటుపెళ్లలు పైకెగిరాయి. మన వాడు బెదిరిపోయాడు. రైల్వేలైను రాళ్ల మీద పడ్డాడు. కాళ్ళకు స్వల్పమైన గాయాలు తగిలినట్లున్నాయి.

ఇంతలోనే ప్రక్కనున్న బాతులవాళ్ళు, దారినపోతుండిన కొందరు గుమికూడి మన వాడిని కోవూరు హాస్పిటల్‌లో చేర్చారు. డాక్టరుగారువచ్చి చూశారు. పెద్దదెబ్బలేమీ లేవు, కాళ్లకు చిన్నగాయాలు. కాలిమెలు ఎముక విరిగినట్లున్నది 'ఎక్సరే' చూడాలని నెల్లూరు ఆస్పత్రికి పంపారు.

ప్రక్కనున్న యీ బాతులవానిబందువు ఆ ప్రేలుడుదగ్గర దొరికిన కొన్నివస్తువులు డాక్టరుకు చూపించాడట ఒక యినుపటోపీ లాంటిది, ఇనుపకమ్మివంటిది మరొకటి, వొక స్ప్రింగ్ లాంటి వైర్-ఇవి అక్కడ దొరికిన వరంటామా. ఆటోపీలాంటిదానిపై ఏవో ఇంగ్లీషు అక్షరాలుండినాయటకూడా. ఇంకెందుకీ ఏధవసామాన్లు పారేయండని డాక్టరు వాటిని అలందుపుకే యిచ్చేశారట.

ఇంతకూ ఇదేమిటి? బాంబా? టపాసా? బాంబు అయితే రైలుకట్టక్రింద యెందుకుండింది? అనే మీమాంస బయలుదేరింది. ఈ 'డిఫెన్సు' రోజుల్లో మరి పోలీసులు పూరకే వుండడానికి వీలులేదట.

ఆ దారి స్తే అంతకు ముందు వెడ పడ వొక మిలిటరీ ట్రయిన్ మద్రాసువైపు వెళ్ళిందట. ఆ మిలిటరీట్రయిన్ నుండి పారపాటున యీ బేలిబాంబు లాంటిదో, లేక మోర్టారువంటిదో పడిపోయివుం టుందని, దానిమీద మనబాతులవాడు పరిశోధన చేసినందువల్ల యింత రభస జరిగుం టుందనివూహ. మిలిటరీట్రయిన్‌నుండి పొరపాటున యిది పడివుండాలని ఎందుకనుకో వాలి? ఆ మిలిటరీట్రయిన్ పోతువుంది గదా అని తెల్సుకొని ఎవడో దుండగీడు దానిని విధ్వంసం చేయాలని యీ బాంబు నక్కడ ప్రేల్చప్రయత్నించి విఫలుడైవుండ కూడదా?-అని వొక 'దేశభక్తుని' ప్రశ్న!

ఏమైతేనేం పోలీసులు తనకలాడు తున్నారు. అప్పుడే హైదరాబాద్ బి. టి. దాక వెళ్ళిందట. ఎస్. ఐ. లు, సి. ఐ. లు, డి. ఎస్. పి. గారలు తిరుగుతున్నారు-ఇది ఏమిటైవుంటుందా అని తెలిసికోడానికి. ఆ ప్రేలినచోట దొరికిన ఆ ఇనుపటోపీ, వైరు, రాడ్లుకోసం గాలిస్తున్నారు. అవి ఆ బాతులవాని బంధువుదగ్గర వున్నాయట. అతనెక్కడికో వెళ్ళివున్నాడట. అందువల్ల పోలీసులు వాటిని చూడలేకపోయారు. ఆ ఇనుపటోపీవంటిదానిమీద36 M.N.K.I. (36 ఎం. ఎన్. కె. ఐ.) అనే అక్షరాలున్నట్లు అడిచూసిన పోర్టర్ వెంకయ్య చెప్తున్నాడు. పోలీస్ దర్యాప్తులో యిది ఏమిగా తేల్తుందో చూద్దాం.

—మా. వి.

పల్లెలు

(5 వ పేజీ తరువాయి)

పూడి రామచంద్రారెడ్డి, శ్రీ బొమ్మిని రంగయ్యలుగా తాను గుర్తించాననీ; తాను యింటిలోకివచ్చి పడుకున్న మూడునాలుగు నిమిషాలలో పై సంఘటన జరిగిందని శ్రీ రామలింగం తన రిపోర్టులో వుదహరించారు. వీరు సూళ్ళూరుపేట మార్కెటింగు సొసైటీకి సంబంధించినవారనీ; తాను మార్కెటింగు సొసైటీ ఎరువులవిషయంలో చేస్తున్న ఎరువుల అక్రమాలనుగూర్చి 'జమీన్‌రైతు' ద్వారా ప్రభుత్వ - ప్రజల దృష్టికి తెచ్చినందువల్ల వీరు తనను శత్రువుగా భావించేవారనీ, ఒకదఫా హోటలులో వీరు తనను అవమానంగా మాట్లాడి, కొట్టుటకుకూడా వుద్యమించారని శ్రీ రామలింగం అందులో పేర్కొన్నారు. తనకు రక్షణ, న్యాయము కల్గించవలసిందిగాకూడా వారు పోలీస్‌ను కోరారు.

స్థానిక వ్యవసాయశాఖ డెమాన్ స్ట్రేటరు పట్టుకొని వదలిన 14 లారీల రసాయనిక ఎరువుల విషయం విచారించుటకు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరుగారు వచ్చి, తనను కలుసుకోవలసిందిగా 20 తేది కబురంపారనీ, కాని అనారోగ్య పరిస్థితివల్ల తాను మరరోజు వుదయం కలుసుకోగలనని వచ్చిన జవాబుతో చెప్పించాననీ, తాను డిప్యూటీ డైరెక్టరుగారిని కలుసుకుంటే ఎరువుల కుంభకోణాన్నిగూర్చి బయట పెట్టగలననే వుద్దేశ్యంతో, 20 తేది రాత్రే ఈ దౌర్జన్య ప్రయత్నం జరిగివుండవచ్చునని శ్రీ రామలింగంగారి అనుమానం.

కారణాలేమైనా రామలింగంగారిమీద జరిగిన దౌర్జన్యప్రయత్నంగన్నాతం గర్హనీయమైనది. రిపోర్టు యిచ్చి వారంరోజులకుపైన అయింది పోలీస్ తగినచర్య తీసుకొని వుంటుందనే అభిప్రాయం.

విడవలూరు కాలేజి

విడవలూరు కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం 11 తేది శ్రీ అనం సంజీవరెడ్డిగారిచే జరుపబడింది. నభకు జిల్లాపరిషత్తు ఛేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. కళాశాలదాత శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డి, సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డిగారలుకూడా పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ బి. సుబ్రహ్మణ్యం గారు స్వాగతం పలుకుతూ, దళరా శెలవులుకూడా లేకుండా కళాశాల పనిచేసిందనీ, వారంవారం పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని చెప్పారు. గ్రామస్తులు, జిల్లాపరిషత్తు ప్రధానోపాధ్యాయుడు-ఇతర వుపాధ్యాయులు తమకిస్తున్న సహకారానికి కృతజ్ఞత తెల్పారు. చక్కగా చదువుకొని, మంచి క్రమశిక్షణ నలవరచుకొని కాలేజికి మంచిపేరుతెచ్చి, తాము అభ్యున్నతి పొందవలసిందిగా కాలేజి విద్యార్థులకు సంజీవరెడ్డి - చంద్రశేఖరరెడ్డిగారలు హితవుచెప్పారు.

విద్యార్థిసంఘ కార్యదర్శి సుబ్బరామరెడ్డి వందనాలతో కార్యక్రమం ముగిసింది.

—ఒ.వి.

చెన్నూరు హైస్కూలు

హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం అందరి హెడ్మాస్టర్ల వంటివారుకాదు. శ్రద్ధ, ఆసక్తి, చురుకుదనం కలిగినవాడు. చదువుల సంగతులేకాక, లోకవిషయాలుకూడా బాగా తెలిసిన విజ్ఞానవంతుడు. స్కూలు అభివృద్ధికి, విద్యార్థుల బాగుకు చక్కని పథకాలను వూహించగలవాడు, కార్యక్రమాలను నిర్వహించగలవాడు. విద్యుక్తధర్మ పరాయణుడు. పైగా యువకుడు. అందువల్ల చెన్నూరు హైస్కూలులో అప్పుడప్పుడు మంచి కార్యక్రమాలు జరుగుతుంటాయి.

ఇప్పుడు చెప్పేది నభలు, వుత్సవాలను గురించికాదు. స్కూలుకు కావలసిన పరికరాలను సేకరించడాన్నిగూర్చి, అవసర సౌకర్యాలను సమకూర్చడాన్నిగూర్చి. హెడ్మాస్టరు శ్రీ సుబ్రహ్మణ్యంగారు అట్లా బయలుదేరారు-'చెన్నూరు స్టోర్సు' యజమానులు చిట్టంశెట్టి శంకరయ్య, నాగిశెట్టి బాలకృష్ణయ్య గారలనడిగితే ఒక గోడ గడియారాన్ని బహూకరించారు; స్కూలులో బావిని కట్టించమని కోరితే, శ్రీ దలడు రమణారెడ్డి తనతల్లి స్మృతిగా బడిపిల్లలకు నీటివసతి కల్గించుటకు వూనుకున్నారు; ఇట్లనే కుర్చీలు, సైన్సు పరికరాలు, మ్యాపులు, విద్యుద్దీపాలనుకూడా సహృదయుల సహకారంతో బేకూర్చారు. స్కూలు స్టేజి, రీడింగురూము నిర్మాణానికి హెడ్మాస్టరుగారు దాతలను వెతుకుతున్నారు. ఇన్నిటికి దొరికిన దాతలు, అరెంటికి మాత్రం దొరక్కుండాపోతారా? విష్ యూ గుడ్ లక్, హెడ్మాస్టరుగారూ!

—ఒ. వి.

తోకచుక్క

కావలి తాలూకా ఆదిమూర్తి పురంలో 27 తేది వేకువ 4-5 గంటలమధ్య తూర్పుదిశగా, కొంత ఆగ్నేయంలో వదిగజాల తోకతో కూడిన చుక్క కనిపించిందని, ఇది చెడుపుకు సంకేతంగా ప్రజలు భయపడుతున్నారని బి. వి రమణయ్య వ్రాస్తున్నాడు.

ఈతోకచుక్క మనదేశంలోనే కాదు, ప్రపంచమంతటా కనువిస్తున్నది. తోకచుక్క అనర్థానికి చిహ్నమనేది పాతనమ్మకం. శాస్త్రీయంగా ఎంతో అభివృద్ధి సాధింపబడిన ఈ నవీనకాలంలో అద్భుతదృశ్యం చూడదగినంతో కూడినదిగా పరిగణిస్తున్నారు.

నాయుడుగారి పర్యటన

''స్వాగతము మంత్రిపుంగవ
స్వాగతమో బెంచురామ సౌజన్యనిధీ
స్వాగతము రైతునాయక
స్వాగతమో సాధుశీల శాంతస్వభావా''

అంటూ, మంత్రిఅనే మనిషి యింతవరకు పాదంపెట్టని తమ గ్రామానికి 22 తేది విచ్చేసిన మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారికి, కనిగిరి తాలూకా కోడిగుంపల ప్రజలు స్వాగతం పలికారు-

''స్వార్థబుద్ధిలేదు సాధింపులెరుగవు
చెప్పినట్టిమాట తప్పవెవుడు
అడపోవు 'ఓట్ల' కాశించిపొంకులు
మంచితనమునిన్ను మంత్రిజేసె''

అని సంస్తుతించారు.

30 జతల ఎడ్లు గట్టిన వుత్సవం, బాణాసంచాలతో అరమైలుదూరం నేత్రపర్వంగా సాగింది. మధ్యాహ్నం భోజనానికి తూమాటివారిపాళెం రావలసిన నాయుడుగారు, రాత్రి విందుకు చేరుకోగలిగారు. ఇంత ఆలస్యమైనా వచ్చిన జనం పోలేదు. వారి వుపన్యాసాన్ని సావధానంగా విన్నారు. నభకు శ్రీ గరికపాటి సీతారామయ్య అధ్యక్షత వహించగా; విప్పగుంట వీరాంజనేయులు, రావిపాటి మహానంద, రాజేంద్రరావుగారలు మాట్లాడారు. నాయుడుగారి పూలమాలను శ్రీ కందుల వెంకటస్వామిగారు తీసుకొని రక్షణనిధికి అర్ధనూటపదహార్లు సమర్పించారు.

—ఒ. వి.

ఈ వారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

ఎట్లనోనిల్చుకుంటున్నది ఇండోనీషియాలో మన దౌత్యకార్యాలయంపై అఘాయిత్యాలు జరిగినప్పుడు సుకర్ణో ప్రభుత్వం అల్లర్లు జరిగాయని వొప్పుకొని పరిహారం యిస్తానన్నది. ఆ నీతిని పాకిస్తాను పాటిస్తేసరి. లేకపోతే భారత - పాక్‌లమధ్య యీ 'దౌత్య పితూరీ' యిట్లనేవుండిపోగలదు.

ఇండో-పాక్ సరిహద్దులో సాయుధ సైనికుల వుపసంహరణను సరిగా జరిపించేందుకు ఐ. రా. స. సెక్రటరీ జనరల్ ఉథాంట్ మరో కొత్త బ్రెజిలియన్ మేజర్-జనరల్ సెస్నో సెర్మాన్టోను నియమించాలని ప్రయత్నిస్తున్నాడు.

ఇండియా-పాక్‌లమధ్య సమితి సైనిక పరిశీలక బృందం ప్రధానాధికారిగా జనరల్ నిమ్మో వున్నాడు; ఇదిగాక యూనిపామ్ అని కెనడా మేజర్ మాక్డొనాల్డ్ అనే ఆయనకూడా నియమింపబడినాడు. మళ్ళీ ఈ బ్రెజిలియను మేజర్ జనరల్ ఎందుకు? కాల్పుల విరమణను పాకిస్తానుచేత ముందు వొప్పించాలగాని యింత మంది చేసేదేముంది? పాకిస్తాను ఈ బ్రెజిలియను నియామకానికి వొప్పుకున్నదిగాని ఇండియా తిరస్కరించినట్లున్నది. ఏమిటో మొత్తానికి పరిస్థితి గందరగోళంగావుంది థాంట్ గందరగోళంలో పడిపోయాడు.

పారిశ్రామిక, వాణిజ్య ప్రముఖుడు, స్వతంత్రపార్టీ స్వేచ్ఛావ్యాపార సిద్ధాంత ముఖ్యుడు అయిన శ్రీ ఎ. డి. ష్రాఫ్ బొంబయిలో హృద్రోగంవల్ల మరణించారు.

హైదరాబాదులేఖ

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఈ నెల 29 వ తేదీనుంచి వెళ్తున్నారు. ఏమవుతుందో చూడాలి.

ఒకవైపు అధికోత్పత్తికిలా ఆటంకాలు ఏర్పడుతుండే... ఈ సంవత్సరం రాయలసీమ జిల్లాల్లో, తెలంగాణా జిల్లాల్లో వర్షాలులేక పంటలు వరి, జొన్నకూడా, దాదాపు పూర్తిగా దెబ్బతినున్నాయి. ఖమ్మం, నల్లగొండ, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో పచ్చేపేదు కరువుతప్పదని ప్రజలు భయపడుతున్నారు.

ఇలాంటి పరిస్థితిలో ఆహార దిగుమతులను పూర్తిగా నిలిపివేయడమే తటస్థిస్తే, ఏమవుతుందో చెప్పలేము. అయితే దేశ గౌరవ ప్రతిష్ఠలకోసం అవసరమైతే దిగుమతులను పూర్తిగా నిలిపివేసి వున్నదానితో సర్దుకొనక తప్పదు. అయితే అలాంటి పరిస్థితిలో ప్రజలందరూ అన్ని ప్రాంతాల్లో ఎలాంటి తారతమ్యం లేకుండా ఈకష్టాన్ని పంచుకోవాలి.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

ప్రాసికృూషనుకు శ్రీ సి. శ్రీనివాసులు; వివిధ ముద్దయిలకు శ్రీయుతులు ఎస్. రంగనాథం, వి. అంకిరెడ్డి, సి. వి. నరసింహం, గోపాలాచార్యులు, సి. వరాంబళరావు వాదించారు.

. . .

శ్రీమతి దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ స్త్రీల కళాశాల ప్రథమప్రిన్సిపాల్ శ్రీమతి పి. రత్నావతి గుంటూరు కాలేజికి మార్చబడి, ఆమెస్థానంలో శ్రీమతి కె. వి. శివగామి నియమింపబడినారు. క్రొత్త ప్రిన్సిపాల్ ఇంకా చార్జి తీసుకొనలేదు.

మొదటిసంవత్సరమే నత్ఫలితాలు సంపాదించి కాలేజికి మంచిపేరు తెచ్చిన సమర్థురాలు, వుత్తమురాలు శ్రీమతి రత్నావతి.

. . .

నెల్లూరు దండువారివీధిలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఆలయ జీర్ణోద్ధరణగావింపబడి- నవంబరు 5 తేది అంకురార్పణ, 6 తేది తిరుమంజనం, 7 తేది వుదయం విమానకలశ సంప్రోక్షణ, అన్నదానం జరుగనున్నదని, భక్తులెల్లరు విచ్చేయవలసిందని శ్రీ ఎనుగుల శ్రీహరినాయుడుగారు తెల్పుతున్నారు. శ్రీ నాయుడు ప్రశస్తులు ఆలయపునరుద్ధరణకు శ్రీవకృషి జరిపారు.

. . .

స్వాతికార్తె వరుపుతీసింది. ఈసంవత్సరం ప్రకృతి దయతప్పినట్లేవుంది. 28 తేది నీటిమట్టం —

నెల్లూరు ఆనకట్టక్రింద	3.1 అ
సంగం ఆనకట్టపైన	10 అ.
కలిగిరి రిజర్వాయరు	15.1 అ.
సర్వేపల్లి	5.2 అ
నెల్లూరు చెరువు	12.8 అ.

జావర్‌సాహెబు కాల్వలో 193 క్యూసెక్కుల నీరు పారుతున్నవి.

ప్రకటన

* * *

ఇందువల్ల యావన్మందికి తెలియజేయుడ మేమనగా:- నెల్లూరుజిల్లా, వెంకటగిరి తాలూకా, వెంకటగిరి బ్రాహ్మణవీధిగ్రామ కాపురస్థుడు కలువూరు సుబ్రహ్మణ్యం నాకు బాకీవుండి యెగవేయవలెననే దురుద్దేశ్యముతో తనకు ఆత్మకూరు తాలూకా, అమ్మవారిపాళెం గ్రామములో వుండు యిల్లును ఇతరులకు నామకార్థముగా అమ్మివేయవలెననే దురుద్దేశ్యముతో వుంటూ వున్నట్లు తెలియుచున్నది. గమకి సదరు ఆస్తిని ఎవరుగాని ఏలాటి అగ్రిమెంట్లుగాని, అడుమానములుగాని, విక్రయములుగాని చేసుకొనకూడదు. అట్లు చేసినను నాకు బద్ధగించదు.

మొక్కపాటి వెంకటప్పనాయుడు,
అంబలపూడి గ్రామం,
సూళ్లూరుతాలూకా—నెల్లూరుజిల్లా.

కుష్టు-బొల్లి

సర్వమేహపాడలకు దివ్యౌషధము.

రెడ్డి అండ్ కో., (Regd)

H O

గోపాలపురం - తూ. గో. జిల్లా.

బ్రాంచి:

ట్రంకురోడ్డు—నెల్లూరు.

వేలుమొదలియార్ వర్కుషాపు ప్రక్కన

నెల్లూరు మునిసిపాలిటీవారి

ప్రకటన

నెల్లూరు స్టోనుహవునుపేటలో అత్మ కూరు బస్టాండుకు ఎదురుగా నెల్లూరు మునిసిపాలిటీవారిచే నూతనముగా కట్ట బడిన షాపురూములను 20-11-65 తేది నుండి 31-3-68 తేదివరకు అద్దెకు తీసు కొను హక్కును నెల్లూరు మున్సిపల్ ఆఫీసు వద్ద 10-11-65 తేది బుధవారం ఉదయము 10 గంటలనుండి మునిసిపల్ సెక్రెటరీ మరియు స్పెషల్ ఆఫీసరువారిచే బహిరంగముగా యూలము వేయబడును. సదరు యూలము షరతులు - గుత్త నిబం ధనలు వగైరా వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొన వచ్చును.

జి. నరసింహస్వామి,

సెక్రెటరీ మరియు స్పెషల్ ఆఫీసరు.

కావలి డి॥ ము॥ కోర్టులో

E.P. 197 of 65. Ses. 387 of 63.

ఆలపల రామకోటయ్య —వాది.

(1) శేటగంటి సుబ్బయ్య వగైరాలు —ప్రతివాదు.

ఈ క్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాద్దుతాలూకు స్థిరాస్తిని వాది యూలముకు కోరినందున సదరు యూలము 29-11-1965 తేదిన పగలు 10 గంటలు మొదలుకొని పై కోర్టువద్ద బహిరంగ ముగా జరుపబడును.

షెడ్యూలు:- కావలి తాలూకా, కావలి స. రి. శో చేరిన రాజవారి చింతలపాలెం గ్రామంలోని ప్రతివాద్దుతాలూకు స్థిరాస్తి:- నెం. 8 రు పట్టకుమ్మరి యినాం పట్టా సర్వే నెం. 105/1 రు మాగాణి యం 0-86 ట్లు, శిస్తు రూ. 14-43 లు భూమికి హద్దులు:- [తూ] కాల్వ [ద] మార్నేని శ్రీరాములు, మురారి వెంకయ్య వగైరాల భూమి [ప] గట్టుపల్లికి పొయ్యేబాట పోరంబోకు [వు] పంటకాల్వ. ఈహద్దులలోని యం 0-86 ట్లు. సర్కారుపాట రూ. 800/- లు.

—వి. రామక్రిష్ణరాజా—అడ్వకేటు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. No. 139 of 1965.

కామిశెట్టి చిన్నశేషయ్యశెట్టి —వాది.

వాజం వెంకటరావు —ప్రతివాది.

పై నెంబరున వాది ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకుగాను మీ మీద దావాచేసి యున్నందుకు మీకు నోటీసు నిమిత్తము 20-11-1965 తేదికి వాయిదా వేసియు న్నారు. గాన సదరు వాయిదాతేది పగలు 10½ గంటలకు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొననియెడల మీ పరో క్షమందు తీర్మానించబడునని తెలియ జేయడ మయినది.

—వై. రామారావు-వాదిఅడ్వకేటు.

పసిరికలు -

- కామెర్లు

భయపడపనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు.

రంగనాయకులపేట—నెల్లూరు

శివాజీ పద్యాలు

జాతీయ రక్షణనిధి

ఆగిపోయె యుద్ధమన్నమాటేగాని
కాలుమోపి జమ్మూ కాశీమీర్లో
తిరిగి పాక్ బలాలు తిష్టవెయ్యసాగాయి
సాహసంతొ కొంత సన్నాహంతొ.

ఎక్కడోలినాడు కక్కుర్తిబడ్డాడు
చీని ఎఱ్ఱపడుపు చెవనలయ్యి
మారణాయుధాలు మరఫిరంగులుయిచ్చి
పైకిదోలినాడు పాకిస్తాన్ని.

శత్రుస్థావరముల సాదించి శోధించి
పగర ముట్టడించి పొగరడంచి
మమ్ము దాళి దులిపి కొమ్మిర్చి పోరాడు
చుంటె మన యులాక దండు అచట.

పోరుసైనికులకు ప్రోత్సాహమివ్వాలె
నీవు నేనుపొయ్యి నిలబడాలె
నాల్క దవ్వరిస్తు వాయనా జూర్చోకు
ధనము మూటగట్టి దాచుకోకు.

ఆస్తిపాస్తిపోతె ఆర్జించుకోవచ్చు
ఊడిగిపోతె కండలుబలవచ్చు
పూజ్యమైన స్వీయరాజ్యమ్ముగోల్పోతె
బ్రదుకులేదు తిరిగి బడయరాదు.

పాకివాడువస్తె నీకు రాజ్యములేదు
చీనివాడువస్తె స్వేచ్ఛలేదు
ఆలోచించుబోని అడుగు ముందుకువెయ్యి
రక్షణనిధికి నీ విరాళమియ్యి

రక్తమిచ్చేటల్ల రాబల్ల మీరు నం
గ్రామమునకు దండ్లొ తామువచ్చి
చేరబల్ల కాన్త చెయ్యిజాస్తేదాలు
పెట్టిపుట్టినోళ్ళు పెద్దవాళ్ళు.

కోవూరు బాయిస్ హైస్కూలు

పిల్లలందు కొంత పెరిగింది నైతిక
స్థాయి, యెక్కువైంది చదువు సాము
కొత్తరూపుదాల్చె కోవూరుహైస్కూలు
రామయ్య హస్తలాఘవమ్ము.

సావకాశముంటె చదవొచ్చు వ్రాయొచ్చు
పొందవచ్చు డిగ్రి పోరుకాడి
చాల ముఖ్యమైంది సౌకర్యసంపత్తి
బాలబాలికలకు బడులయందు.

కోవూరు సర్వేటు

సమితిబ్లాకు రచ్చ సర్వేటుదెచ్చింది
బళ్లబళ్ల రైతుబాధదీర్చె
కోరినంతపంట కోవూర్లొ యియ్యేడు
దండిదండి వడ్లు దంచుకోర.

నీకు భూమిబ్బట? నీదేమిటొయ్యింది
పండితేమి చేలు యెండితేమి?
రైతు వచ్చుగుంటె రాజ్యం సుభిక్షంర
అతడు మూలబడితె ఆశలేదు.

పట్టం తానుపిళ్ళె

వేలకొలదిప్రజలు వియ్యారుకాలేక
గ్రౌండ్లొ సకముకాల గ్రమ్ముకొనిరి
పట్టం తానుపిళ్ళె ప్రభువు గవర్నరుగారి
కొరకు ముందుప్రక్క కుర్చినాడి.

ఆ దినాల్లొ మునుపు ఆదిరినచ్చేవాళ్ళు
ప్రజలు గౌనరంటె పారుబయము
పైన ప్రక్కవచ్చి పడతారు యీనాడు
లెక్కజేయరు నాగరికము ముదిరె.

కంటికింపుగూర్చె కస్తూరిదేవి వి
ద్యాలయమ్ము పిల్లలంగునంగు
చిన్నబిడ్డలెంతొ పన్నెజేకూర్చారు
నాకుగూడ కొంత నచ్చినవై.

అలవిగానికార్యమంటూ యేమిలేదు
తనకు, జగగామి తాను మన్న
స్వామిదాను సర్వసైన్యాధిపతి డీవొ
ఆ ప్రదర్శనానికొచ్చు మెయిను.

మాటేం... మాటేం...

వీరభద్రమ్మూర్తి

(3 వ పేజీ కొనసా)

రష్యాకు ఆదర్శవాదం ముఖ్యం+పవర్ పాలిటిక్స్ కూడా వున్నది.

ఈ తేడాలు అయారాజ్యాల నడవడిలో మనకు కన్పిస్తూనేవుంటవి.

రష్యా మనకే సహాయం చేసినా తన దృష్టిలో ప్రగతిశీలమైన శక్తులకు బలం వచ్చేట్లు చేస్తుంది. చైనాకు లోగడ చేసి నట్లు, తూర్పుయూరప్‌కు ప్రస్తుతం చేస్తూ వున్నట్లూ రష్యా మనకు చేయదు; చేస్తుం దని అపేక్షించడం భ్రాంతి. ఎందుకంటే మనం రష్యా ఆదర్శవాదాన్ని అంగీకరించ లేదు. మన స్వతంత్రధోరణిలో మనం సోషలిజాన్ని తేవాలనుకున్నా...దానిని సవాల్ చేసే 'స్వతంత్రపార్టీ' వంటి శక్తులు దేశంలో బలపడుతూవుండగా, రష్యా కండ్లుమూసుకుని, మనలను సంపూర్ణంగా శక్తివంతులుగా చేస్తుందా? ఎందుకు చేయవలెను? ఎవరికోసం ఈతాపత్రయం?

అంతేగాక, రష్యా-అమెరికాలకు ఇక మీద వైరుధ్యం తగ్గుతుందిగాని పెరగదు. ఉభయులు తామెన్నడూ కలలోనైనా ఊహించనితీరుగా సహజీవనం చేయవలసి రావచ్చును. పరిస్థితుల ఒత్తిడివలన ఓడలు బండ్లు, బండ్లు ఓడలు కాగలవు.

ఇంకా వినండి. మనకూ చైనాకు పెద్ద సంఘర్షణవస్తే రష్యా మనవైపున వచ్చి పోరాడుతుందా? పోరాడకుంటే నీ స్నేహా నికి విలువ? అందువలన; మనం చైనాను ఢీకొనవలసివచ్చినపుడు రష్యామీద ఆధార పడి మన రక్షణవిధానాన్ని దిద్దుకోవడం మహా ప్రమాదకరం. ఎందుకంటే, నిర్వి రామంగా చైనా రష్యాను తిడుతున్నా, రష్యా ఇంకా చైనాను దారికి రమ్మని బ్రతిమలాడుతున్నది. రష్యాపాలకులకు యింతటి సహనం ఎవరు నేర్పినారు? రష్యా అంతరంగిక రాజకీయాలలో దీని మర్మం దాగివుండవచ్చును.

క్రుశ్చేవునుదించి రష్యా క. పార్టీ కోసి గిన్ పైకి తీసినపుడు చైనా కనుకూలంగా రష్యా వెన్వెంటనే తిరిగిపోతుందా? అని ఎర్రబీలోకమే భయపడింది. అంతపని జరగలేదు-చైనా సాయపడింది! పాకిస్తాన్-ఇండోనీషియాల రంగాలలో, వీత్‌నాంలో తనకు గలిగిన పరాభవాన్ని గుర్తించి ఎర్రచైనా గబక్కున ఒకనాడు పాలకు లను మార్చివేసి మాస్కోకు దండమిడి తేనో? ఇది కేవలం అసంభవమని ఎవ రనగలరు?

కృష్ణమీనన్, కీ. శే నెహ్రూలను నమ్మించి ద్రోహంచేసి, పైకిదూకిన, ఎర్ర చైనా క్రిందిగి, పైత్యాపకోపం అంతమై 'మాస్కో! దాసోహం' అంటే ఆశ్చర్యపడ వలసినదేమున్నది?

అతిరహస్యంగా నడిచే పార్టీ రాజ కీయాలు నడిపే రాజాలవైఖరి ఏనాడెట్లుం డునో ఎవరికెరుక?

ఇక రష్యా-తూర్పుయూరప్ సంబంధా లంటారా? అవన్నీ రష్యాను కేవలం అనుసరించివుండవేమో? రుమేనియా పాశ్చాత్యులతో, చైనావారితో, రష్యా వారితో సమానంగా సంబంధాలు పెంచు కుంటున్నది. పోలండ్ ఏనాడైనా పాశ్చాత్య సీమలలో కలిసిపోయేదే-జర్మనీతో సరి హద్దు తగాదాలున్నవి గనక అట్టి పరి ణామం యింతవరకు సంభవించలేదు. 'ఇనుపతెర'ను తొలగించుకున్న హంగరీ భవిష్యత్తునుగూర్చి గట్టిగా జోస్యం ఎవరూ చెప్పలేరు. ఈ రాజ్యాలన్నీ మార్పును కోరుతున్నవి.

లాటిన్ అమెరికా సీమలలో ఎర్రబీ ఉద్యమాలకు కావలసినంత మసాలా దొరుకుతుంది. అట్లే తూర్పుయూరప్ ఎర్రబీ సీమలకు మార్పుకావలెనంటే పాశ్చాత్యులస్వేచ్ఛను తాము అనుభవించ వలెననేకోర్కె కలగడం సహజం.

రష్యా, తూర్పుయూరప్ అని కలిపి ఎక్కువకాలం చదువుకోగలమో లేమో అనే పరిస్థితిలో, ఆ రెంటినికల్పి ఒకటిని భావించి మన నీతిని దిద్దుకోవడం పొర బాటవుతుంది.

ఇక రష్యా-పాకిస్తాన్ల సంగతి విచా రిందాం. మేమీ కీర్తికలో ఎన్నోసార్లు సూచించినాము-మనదేశ ద. వీత్‌నాంలో అమెరికా 'దాడి'ని ఖండింపజేసినవారు కచ్‌లోగానీ, కాశ్మీర్‌లోగానీ పాక్ దురా గతాన్ని ఖండించలేదు. పాకిస్తానుతోకూడా సంబంధాలను వృద్ధిచేసుకుంటూ మనతో స్నేహాన్ని దృఢపరచుకోవాలని రష్యా క. పార్టీ తీర్మాన రూపేణా వల్కింది.

కాశ్మీర్ మనది-అని రష్యా అంగీక రించింది. మనకూ పాకిస్తాన్కూ జరిగిన సంఘర్షణ సమయంలో ఆదివరకు అను కున్నట్లుగా అన్నిసప్లయిలను రష్యా అంద జేసింది. ఇప్పటికీ మనకు కీలకపరిశ్రమ లకూ, మిగ్గుల తయారీకి, ఇంకా అనేక విధాల సాయానికీ, జలాంతర్గాములను పంపడానికి రష్యా సిద్ధపడింది.

ఇందుకు మనం కృతజ్ఞులం. కాని, చైనాకూ మనకూ సంఘర్షణరాదు-పాక్ ద్వారా పాశ్చాత్యులకూ మనకే సంఘర్షణ వస్తుంది-అనే ప్రాతిపదికపై ఈ సాయం మనకులభిస్తున్నది. ఇది సహజం. ఇందుకు మనం రష్యాను ఆక్షేపించరాదు.

మనం యాచకులం. వారు దాతలు. సంతుష్టాంతరంగుడై దాత దానంచేస్తాడు. ఇందులో తప్పేముంది?

ఇక నాజర్ సంగతి. ఇటీవల 'ఈపీడ వదలించుకుందాం' అని చైనా కొందరు హంతకులను ప్రేరేపించినట్లు వదంతి. అది నిజమైతే, నాజర్ తాటస్థ్యపు మొగ్గు మనవైపుకే పడవచ్చును. ఆయన స్నేహం మనకు అమూల్యం. ఐతే ఆయన కూడా అమెరికాతో, ఫ్రాన్సుతో, బ్రిటన్‌తో విరోధం మానుకుని మైత్రితో వుండదలచు కున్నట్లు వింటున్నాం.

ఇక టిటో విషయం. ఈయన మొదటి నుంచీ మనకు హితుడు. మన రాష్ట్ర పతి తన సీమకు వచ్చినపుడు మనసంగతి అర్థమైనట్లు తెల్పినాడుగాని అంతకుముందె న్నడూ పాక్ దురాగతాన్ని ఖండించలేదు. చైనా మనమీదకు దూకినా, ఈయన మరలి పోడు. ఈయనమీద మనం ఆధారపడి వుండవచ్చును.

ఇటువంటి పరిస్థితులలో మన స్వయం శక్తిని వృద్ధిచేసుకోడానికి జరిగే ప్రయ త్నంలో, లేనిపోని భ్రాంతి కూడదని మా అభిప్రాయం.

కృష్ణమీనన్ను మరింత జాతీయం చేసు కుని, ఆయనను సద్వినియోగం చేసుకో వడం మన కర్తవ్యంగాని ఆయన మరొక భ్రాంతిలో పడి 'కానని వాని నూతగాని కాననివాడు......' మోస్తరుగా మనం పోరాదు. కృష్ణమీనన్ తయారుచేయించిన Gnat (నాట్) విమానాలు మనకిటీవలి యుద్ధంలో ఎంత ఉపకరించిందీ మనమెరు గుదుము. దూరదృష్టిలేని చైనా నీతివలన ఆయన ఎంత అపకారం జేసిందీ మన మెరుగుదుము. కావున ఆయనను మరింత జాతీయం (దృక్పథంలో) చేయగల్గితే ధన్యులం.

రష్యా మనకీ తరుణంలో, ఆపదలో, చేసిన మహోపకారాన్ని మనం ఎన్నటికీ మరువము, మరువము, మరువము; కాని లేనిపోని భ్రాంతిలో భవిష్యత్తుకై పడము, పడము, పడము. ఇదీ మనకు మంచినీతి.

* * *

ఇంకొకమాట. స్నేహం అనేది లాంఛనప్రాయంగా రాజ్యాలవాడేమాట. నిజమైనది హితం లేక విరోధం. ప్రపంచ రాజకీయాలలో మనం ఆలోచించవలసింది తాత్కాలికంగా మనకు హితులెవరు? విరోధులెవరు? అంతే.

అంతకంటె ఎక్కువ అపేక్షించేవాడు అవివేకి. మనం జాగరూకులమై వుండ వలెనుగాని అవివేకులమై సంచరించరాదు. చరిత్ర అవివేకులను మన్నిస్తుందా? జాగరూకులను కాపాడుతుంది.

దార్శనిక పరిశీలనచేసి, ఇన్ని అను భవాలను పొందినమీదటకూడా మనం పాఠాలనేర్చుకోలేకపోతే ఏంప్రయోజనం?

* * *

ఒకమాట మరచినాము. రష్యామనకు చేసినసాయంగాక ఇటీవల కొంతకాలంగా మనకు తూర్పుయూరప్‌సీమలవల్ల ఒక గొప్ప సౌకర్యం లభించింది. పశ్చిమ యూరప్ ఉమ్మడిబజారువలన మన ముడి సరకుల ధరలకు దెబ్బతగిలే సమయంలో మనతో ఈ తూర్పుయూరప్ (ఎర్రబీ) సీమలు వ్యాపారాన్ని విస్తరింపజేసి మన ముడిసరకులనేగాక మనవద్ద తయారైన వస్తువులనుకూడా పొందినవి. Trade, not aid-అనగా దానంగాయిచ్చినసాయం కంటె వ్యాపారం వృద్ధిపొందితే ఎక్కువ లాభసాటి అనేది వృద్ధికివచ్చేరాజ్యాల కొత్త ధోరణి అందువలన తూ. యూరప్ సీమ లతో మన వ్యాపార విస్తరణ ప్రోత్సహించ దగినది. పరమటిసీమలకంటె ఈ సీమ లతో వ్యాపారసరళి శ్రేష్ఠతరమనికూడా వాణిజ్యవర్గాల అభిప్రాయం. అందువలన అడ్డులేకుండా ఈ వ్యాపారాన్ని కొనసాగిం చడం మనకు లాభదాయకం.

* * *

అదంతా రైటిస్టుల వెంబడి వెళ్ళేవారి గాథ. లెఫ్టిస్టు కమ్యూనిస్టులు?ఆయోమయా వస్థలో పడిపోయినారు. వీరి ధోరణిమహా విచిత్రంగా వున్నదనీ, ఎవరితో మనకు సంకులసమరం వున్నదో వారితో సమా దాన పడవలసిందనే వీరి హితోక్తి విపరీ తంగా వున్నదనీ, వీరు దారికిరాకుంటే, ఈ దేశం వదలి వెళ్ళవచ్చుననీ సామ్యశ్రీ అయిన మన ప్రధాని చెప్పవలసివచ్చింది.

వీరి నాయకుడు నంబూద్రిపాదం సభలో ప్రేక్షకులు వీరిని ద్రోహులని పల్కితే, ఆ గడబిడచేసినవారిని పట్టి బంధించి రక్షకభటులు సభను కాపాడి నారు. నాయకుడికి ప్రాణహాని రాకుండా రక్షించేయత్నంకూడా జరుగుతున్నది.

ఇంతజరిగినా తృప్తినొందక నంబూద్రి పాదం 'నా అభిప్రాయాలిష్టమైతే చెప్పండి లేకుంటే నన్ను బంధించండి, కావలెనంటే' అని కేరళ గవర్నరుకు తెలియజేసినాడు. ఆ గవర్నరు (పాత రాజకీయవేత్త) 'నీ సవాలుకు జవాబు లేకపోలేదు. కాని ముందుగా దానిని నీకు తెలియపరచవల సిన అవసరంలేదు.'

ఆ జవాబుకై ప్రజలు వేచివున్నారు.

పంచాంగం

వర్షం

నవంబరు 6 తేది మొదలు 23 తేది లోగా బలియమైన వర్షయోగమున్నది.

విశాఖ కార్తె

నవంబరు 6 తేది పగలు 3-16 గం టలకు విశాఖకార్తె మీనరాశిలో ప్రవేశం.

వాయుసహిత అల్పవృష్టి

అక్టోబరు 30 తేది మొదలు నవంబరు 5 తేదివరకు గాలివాన స్వల్పసూచన.

అక్టోబరు తిథులు

30 శని	షష్ఠి	రా.	9-15 గం.వ
31 ఆది	సప్తమి	రా.	10-48 గం.వ

నవంబరు తిథులు

1 సోమ	అష్టమి	రా.	1-03 గం.వ
2 మంగళ	నవమి	రా.	3-13 గం.వ
3 బుధ	దశమి	తె.	5-17 గం.వ
4 గురు	ఏకాదశి	పూర్తి.	
5 శుక్ర	ఏకాదశి	ఉ.	7.25 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.



★ ★ ★ కొలసు బ్రహ్మానందరావు ★ ★ ★

వంచచిత్రాలు నిర్మించిన ఏకైక సంస్థ —మాడర్న థియేటర్స్ గర్వించదగిన ఆదర్శ నిర్మాత -శ్రీ ఆర్. సుందరం

శ్రీ ఆర్. సుందరం, మాడర్న్ థియేటర్ - యాజమాన్యంక్రింద కొత్తగా నెం. 102-వ చిత్రం తెలుగులో నిర్మిస్తున్నారు. ఇది తమిళంలో విజయవంతంగా నడిచిన ''పల్లవనుక్కు వల్లవన్''కు తెలుగువెర్షన్. సెప్టెంబరు 2-వతేదివారు వారి స్టూడియోలో ''పేలం'' పాటులో ఆరంభించారు. మాడర్న్థియేటర్స్ పరువులో వున్నా హిందూదేశపు చలనచిత్ర చరిత్రలో ఒకే వ్యాపారసంస్థ వంద చిత్రాలు నిర్మించిన చిత్రికనంస్థ. అంతే కాదు, అన్నిచిత్రాలు ఒక భాషలోనేకాక హిందీ, తమిళం, తెలుగు, కన్నడం, మళయాళం, సింగళ, ఇంగ్లీషు భాషల్లో దేశానికి అందించారు. ఈ సంస్థ జాతీయ ఐక్యతా దృక్పథం ఒక్కటేకాకుండా, అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించే ఆశయం, అభిరుచిగలిగి చిత్రపరిశ్రమాభివృద్ధికి తమ స్టూడియో అభివృద్ధి చేయగలిగింది.

దక్షిణభారతంలోనే మాడర్న్థియేటర్ పూర్తిరంగులచిత్రాన్ని నిర్మించడంలో మొదటిసంస్థ. అంతేకాదు మళయాళంలో కూడా రంగులచిత్రం, ష్టార్ అండ్ వైట్ నిర్మించినకీర్తి దిరికేదక్కింది. ఈ సంస్థ ఆరంభం శ్రీ బి. ఆర్. సుందరం విదేశాల నుండి తిరిగివచ్చినవెంటనే కొన్నేళ్ళక్రితం సంస్థగా రూపొందింది, ఆయన సామర్థ్యం క్రింద ఈనాటి వైభవం సంపాదించుకొని చక్కనిసంస్థగా నిలిచివుంది. అకాల మృత్యువాతపడ్డ శ్రీ బి. ఆర్. సుందరం గారి తదుపరి, వంస్థనూ, స్టూడియో ను తండ్రిగారి కీర్తివతాకాన్ని రెపరెపలాడించాలని, ఆ సంస్థను తండ్రిగారి ఆదర్శాల బాటనే సాగించాలని కోరికగల దీపు పరుడు శ్రీ ఆర్. సుందరం తన చర్యా వేక్షణలోకి తీసుకొని నిర్వహిస్తున్నారు.


ఇరవైపైడు సంవత్సరాల యువకుడైన శ్రీ ఆర్. సుందరం మొదటినుంచీ వున్న వ్యాపారపద్ధతులలో ఏమార్పూ లేకుండా సాతనవంథాలో అందరితోనవ్వుతూ పూల తోటలాగా శోభాయమానంగా సంస్థను నిర్వహిస్తున్నారు. నిజంగా ఇంతో విషయ మేమిటంటే శ్రీ సుందరం తను ఒకవ్యక్తినే నన్నభావంతో అంటూ, పనివాళ్ళందరిని ఎక్కువతక్కువ భేదంలేకుండా సమ భావంగా చూస్తూవుంటారు. ఇది చూస్తే అయన యింత వుత్సాహవంతుడో తెలుస్తుంది. ఎక్కడో బ్యాటరీ లాగటం, బైట్లు స్విచ్‌లు వేయడం స్టూడియోలో పిడోఒకటి పనివాళ్ళందర్నీ వుత్సాహపరుస్తూ వ్యక్తి ఒకటి పరికిలిస్తుంటారు. ఇదంతా అయ నలో వున్న సమభావాన్ని తీర్చిదిద్దే క్రియగా సృష్టమవుతుంది. అయినా పీటిష యంలో ఎలావుండాలో? ఎక్కడ కఠినంగా వ్యవహరించాలో, ఎక్కడ ఎలా సౌమ్యంగా కలిసిపోవాలో అలానే వ్యక్తినమస్కు నరించే విధంగా మాటాచేతా వున్నాయ్. మంచి కార్యదక్షుడు, వంక్యోయాలటీని, పనిలో వకర్షక తీసుకునే సమర్థుడు, మంచి వుదారుడుకూడాను. వీటివయమైనా ఎదిటివారిమంచి నేర్చుకోవడానికి సిద్ధంగా వుంటూంటాడు. విజ్ఞానార్జన అనేదానికి వీసాడూ, ఎక్కడికి అంతులేదు. వ్యక్తిదీనూ నూతనంగా వుండేలాంటిదాన్నే ఎన్నుకుం టాడు. తనకు తెలినంతవరకూ తారా పథంలో వున్న నటీనటులను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. వారిని కాదనలిలుం డడమూ అంటాడు. వీది ఎలావున్నా కొత్త వారిని పరిచయం చేయడానికి అయన అంజిష్టం మాత్రం చూపేవ్యక్తికాదు. తారా పథాన్ని అందుకున్న నటీనటులతో కొత్త వాళ్ళు కలిసి పనిచేయడంవల్ల వాళ్ళూ పైకిరాగలరు అనేభావాన్ని వ్యక్తీకరిస్తారు.

శ్రీ ఆర్. సుందరం మద్రాసు యూని వర్సిటీ ఇంజనీరింగ్ పట్టభద్రుడు. మంచి క్రికెట్ ఆటగాడు. కాలేజీలో క్యాప్టెన్‌గా వుండి మంచిపేరూ, ప్రశంసలుతెచ్చుకున్న వ్యక్తి. అయిన స్పోర్ట్స్‌మ్యాన్ కావడమే కాకుండా ప్రవృత్తిలోనూ చలాకీతనం, వుత్సాహం వున్నాయి. హంటింగ్ అంటే అభిరుచి, అందుకు కావలసినవి అయనకు వున్నాయ్. ఎపైనా షికారుగా బయలు దేరితే కారు మంచి వేగంలో నడవటం నరదా.

సంగీతం అంటే మంది అభిరుచి. కర్నాటకసంగీతమన్నా, పాశ్చాత్యసంగీత మన్నా బాగాయిష్టం. తమ పిక్చర్ పాటల రంపోజింగు, రికార్డింగులకు తప్పక హాజ రవుతాడు. రికార్డ్ ప్లేయరు అయ నకు యివ్వడూ వెంటవుంచుకునే అలవాటు వుంది. బ్యాంగో, గిటార్ బాగాతెలును. సంగీతంలో అకునవని యెక్కువపాళ్ళలో వుంటుంది.

ప్రస్తుతం నిర్మిస్తున్న తెలుగు చిత్రం వారినంస్థ 102 వ చిత్రం ''వల్లవనుక్కు-వల్లవన్''తమిళానికిదుతాతధం. మాడర్న్ థియేటర్స్‌వారి యీ తెలుగు చిత్రంలో వ్యవధానపాత్ర శ్రీ ఎస్. వి రంగారావు ఇతరులు హరనాథ్, బలం, ప్రభాకర్‌రెడ్డి, బాలయ్య, సావిత్రి (గెస్ట్), కృష్ణకుమారి, రత్న తారాగణం. పిసినెట్టి-సంభాషణలు; కొనరాజు, సి. నారాయణరెడ్డి-పాటలు; వేదా-మ్యూజిక్; ఎస్.ఎస్. లాల్-కెమెరా; ఎస్. డి. లాల్ – దర్శకత్వం. మొదటి షెడ్యూలు 13 రోజులు. అరుదీళ్ళు మూట్ చేశారు. రత్న, చలంలతో పాటుకొకటి చిత్రీకరించారు. ఈచిత్రం నవయుగద్వారా అనిల్ ప్రకాష్ ఎంటర్‌ప్రైసెస్ విడుదల.

——



(3 వ పేజీ కొరవ)

అమెరికాకు మహానందం కలిగించవచ్చును. 'మూర్ఖా! చెవితే విన్నావురా!' అని లోలోన రష్యా నవ్వుకుంటున్నది కాబోలు!

కాని మనకేమిలాభము? చెరపకురా చెడెదవు అనగల సంతృప్తికాక మరేమైనా మనకు ప్రయోజనంవున్నదా?

జాగ్రత్తగా యోచించవలెను. ఉన్మాదు లైన ముస్లిములగుంపులు క. పార్టీని హత మార్చినది. ముస్లిం లీగు ఇండోనేషియా ప్రభుత్వంలో శాశ్వతపు శత్రుత్వం వలకు బడివస్తే, పాకిస్తాన్‌పట్ల అని ఎట్టివైఖరిని అవలంబించడగ వో తెలియదు. ఈ రాజ వంశీయుల పాక్‌సీమకు ఈ సమయంలో ఆ యి ల్ (చమురు) సప్లయిచేస్తున్నది. టర్కీవంటిసీమ నాటో ఆయుధాలను దొడ్డి త్రోవన పాక్‌సీమకిస్తున్నది. ఉన్మాద మనేది లేదనేవారు చేసేపనులివి. ఉన్మా దులవళం కాబోయే ఇండోనేషియా ఏం చేస్తుందో తెలియదు.

సుకర్ణనిహరం NASOKOM అనగా జాతీయ, ముస్లిం, కమ్యూనిష్టు శక్తుల కలయిక. మొదటిశక్తి యెక్కువు న్నదో తెలియదు. రెండవది పైకివచ్చి మూడవదానిని మాయంజేసినది.

మూడుశక్తులు కలిసివుండగా రక్షణ మంత్రి రష్యాతో ఒక ఒడంబడికను చేయించాడు. అగ్రరాజ్యాలతో విహితంగా వుండేవర్తతి యితనిది. ఇతడి పలుకుబడి సాగిననాళ్ళూ ఇండియాకు విరోధంగా ఇండోనేషియా ఏమిచేయలేదు. ఈయన జాతీయదృక్పథం యిప్పుడు పైకివచ్చిన ముస్లిం వున్మాదశక్తుల దాటికి దెబ్బతిని పోతే, ఏమవుతుందో తెలియదు.

• • •

రోడీసియాలో పరిస్థితి విషమించ కుండా చేయడానికి బ్రిటిష్‌ప్రభుత్వం విశ్వ ప్రయత్నంచేస్తున్నది. విషమిస్తే ఖబ్దార్! అని ధైర్యఆధిక్యారాజ్యాలసంస్థ తీర్మానిం చింది.

స్మిత్ వెలిగించబోయే రాజ్యంపై ఆర్థి కంగా బ్రిటిష్‌వారు వొత్తిడి తేగల్గితే, స్మిత్ దారికివస్తాడేమో?

లేకుంటే అంతర్యుద్ధంలో అగ్గి రగిలి, అందులో స్మితీయం బుగ్గిపైపోతుందేమో?

శ్వేతముఖులపై ద్వేషాన్ని వురిగొల్పే వారికే స్మిత్ చర్య పనికివస్తుంది.

• • •

కాంగోలో కింవో రాజ్యం ఎన్నాళ్లుం టుందో చూడవలెను. షోంబేమీద కత్తులు దూసిన 'విద్రోహులు' యిక శాంతిస్తారా?

• • •

చైనా – రష్యా సంబంధాలిప్పుడెట్లు న్నవో ఊహించవలెనేగాని వర్ణించవశరము గాదు.

వార్సా (పోలండ్) నగరంలో ఎర్రబి వారి కంట్రోల్‌లోవుండే ప్రపంచ కార్మిక సంస్థ అక్టోబరు 20 సనమావేశమై చర్చలు సాగించింది. చైనా ప్రతినిధి లీ చౌ–పింగ్ లేచి ఈవిధంగా ఆరోపించెను: 'అమెరికా యింపీరియలిజంతో కలిసిపోయింది రష్యా. కృశ్చేవ్ వంథాననుసరించే రివిజనిస్టులు ఇండియాలోని అభివృద్ధి నిరోధకులతో కలిసి పాకిస్తాన్‌లో జనాన్ని నరికించారు. దీని వలన కృశ్చేవీయుల దిగజారుడు ఎంతపెద్దదో తెలిసిపోయింది. అమెరికా ఇండియాకు ధనం, ఆయుధాలు యిచ్చింది. దానితో పోటీపడి రష్యా ఇండియాకు సాయపడింది.' ఈ కర్కశకోరమైన వాక్యాలు వినశేక, తూర్పు యూరప్ (ఎర్రబి) సీమల ప్రతినిధులు రష్యా ప్రతి నిధితోబాటు సభలోనుంది లేచివెళ్ళినారు.

ఇంతకుపూర్వం అక్టోబర్ 1-న ఏం జరిగిందో విన్నారా? చైనా ఎర్రబిరాజ్యపు 16 వ వార్షికోత్సవానికి రష్యా నాయ కులుశుభాకాంక్షలను పంపినారు. తమకూ చైనా నాయకులకుగల సంబంధాలు వృద్ధి కావలెననికూడా అందులో వారు కోరినారు. దానికి దొరికిన జవాబు: 'మీ శుభా కాంక్షలకు కృతజ్ఞతాపూర్వక వందనములు.'

అంతకుపూర్వం, ఫిబ్రవరి 13 న చైనా-రష్యా సంధియొక్క 15 వ వార్షికోత్సవ సందర్భంలో రష్యా సందేశానికి చైనా జవాబు కొంత అప్యాయంగా వుండెను: 'అమెరికా ఇంపీరియలిజంతో మీ పోరా టంలో సహకరిస్తాం. కమ్యూనిస్టుకూటమి ఐక్యతకు పాటువడదాం.'

అనగా, ఫిబ్రవరి 13 నుంచి అక్టోబరు ఒకటి వచ్చేనరికి అప్యాయత పోయింది. అక్టోబరు 20 వచ్చేనరికి ఆరోపణలు మళ్ళీ ఆరంభమైనవి.

చైనా తిడుతూవున్నా, రష్యా దాని వెంబడి ప్రాధేయపడడంలోని మర్మ మేమిటో?

• • •

చైనా బెల్జియంను తన మిలిటరీస్థావ రంగా మార్చిందనీ, బెల్జియంలో జనం చైనా పెత్తనంపై పూర్తిగా తిరగబడిపోతున్నా రనీ తెలుస్తున్నది. బి ఐ టి విషయంలో మనం కల్గించుకుంటే రష్యా కలిసివచ్చు; చైనా పక్షంగానే రష్యా వలుకుతుంది.

ఐతే మనతో రష్యాకు విరోధమా? కానేకాదు. ఇండుకుసాక్షి మన పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడు సత్యనారాయణ సిన్హా: 'ఇటీవల కొలది సంవత్సరాల కాలంలో రెండుసార్లు అగ్నిపరీక్షలు వచ్చి నవుడు రష్యా-ఇండియా స్నేహం ఎంత సుదృఢంగా నిల్చిందీ విదితమైనది. నేను అతిశయోక్తిగా యేదీ అనదలచను. ఈనాడు భారతదేశంలో మారుమూలలలోవున్న అన్ని తరగతుల ప్రజలు సోవియట్ యూనియన్‌పట్ల నిండు ప్రేమను, కృత జ్ఞతను కలిగివున్నారు. ఇది అపూర్వం.'

రష్యా వైపునుంది ఆసీమలో అన్ని ముక్కలుకూడా అపూర్వమైన ధోరణినే వ్యక్తపరచినవి: 'భారత ప్రజాప్రతినిధులకు స్వాగతము. స్వాతంత్ర్యంకోసం ధైర్యంగా పోరిన ప్రజల ప్రతినిధులకు అభినందనలు. ఆధ్యాత్మిక సంస్కృతి విశేషంగా పొందిన భారత ప్రతినిధులకు నమ్మానము.'

'ఐతే స్వాతంత్ర్య పోరాటమనగా మన పూర్వపు స్వరాజ్య సమరమా లేక ఇటీవలి స్వాతంత్ర్య పరిరక్షణకై జరిగిన సంకుల సమరమా? రెంటిసీ మననులోవుంచుకుని, రెంటికీ అన్వయమయ్యేటట్లూ, ప్రత్యేకంగా రెండవదానికి సంబంధించినట్లూ వుండవలె నని రష్యానాయకుల కోర్కె కాబోలు!

• • •

వీత్‌నాంలో యుద్ధమిక వద్దని అమె రికాలో అనేక నగరాలలో ప్రదర్శనలు జరిగినవి. ప్రజాస్వామికసీమలలో ప్రభుత్వ చర్యలను ఆక్షేపించే యిట్టి ప్రదర్శనలు నర్వసామాన్యమైనవి. చైనావంటి దేశాలలో ఈ దృశ్యం అర్థం కానేకాదు.

ఇంతకూ ఆ ప్రదర్శనల వలమేమి? అమెరికా ప్రభుత్వం ఆలోచనలో పడేదే గాని, వీత్‌నాం రంగంనుండి వచ్చే వృత్తాంతంవల్ల అటుపంటి వరిణామం జరగదేమో?

అమెరికాలో మిలిటరీ చర్యను గౌరవ పూర్వకంగా అపేసేని రాజకీయ పరిష్కారం వైపుకు పోయేటందుకు అమెరికా ప్రభుత్వం యిటీవల సిద్ధపడింది. కాని, మిలిటరీ చర్యలు సవలమయ్యేటట్లు కన్పిస్తున్నందున అమెరికా ప్రభుత్వం మళ్ళీ అభిప్రాయాన్ని మార్చుకున్నదని వినికిడి.

అందువలన పైని ప్రస్తావించిన ప్రదర్శనల ప్రభావం విశేషంగా అమెరికా ప్రభుత్వంమీద పడడం అపేక్షించదగిన విషయంగా తోచదు.

• • •

అంతర్జాతీయ రంగంలో దేశ–విదేశీ సంబంధాలలో ఆదర్శపూర్వక మైన సంమటన ఒకటి మనం సమీక్షించే వారంలో జరిగింది. దానిలోని అంశా లను గమనించండి.

1. మనం ప్రపంచమంతా పీ ట్రొస్మి టరీకోసం (వెయ్యి కిలోవాట్ల శక్తిగలది) గాలిందామో, అది యుగొస్లావియా ద్వారా లభిస్తున్నది. అంతేగాక ఒక వెయ్యి కిలోవాట్ల సెట్టుసుతూడా ఆసీమ నబ్బయిచేస్తుంది. మన ముఖ్యమైన నగ రాలకు అవి పనికివస్తవి. 2. పీడు ఓడ లను ఆసీమ కట్టించియిస్తుంది. అందులో నాలుగు భారీ సామాగ్రిని మోసేవి. మన స్వంత ఓడలెన్ని తిరిగితే అంత విదేశీమారకం మనకు మిగులుతుంది. ఓడల నిర్మాణంలో టిటోసీమ ప్రావీణ్యం సంపాదించినది. 3. దావలువచ్చే నావల నిర్మాణంలో ఆ సీమ ప్రఖ్యాతిగన్నది. మనకు అటువంటి నావలను తయారు చేయడంలో ఆ సీమ సాయపడుతుంది. 4. ఆ సీమలో ఒక కర్మాగారాన్ని నెల కొల్పుతారు; అందులో రైల్వే వాగన్లు తయారవుతవి; వాటికి భాగాలను మనం సప్లయిచేస్తాం. సంవత్సరానికి వెయ్యి వాగన్లు తయారవుతవి. 5. ఇదిగాక మనం ఉభయులం కలిసి యితర సీమ లలో వస్త్రాలు-వడ్రంగం సామాను, వంచదార, సిమెంట్, చిన్నరకం ఇంజ నీరింగు సామగ్రి తయారుచేసే ప్రాజెక్టు లలో పాల్గొంటాము. 6. ఉభయసీమ లకు మధ్య 40 కోట్లరూపాయల వ్యాపా రానికి ఒప్పందం జరిగింది. మనకు వచ్చేవి, మనకు ముఖ్యావసరాలైన కిరసనాయిలు, ఉక్కు, నాఫ్తా–ఫెరస్ లోహములు, మధ్యరకం రసాయన వస్తు నంచయం, వత్రికలద్వారేసే కాగితం వగైరాలు.

తూర్పు యూరప్‌లోని యితర సీమ లతో కొన్ని ఒప్పందాలిటువంటివి జరి గితే మన చిక్కులు చాలవరకు తీరిపో గలవని విజ్ఞుల అంచనా.

మనకు టిటో సీమలతో జరిగిన ఒప్పందంలోని 4, 5, 6 అంశాలు చాల ముఖ్యమైనవి. ఇది కొత్తవంతా.

—

ఇల్లు అమ్మ బడును

డోర్ నె 7/22 రు, గోపురంపేటి, రంగనాయకులపేట. సుమారు 55 అంక ణముల స్థలము, అందు లో సుమారు 20 అంకణములు కట్టుబడి, పెంకుటిల్లు, కొట్టాయి, కరంటు, బావి వసతులుగలవు.

—: వివరములకు :—

ఎం. సుందరాచారి,

అడ్వొకేటు.

రాయాజిపేటి - నెల్లూరు.

ది నెల్లూరు కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీవారి వేలము నోటీసు

★★★

TheNelloreCo-operativeHouse Building Society Ltd., V. 271, Nellore —Decree Holder.

V/s.

Mamidala Rangaiah & others —Judgment Debtor.

పై సొసైటీవారికి రావలసిన బాకీ మొత్తము రాబట్టుకొనుటకుగాను జె. డి. ల యొక్క స్థిరాస్తి యింటిని నదరు ఆసీను వద్ద 9-11-65 తేది వగలు 10 గంట లకు సేల్ ఆఫీసరు బే బహిరంగముగా యాలము వేయబడును. పాటదారు ల వేలం నరస్తులకు లోబడి పాటపెట్టవచ్చును. ఇతర వివరములు ఆసీను వనిచేయు కాల ములో ఆసీసులో కనుగొనవచ్చును.

— షెడ్యూలు —

నెల్లూరు II విభు పట్టా నె. 230 రు, నెల్లూరు మున్సిపాలిటీలో వార్డు నె. 4 రు, డోర్ నె. 269 రుగల నర్వే నె. 355/1 రున, య 6-06 ట్లులో హద్దులు:- [ఉ] ఉప్పలపాటి వెంకట్రామయ్య, కమలమ్మ స్థలము [తూ] రోడ్డు [ద] ఇరుగూరు వీరారెడ్డి ఇంటిస్థలం [ప] కాసీమీదు. ఈ హద్దులలోని 30 అంకణములుగల స్థలము, అందులో కట్టబడిన యిల్లు.

—R L రెడ్డి–సేల్స్ ప్రొసెడింగ్ ఆఫీసరు.



సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

పెనుగొండ డి॥ ము॥ కోర్టులో

O.S. 78 of 56. E.P. 645 of 64.

రేకాయ రామప్ప తాడిమర్రి, ధర్మవరం తాలూకా ... —వాది.

దుర్వాసుల సత్యనారాయణశర్మ S/o సీతారామశాస్త్రి, బుక్కపట్నం, పెనుగొండ తాలూకా ... —ప్రతివాది.

సమస్తులకు తెలుపడమేమనగా:-

పై నెంబరులోని ప్రతివాదియొక్క షెడ్యూలు స్థిరాస్థి 9-11-65 తేది పై కోర్టువారియెదుట జరుగు వేలంలో ఇష్టమున్నవారు సవాలు చేసికొనవచ్చును.

షెడ్యూలు:-

అనంతపురం రిజిష్ట్రేషను డిస్ట్రిక్టు బుక్కపట్నం రి. స. డి. కు చేరిన బుక్కపట్నం గ్రామంలోగల ప్రతివాది ఆస్తి:

	సర్వేనెం-రె	ఏ—ట్లు	శరం
1. ఇ. తరి	308—1	0—39	5-50
2. ,,	309—1	1—21	16-95

షరా: 2-వ ఐటం బుక్కపట్నం కో ఆపరేటివ్ సొసైటీకి రూ. 1500 లకు వుంచిన ఆయకం బాకీకిలోబడి:

3. ,,	306—1	0—80	11-20

షరా: ప్రతివాది సర్కారుకు 29-7-53 తేది రూ. 400 లకు వుంచిన తకావి బాకీకి లోబడి

4. ,,	306—2	0—81	11-35

ఈ జమీన్లున్నూ యిందుకు ఆధారంగా వుండే జలాధారములున్నూ, బావి అందుకు అమర్చబడి యుండు ఎలక్ట్రిక్కు మోటారు పంపుసెట్టునహా.

షరా: 4-వ ఐటం 11-4-53 తేది ప్రతివాది కోటా వెంకటరామయ్య పేర వుంచిన ఆయకం బాకీకిలోబడి వేలం కావలెను.

—పి. టి. నరసింహాచార్లు,
వాదిపరం అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

I. A. No. 814 of 1965.

O. S. No. 238 of 1965.

దుగ్గిరెడ్డి వుమామహేశ్వరరావు —పిటిషనరు-వాది.

(1) కనిసిరి పెంచలు రెడ్డి (2) ఐ. సుబ్బమ్మ—రెస్పాండెంట్లు-ప్రతివాదులు.

ఈ నెంబరున వచ్చేరు మజరా కనిసిరి పాళెం గ్రామరైతులు అందరితరపున దావా వ్యవహారం నడుపుటకుగాను పిటిషనరుకోరి పిటిషను దాఖలు చేసినందుకు 15-11-65 తేదికి వాయిదా వేయబడి యున్నది. వాయిదానాడు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెల్పుకొనుటకు ఇందుమూలముగ తెలియచేయడమైనది.

—యస్. యల్. వి. రమణారెడ్డి,
పిటిషనరు అడ్వకేటు.



మూడుముళ్లూ వేయించడం ముఖ్యంకాదు

మూడుముళ్లు అమ్మాయికి సుఖాన్నిస్తాయా? ఉరిత్రాళ్ల వుతాయా అనేదే ముఖ్యం!

నూరు అబద్ధాలాడియైనా ఓ పెండ్లి చేయమంటారు పెద్దలు. శుక్రాచార్యులంతటివారే "వారిజాక్షులందు, వైవాహికములందు...బొంకవచ్చు"నన్నారు. ఈమధ్య మాకుతెలిసిన ఓ అమ్మాయి వివాహం ఓ అబద్ధంమూలాన చెడి, వీధులబడి, ఆ వూరి పేవర్లకెక్కి నానా రభస జరిగినది. అబద్ధాన్ని నిజంచేయలేక పట్టుదలలూ, పంతాలు హెచ్చయి, పెండ్లివంటిట్లో మొదలైన కలహాలు, భోజనాలవేళ పరాకాష్ఠ పొంది, వరునివైపువారు పెండ్లికుమారుని తీసికొని చక్కాపోయినారు. నాకు పెండ్లి వద్దు, చదువుకుంటాననే అమ్మాయికనుక మరలాచదువుకొంటున్నది. పంతాలు అంతమయితేనే దాంపత్యజీవితం. ఆనందంగా కలలుగనే ఆ కన్య బ్రతుకు అబద్ధాలతో కృంగిపోయింది.

పెండ్లిలో ఏ పేచీలొచ్చినా స్త్రీ వైవాహికజీవితంలో అవస్థపడుతుంది. జీవితంలో చాలా నష్టంపొందుతుందికూడా. లాంటివారివల్ల ఎందరో పిల్లల జీవితాలు దుఃఖమయమౌతున్నాయి. పెండ్లి జరగటానికి ఈ పెండ్లిండ్లపేరయ్యలుచెప్పే అబద్ధాలు ఎలావుంటాయనుకున్నారు? కురూపులైనా వీరిమాటలలో మన్మధుడే! ఎన్ని వంకలున్నా అమ్మాయి లక్షణంగా లక్ష్మీదేవిలావుంటుంది. ఆస్తి, వుద్యోగం విషయాలు సరేసరి- కాస్త దూరపువట్టణంలో మిల్లులో గుమాస్తాపనైనా ఆ మిల్లుకే మేనేజరుఅంటారు ఆ పిల్లఅంటే అందరికి ప్రాణం, వాళ్ళుఅదియిస్తారు, వీళ్ళు యిది యిస్తారనిచెప్తారు. మీకుకాబట్టి ఈ సంబంధముచెప్పినాను, బయటయెక్కడా పొక్కకండి, తెలిసిందంటే యెవరోవొకరు కుదిర్చేసుకుంటారు, మీ మీది అభిమానంతో ప్రత్యేకంగా మీకొరకని మాట్లాడి పెట్టినానంటారు. పిల్లవానిని చూడాలంటే బాడుగ సూటైనా వేయించి టిప్‌టాప్‌గా చూపిస్తారు. పెద్దవూర్లలో హోటల్పుకు తక్కువా? ఎన్ని రకాల భోజనాలైనా,

శ్రీమతి రేబాల దమయంతీదేవి

ఎన్ని చట్టాలొచ్చినా, ఎన్ని బిల్లులొచ్చినా స్త్రీజీవితం యింతేనేమో! ఆ పెండ్లిమండపములోనే మరోకన్యను కన్యాదానం చేయను తయారయ్యే తల్లిదండ్రులుకూడా వుంటారు. పెండ్లికుమారుడు యోగ్యుడు, మానవత్వముకలిగిన మనిషైతేసరే, లేనట్లయితే ఆ అమ్మాయిజీవితం సర్వనాశనం అవుతుంది గాయపడిన హృదయాలతో, విరిగిన మనస్సులతో, వారి సంసారయాత్రకూడా వొడిదుడుకులతో, అనేక కష్టనష్టాలతో, అనుమాన అవమానములతోకూడి, నెయ్యంపోయి కయ్యంవేర్పడుతుంది. వియ్యాలవారు కయ్యాలవారుగా తయారవుతారు.

పెండ్లికిముందే యిరువైపులవారూ తమతమ ఆర్థికస్థితి, చదువుసంధ్యలు, రూపురేఖావిలాసాలు, కోరికలు, ఇచ్చిపుచ్చుకోవటాలు ఖచ్చితంగా యెలాంటి దాపరికం లేకుండా తెలుపుకోవడం మంచిది. మధ్యవర్తులు అనవసరం. అనవసరమైన పేచీలు, పట్టుదలలు, జీవితాలు నాశనమౌటాలు అంటూవుండవు. మధ్యవర్తులు (పెండ్లిండ్ల పేరయ్యలు) అంటే కొందరు పెండ్లిండ్లు కుదర్చడం, ఇరుపక్షాలనుండీ డబ్బుగానో లేక ప్రెజంట్సురూపేణో బాగా వసూలు చేసుకొనేజాతి ఇది ఓ కమీషను వ్యాపారం లాంటిది. వీళ్ళు వెయ్యి కల్లలాడి ఓ పెండ్లి కుదిర్చి నాలుగుడబ్బులు చేసుకొంటారు. పెండ్లి జరిగేవరకేగాని ఆపైన వీరి బాధ్యతుండదు. వారికి వారి అబద్ధాలవల్ల ఎందరమ్మాయిలు బాధపడుతున్నారో, ఎందరు సిగపట్లవరకూవచ్చారో, ఎందరు కోర్టులకెళ్ళినారో అనేది అవసరంలేదు. ఏదో వున్నదీ లేనిదీ గొప్పలుచెప్పి, ఓ పెండ్లి జరిపి, ఏదో పెద్ద పుణ్యకార్యంచేసినట్లు, ఓ కన్యాదాతను వుద్ధరించినట్లు ఘనంగా చెప్పుకుంటూ మహా తృప్తిపడుతారు. ఈ టిఫిన్లనైనా సర్వు చేయించగలరు. పిల్లల తల్లిదండ్రులకు విచారించే విచక్షణాజ్ఞానం లేకపోవటం, పెండ్లిజరగడం, తరువాత అబద్ధాలు బయటపడటం, మీరు ఇలాచేసినారంటే, మీరు యిలాచేసినారనే కోపాలతో, మోసపోయామనే క్షోభతో పవిత్రమైన వివాహబంధం వధూవరులు ధృఢముగా వుండాలనుకొన్నా వుండనివ్వకపోవడం జరుగుతుంది.

ఈమధ్య మాకు తెలిసినవారి యింట్లో పెండ్లి జరిగినది. కేవలం డబ్బుకొరకే ఆ పెండ్లి జరిగినది. అంత అందమైన అబ్బాయి అందం; చదువు, సంస్కారం లేని అమ్మాయిని డబ్బుకొరకు పెండ్లికి నమ్మతించినాడు- అవచ్చే కట్నంతో యేదో వ్యాపారం చేసుకోవాలనే ఆశతో. ఒక్కతే అమ్మాయి వాళ్లకు. మధ్యతరగతి సంసారులు. మధ్యవర్తులు వాళ్ళ ఆస్తిని నూరుతో హెచ్చవేసి చెప్పినారు. ఇక గొప్పలుకూడా కలిశాయి ఫలానానుండి గుడ్డలంటే, ఫలానా అంగట్లో నగలకు ఆర్డరిచ్చినారంటే, వంటవారిని వారం ముందునుంచే పిలిపించినారంటే అని. పిల్లవానివైపువారు లక్ష్మీదేవే వారినట్టింట వెలిసేటట్లు పొంగిపోయారు. తీరా పెండ్లి లగ్నానికి సామాన్యమైన నగలతో, బట్టలతో కనిపించేసరికి మగపెండ్లివారిలో గుసగుసలు. ఇస్తామన్న కట్నమైనా ఇవ్వారుకారేమిటండీ అంటే, మాకు ఒక్క అమ్మాయేకదా? మా తదనంతరం మా ఆస్తిఅంతా అమ్మాయికేకదా? కట్నంకూడా మాదగ్గరే దాస్తాం. మీచేతికిస్తే ఏంచేస్తారో అని పిల్లతండ్రి సమాధానం. పేచీలతో, గలాటాలతో అమ్మాయిని చాలాసంవత్సరాలు అత్తగారు తీసికెళ్లలేదు. ఆఅమ్మాయి మనోవ్యధ గుర్తించి తర్వాత తీసికెళ్లినాడు. అనావారిపిల్లకు మంచిఅబ్బాయి దొరికాడే, ఎప్పుడోయిచ్చేది యిప్పుడు కొంతయిస్తే అమ్మాయి జీవితం ఆనందప్రదం అవుతుందే అనైనా ఆలోచించలేదు ఆ తండ్రి. మూడుముళ్ళూపడి అమ్మాయిని అబ్బాయిని కలిపితే అన్ని సమస్యలూ పోతాయనుకొంటారు మరికొందరు.

పూర్వకాలం, అంటే మన తాతముత్తాతలు, ఒకరినొకరు బాగాతెలిసి సాంప్రదాయంచూచి దగ్గరబంధువులలోనే పెండ్లిండ్లు చేసేవారట. అపూరుదాటి సంబంధం చేసేవారు కారట. వారు మూడాదారాలు పట్టుకొని ప్రేలాడినారు అనుకుంటే, అధునాతనులమనుకునే మనము పాశ్చాత్య పద్ధతి ప్రకారం అబ్బాయి కోర్ట్సుచేయడం, ఓ అయిదారు నెలలపాటు ఎంగేజ్‌మెంట్సు అని ఆతర్వాత పెండ్లి చేసుకుంటారు. ఈ అయిదారునెలల పరిచయంతో వారివారి ఆర్థికపరిస్థితి, విద్య, ధనసంపాదన,అందచందాలు, కుటుంబ అనవాయితీలు యిరువైపులవారికీ పూర్ణంగా తెలుస్తాయి. అటు పూర్వుల ననుసరించక, ఇటు పాశ్చాత్యుల సాంప్రదాయాల ననుసరించక రెండింటికి మధ్య వైవాహిక జీవితంలో మాధుర్యానికి బదులు మనఃక్లేశాన్ని పొందుతున్నాము.

చేతులుకాలేక ఆకులుపట్టుకునేకన్నా, ముఖ్యంగా ఆడపిల్లల్ని కన్నవారు తమ మనస్సు గట్టిపరచుకొని నిజం దాచకుండా చెప్పడం మంచిది. మధ్యవర్తులు అనవసరం. మూడుముళ్ళూ వేయించాలి అని కాకుండా ఆ మూడుముళ్ళూ అమ్మాయిని సుఖపెడుతాయా లేక ఉరిత్రాళ్లలా బిగుసుకుంటాయా అని నిదానంగా ఆలోచించి దిగాలి. అప్పుడే కన్యకు సుఖం, శాంతి.

——

నెల్లూరు విశేషాలు

పోర్జరీ సర్టిఫికేటు— అరెస్టు

అప్పుడప్పుడు చోద్యమైన వార్తలు వింటుంటాము. ఎం. బి., బి. ఎస్. పాసైనట్లు దొంగసర్టిఫికెట్‌తో గవర్నమెంటు డాక్టరుగానో, ఇంజనీరింగ్ డిగ్రీ దగా సర్టిఫికేటుతో ఇంజనీరుగానో పనిజేయడం, కాలం కలసిరానిరోజు పట్టుబడడం క్రొత్త మీకాదు. చిన్నదేసనుకొండి, నెల్లూరులో కూడా విద్యార్థి తనుగూర్చి మోసంజరిగి, అది బయటబడి, అరెస్టయిన వృత్తాంతం ఒకటి తెలిసింది.

తాను ఖర్దాఫారం పాసయ్యానని పేరు మార్పుతో ఒకవ్యక్తి సినిమా ఆపరేటర్ సర్టిఫికేట్ పొంది, ఒకస్థానిక థియేటర్లో పనిజేస్తూ, ఆబండారంబయటపడి, అరెస్టు గావింపబడి, జామీనుమీద విడుదలై వున్నాడట.

కూటికోసం కోటివిద్యలన్నట్లు, వుద్యోగంకోసం వేయితిప్పలు! ఇంతకూ ,యిటీవల నెల్లూరులో ప్రారంభమైన కార్మిక సంఘాల కూటమిలోని సినిమా హాళ్ళ వర్కర్లసంఘం అనేది ఒకటి లేకుంటే ఈగొడవే బయటపడేది కాదంటారు విషయజ్ఞులు!

కాలక్షేపం ఖరీదు

అన్ని వెలలతోపాటు కాలక్షేపం వెలకూడా పెరిగిపోయింది. మన ఆంధ్ర ప్రభుత్వంవారు సినిమాటిక్కెట్ల అమ్మకంపై విధించేపన్ను ఎక్కువచేశారు. రూపాయలోపు టిక్కెట్లపై పూర్వం 20 శాతం పన్ను వుంటే దాన్ని యిప్పుడు 30 శాతం చేశారు. అంటే 30 పైసల టిక్కట్టుంటే యింతకుపూర్వం 6 పైసలు పన్ను వుండేది, యిప్పుడు 9 పైసలు పన్నురూపంలో చెల్లించవల్సి వుంటుంది. దీనివల్ల కొన్ని సినిమాహాళ్ళు తమ టిక్కెట్ల ధరలను పెంచాయి. లీలామహల్‌వారు 75 పైసల టిక్కెట్టును 85 పైసలకు; 30 పైసల టిక్కెట్టును 35కు పెంచారు. ఇక్కడమిగతా హాళ్లవారుకూడా తమతమ టిక్కెట్లను పెంచడానికి కలెక్టరుకు నివేదించుకొన్నారట. వారి అంగీకారం రాగానే వారు కూడా టిక్కెట్లు పెంచేశారు. అంటే కాలక్షేపం ఖరీదుకూడా పెరిగిందని అనవచ్చు. రేట్లు ఎంత పెరిగినా, చిత్రాలు ఎంత చెత్తవియైనా, విరగబడిచూచే జనం తగ్గరే!

కార్మిక క్లినిక్

నెల్లూరులో పనిచేసే పారిశ్రామిక కార్మికులకోసం ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు (ఇ. ఎస్. ఐ.) పథకం,క్రింద ప్రత్యేకంగా ఒక డిస్పెన్సరీ (చికిత్సాలయం) నెలకొల్పబడింది. ఇన్సూరెన్సు చేసుకున్న కార్మికులకు, వారి కుటుంబాలకుమాత్రమే యిది వర్తిస్తుందట. డి. ఎం. ఓ. గారు మొన్నీమధ్య దీనికి ప్రారంభోత్సవంచేశారు - రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ అసిస్టెంటుడైరెక్టరు శ్రీ పి. శేషగిరిరావుగారి సమక్షంలో. ఈ డిస్పెన్సరీకి మెడికల్ ఆఫీసరుగా డాక్టర్ శ్రీ సి. లక్ష్మీనరసారెడ్డిగారు నియమింపబడి పనిచేస్తున్నారు. ఎమర్జన్సీకేసుల్లో కార్మికుల యిండ్లకువెళ్ళికూడా చికిత్స చేస్తారట. ఇన్సూరెన్సుచేసుకున్న కార్మికులకు యిూ విధమైన వైద్యసదుపాయాలు చేకూర్చిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొదటిది. త్వరలోనే కాళహస్తి, కడప, కుప్పంలలో కూడా ఈ డిస్పెన్సరీలు ప్రారంభిస్తారట.

రాష్ట్ర వెటర్నరీ కాంపౌండర్ల సంఘం

ఇటీవల నెల్లూరులోజరిగిన రాష్ట్ర వెటర్నరీ కాంపౌండర్ల సంఘ ప్రథమ సమావేశానికి మంత్రి శ్రీ ఏ. సి. ప్రారంభోత్సవం చేస్తారన్నారు కానీ, వారు రాకపోయినందువల్ల శ్రీ ఆనం సంజీవరెడ్డిగారిచేత ప్రారంభోత్సవం చేయించుకున్నారు. ప్రాంతీయ వెటర్నరీ డైరెక్టరు శ్రీ కె. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ కొత్తగా యేర్పడిన వుద్యోగల సంఘాన్ని రాజకీయాల్లో యిరుక్కోనేటట్లు చేయవద్దన్నారు. శ్రీ ఆనం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్. జి. వో. లకు తగినవిధంగా జీతాలు పెంచకుండా కలెక్టర్లకుమాత్రం రూ 200 లు పెంచడం ఘోరమని విమర్శించిన శ్రీ పి. తిమ్మారెడ్డిగారితో తాము యేకీభవిస్తున్నామన్నారు. జిల్లా వెటర్నరీ ఆఫీసరు శ్రీ అలమ్‌ఖాన్‌గారుకూడా మాట్లాడారు. వెటర్నరీశాఖలో పైవారి జీతాలు పెంచారుగానీ, కాంపౌండర్ల జీతాలు పెంచలేకనేది తమ ప్రధానవినాదంగా వున్నట్లున్నది. కాని, రాష్ట్ర సమావేశం అన్నారుగాని, సభ పల్చపల్చగానే వుండింది, 150 కి మించి ప్రతినిధులున్నట్లు లేదు.

వ్యాపార విందు

'You read advertizing news in these columns' అని హైమప్రతిక తనసుతాను చెప్పకొంటుంది. అట్లాంటి వ్యాపారవార్తే యిది. హిందూస్థాన్ లీవర్ కంపెనీవారు నూతనంగా ప్రవేశపెట్టిన "సిగ్నల్ టూత్ పేస్ట్" ప్రదర్శన - అమ్మకంపోటీలో నెగ్గినవారికి బహుమతులవంటకమనే పేరుతో ఆకంపెనీ నెల్లూరుశాఖ అమ్మకం ప్రతినిధులు శ్రీ బి. పి. రామవావారి నెల్లూరు డీలర్లకు కోమలలాడ్జిపైన చిన్న టీ పార్టీయిచ్చారు. ప్రథమ బహుమతి వెంకటరమణాస్టోర్సు వారికి లభించింది. రాజకీయసభ కాదు గనుక వుపన్యాసాలులేవి. టీ, బహుమతి ప్రదానం, గ్రూప్‌ఫోటో అనంతరం ఆహూతులకు 'టూత్‌పేస్టు'నుకూడా యిచ్చి సత్కరించారు.

——

గవర్నరు నెల్లూరు మకాం

(1 వ పేజీ తరువాయి)

దని విషయాలు లెక్కలుగట్టావి. పది వేలు ఖర్చు అయితేనేం గవర్నరుగారు విడిది చేయతగిన భవనాలివి అని అనిపిం చకో గలిగాయిగదా యీ బంగళాలు.

గవర్నర్ అంటే యేకాకిగా రాడుగదా! ఆయన వెంటవచ్చే అనుచరవర్గం కాషతు వారు-పర్సనల్ సెక్రటరీ, మిలిటరీ సెక్రటరీ, ఆ సెక్రటరీ, యీ సెక్రటరీలు మొత్తం అరడజనుమంది; వీరుగాక గవర్నరుగారికి ప్రత్యేకంగా వంటచేసేవాళ్లు, బట్టలుఉతికేవాళ్ళు, మళ్లీ యీ అనుచర వర్గంవారికి వంటచేసే వంటవాళ్ళు-యిట్లా యీ బావతుజనం అంతా హైదరాబాదు నుండి దిగారు.

వీళ్లందరూ తాత్కాలికంగా మకాంచేసి విడిదిచేయడానికి బంగళాప్రక్కనే తాటా కులపాకలు, యీ తాత్కాలిక యేర్పాట్లు చేసేవాళ్లకు మరొక తాటాకులపాక, యీ యేర్పాట్లను పర్యవేక్షించే అధికారులకు మరొకపాక, చిల్లర మల్లరగాళ్లకు మరొకటేరా, గవర్నరుగార్ని సందర్శిం చనువచ్చే అధికారులు, అనధికార ప్రముఖులను పరిచయం చేసుకోడానికి మరో పెద్దపాక-ఇట్లా నానారకాల కుటీరాలు లేచాయి. తాత్కాలికంగాఒక 'ఫోన్'కూడా పొందటి వెలసింది. ఇక యీ కుటీరాలలోపాగంలో ధవళవస్త్రాలు కుట్టడం; నేలమీద సిల్క్‌గా పరిచినవస్త్రం తివాచీలు, బంగళాగేటునుంచి యీపెద్ద పాకదాక గవర్నరుగారు నడిచిరావడానికి పొడవాటు గాటి ఎర్రతివాచీ (యీ తి వా చీ లు మద్రాసునుంచి దిగుమతి అయ్యాయని ఒక వదంతి!). ఇక గవర్నరుగారు తాపీగా కూర్చోడానికి పొక పెద్దసోఫా, ఆ సోఫా మీద పర్చిన పులిచర్మంలోలిన హైక్లాస్ సోఫాసెట్ - ఇది నిజంగా వెనుకబడిన ఇండియాలోని ఇంకావెనుకబడిన ఆంధ్ర రాష్ట్రమేనా లేక పూర్వకాలపు మొగల్ దర్బారా అని అనిపించేంతగా, ఇట్లా అన్నిరకాల హంగులూ మహావైభవంగా సమకూర్చిపెట్టారు.

కలెక్టరుగారి శిబ్బందిలం యీ యేర్పాట్లలో నిమగ్నమైవుంటే మన ముద్దుల మున్సిపాల్టీ గవర్నరు పురవేసుకూ తిరిగే వీధులను అలంకరించవద్దా? నహజంగా మొద్దుబారిపోయివున్న మున్సిపాల్టీ గనుక మహోదకంగా వీ ధు లు సింగారింపు పనులుచేస్తూ వచ్చింది. ఎంత బద్దకంగా మున్సిపాల్టీ పనులు చేసిందంటే గవర్నరు గారు ఇంకో అర్ధగంటకు నగరంమీదకు బయలుదేరతారనగాకూడ వీ ధు లను దిమ్మిసూనేవున్నారు. ప్రతుకురోడ్డుప్రక్కల నెంపత్సరాల తరబడివుండిన కల్లింకులు, డింకులు, అంగళ్లను పూడ కెరికి వీధుల్ని వెడల్పుచేశారు. రోడ్లకు యిరుప్రక్కలా డి. డి. టి. చల్లిన తెల్లనున్నం చల్లారు. ఐదరకాలు ఎర్రరంగులో మున్సిపాలిటీ ... ఐదరకాలు... ఇడుపుగా సంవత్సరాలతరబడి మున్సిపాల్టీ వారి మండలాడితనానికి చి హ్నం గా రోడ్లుగాలక్షంగా వడివుండిన పాత మోటారు కారుబాడీ, చెత్తాచెదారం తీసేసి తొలగించేశారు. ఈ తతంగాలుచూస్తే యీ నగరాలు గవర్నర్లు, మంత్రుల విహారార్థం పోవడమా లేక ప్రజల ని త్య మ ను గ డ పోవడమా అనేమీమాంసలో పడతవస్తు. ఎంత సిగ్గుచూలిన తనంగా జరిగిపోయాయి యీ యేర్పాట్లు!

ఎట్టయితేనేం యీ యేర్పాట్లు పూర్తికాగానే గవర్నరుగారు మద్రాసు నుండి 24 వేద ఉదయం కారులోదిగారు. 11 గంటలకు గవర్నరుగారు బంగళానుండి పాకలోకివచ్చి కూర్చొన్నారు - గెజిటెడ్ ఆఫీసర్లంతా బారులుతీరి కూర్చున్నచోటికి గవర్నరుముందు 'ఒక' చేసుకొని ఉండ డానికి వీల్లేదు. అందువల్ల పాజు యీ గెజిటెడ్ ఆఫీసర్లంతా కోట్లుగొనుక్కొని వచ్చారు. అనధికార ప్రముఖులుకూడా కొందరు వచ్చారు. వీళ్లతో గవర్నరుగారు పరిచయం చేసుకోవటం అనే తతంగం అయిపోయింది. మున్సిపల్ సిబ్బంది లేక రక్షణనిధికిచ్చిన విరాళం రు. 3,516-19 డ్రాఫ్టును మున్సిపల్ కమీషనర్ శ్రీ నరసింహస్వామిగారు గవర్నరుగారికి సమర్పించారు. ఆనంతరం కలెక్టరు, ఎస్‌. పి., జిల్లా జడ్జిగారలతో కొంతసేపు ముచ్చటించారు.

11-45 గంటలకు బయలుదేరి జి. ప. కార్యాలయానికి వచ్చారు. రోడ్డుమీద 50 గజాలకు పాక పోలీసుబొమ్మల నిల్చున్నారు. (జిల్లాలోని పోలీసులంతా రప్పించినట్లున్నారు!) జి. ప. హాలులో గవర్నరుకు చేర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి స్వాగతంచెప్పి వేదికవద్దకు తీసుకెళ్లారు. జి. ప. సభ్యులను పేరుపేరున చెప్పి పరిచయంచేశారు. సోమశిల కావాలని, పారిశ్రామికంగా నెల్లూరును అభివృద్ధిచేయాలని కోరుతూ స్వాగతపత్రం చొరటి సమర్పించారు. జి. ప. ఉద్యోగబృందం నుండి, ఇంకాకొన్ని సమితిప్రాంతాలనుండి రక్షణనిధికి వసూలైన విరాళం రు. 12,442-61 పై. డ్రాఫ్టును, రూ. 57-31 పై. రొక్కం గా నూ మొత్తం రు. 12,500 లు కవర్లోపెట్టి గవర్నరు గారికి సమర్పించారు. గవర్నరు అర్ధగంట సేపు మాట్లాడారు. వి శే షా లే మీ లే వు. యుద్ధంగురించి, పంచాయతీరాజ్యంగురించి, విద్యావిధానంగురించి చెప్పారు. జి. ప.లో అన్ని యేకగ్రీవ తీర్మానాలే జరుగుతున్నందుకు తన సంతోషాన్ని ప్రకటించారు. సోమశిలను నాలుగోప్రణాళికలో చేర్చుకొనేందుకు ప్రయత్నించండన్నారు. కలెక్టరుగారికిమాత్రం పొకసర్టిఫికేట్ ఇచ్చారు. రాష్ట్రంలోవున్న కలెక్టర్లందరిలోకీ 'ది బెస్టు' నెల్లూరు కలెక్టరు అని!

అంతే, సభానంతరం కారులో బయలు దేరి బంగళాచేరుకొని భోజనం, విశ్రాంతి తర్వాత సాయంత్రం 4 గంటలకు బయలుదేరారు నె ల్లూ రు టుంకురోడ్డుమీదుగా ధర్మల్‌స్టేషన్‌కు. దారిలో కొన్ని వింతలు జరిగాయి. దారిపొడుగునా ట్రా ఫి క్ ను బంద్‌చేశారు. రో డ్డు కు యిరుప్రక్కలా పల్చగా జనం బారులుతీరి బొద్యంమూడ డానికి నిలబడ్డారు. అటు మనిషిని యిటు, ఇటు మనిషిని అటు రానివ్వలేదు. రిక్షాలను ఆమడదూరంలోనే ఆపేశారు. కార్లు గీర్లను గొందుల్లో నిల్పేశారు. కాని ఒకటి రెండుచోట్ల - ఒకచోట ఒక బర్రె, ఇంకో చోట యింకో వరాహమూ దారికి అడ్డంపడి బితరపోయి పరుగులుతీశాయి. పాపం పోలీసులు మనుషులైతే అదిరగాలిరుగాని, ఈ జంతువులాన్ని ఎవరులుగతారా?

ఇవన్నీ దాటుకొని కారులో రయమని థర్మల్‌స్టేషన్‌ చేరుకున్నారు. కోవూరు సమితిఅధ్యక్షులు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి థ ర్మ ల్ స్టే ష న్ ఆవరణలో విసుగుతొందమంత పూలమాలను గవర్నరుమెడ్లో వేశారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వి. పి. శాస్త్రి ఇంజనీరింగ్ ప్రధాన సిబ్బందిని పరిచయంచేసి థర్మల్‌స్టేషన్‌అంతా త్రిప్పి చూపించారు. అనంతరం ఒ క మూ ల గదిలో జరిగిన సభలో థర్మల్‌స్టేషన్ సిబ్బంది 'సే కౌల్ సేవింగ్స్‌కీ మూకు (జీతాల జమ ... అప్పుడు పొదుపుచేసే పథకం) గవర్నరు ప్రారంభోత్సవంచేశారు. జిల్లా నేషనల్ సే వి ం గ్స్ ఆర్గనైజర్ శ్రీ ఎం. ఆర్. వ్యకాశం దాదాపు 300 మందిదాక ఈ పథకంలో చేరినట్లుచెప్పారు. గవర్నరుగారు సిబ్బందిలో కొందరికి పాసుపుస్తకాలువంచి ఇమునిముషాలసేపు ప్రసంగించారు.

ఆమాయన అక్కణ్ణుండి వి. ఆర్. హైస్కూలు మైదానానికి చేరుకొని అక్కడ జరిగిన నెల్లూర్‌టౌన్ బడిపిల్లలసామూహిక క్రీడాప్రదర్శనను తిలకించారు. ప్రాథమిక పాఠశాలల పిల్లలడ్రిల్స్, డిల్లు, రిబ్బన్‌డ్రిల్లులు అనంతరం వివిధ హైస్కూళ్ళ ఆడపిల్లల క్రీడావిన్యాసాలు కనులవండువగా జరిగాయి. ఎ. బి. ఎం. బాలికల హైస్కూల్ ప్రదర్శనలు, సీతాకోకచిలుక నృత్యోత్సవం, ఆత్మకూర కస్తూరిదేవి విద్యాలయం బాలికల కంటిరాన్యత్య క్రీడోత్సవం ప్రత్యేకంగా పేర్కొనదగినవిగా వుండగా మున్సిపల్‌స్కూళ్ళు మున్సిపల్ స్కూళ్ళుగానే వుండిపోయాయి.

కనులవండువుగావుండిన బ్రహ్మాండమైన యీ క్రీడోత్సవంలో దాదాపు 2500మంది స్కూలుపిల్లలు పాల్గొన్నారు. గవర్నరు రాకముందు దాదాపు పదిరోజులనుంచీ రిహార్సల్సు జరుపుకొన్నారు. ఈపది రోజులూ పిల్లలచదువు గోయిందాకొట్టినా శ్రమకోర్పుతతోకూడిన యీ సామూహిక క్రీడోత్సవం స్కూలుబాలికలకు వొక కమనీయమైన ఆనందమయ అనుభూతిగా వుండిపోగలదు. గవర్నరు ఆనందం కోసం కా క పో యి నా పిల్లల సహజ ఆనందంకోసమైనా యివి ప్రో త్సహించ సి నం దు కు అభినందించతగినవు. నర్సుస్ లో కనపడే శ్రమకోర్పుతనందరి యీ పతర్శంది ప్రదర్శన నిర్వాహకుడు అద్వర్యం వహించిన విద్యాశాఖాధికారి శ్రీ స్వాములవాని మొదలైన అధికార, క్రీడావ్యవక బృందంవారికి అభినందనలు. సెంట్ జోసెఫ్ కాన్వెంట్‌లో చదివే 8 యేండ్ల బాలిక సి. గాయత్రి చేత తె లు గు లో గవర్నర్‌కు స్వాగతవాక్యాలు చెప్పించడం ఎంతోబాగుంది. ఆ బాలికకూడా ఎంతో ధైర్యంగా, స్పష్టంగా, ముద్దుటగాస్వాగతం చెప్పింది. ఈ ప్రదర్శనను తిలకించి గవర్నరు యేం సంతోషించారోగాని రెండు నిముషాలంటే రెండునిముషాలే మాట్లాడి కూర్చొన్నారు. తర్వాత బడిపిల్లలకు స్వీట్లు పంపక తతంగం జరిగింది.

గూడూరు మైకాగనులు

ఇక గూడూరు పర్యటన. 25 తేదీ పుదయం గూడూరుకువెళ్ళి 'షామైన్'ను సందర్శించారు. కృష్ణా మైనింగ్ కంపెనీ భాగస్తులు శ్రీ గోగినేని శేషగిరిరావు స్వాగతమిచ్చారు. మైన్స్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎన్. కె. బసాక్ గనిపనులన్నీ వివరించారు. నెల్లూరు ప్రాంతంలో లభించే ఖనిజాలను మా వు కు ం టే ఉజ్వశక్తి వుపయోగపడే బెరిల్, క్యైనైట్ ఖనిజాలను ఆసక్తితోచూశారు. షామైన్ యంత్రాగారాలను, ఎంప్లాయీస్ కన్స్యూమర్స్ స్టోర్‌ను సందర్శించారు. అక్కడి బాల బాలికల క్రీడామందిరాన్నిచూసి అక్కడి పిల్లలకుగా రు. 50 లు విరాళమిచ్చారు. షామైన్ కార్మికుల తరఫున దేశరక్షణనిధికిగా శ్రీ కె. జాన్ విజయం సమర్పించిన రు. 1116 గవర్నరు స్వీకరించారు.

గోగినేనిపురంవద్ద కాం టి నెం టల్ ఎక్స్‌పోర్ట్సు అండ్ ఇంపోర్ట్సువారి మైకా డయింగ్‌ఫ్యాక్టరీ సందర్శించారు. పొన్నలూరు కోటారెడ్డి, శ్రీనివాసులురెడ్డిగారలు స్వాగతమిచ్చారు.

కృష్ణా మైనింగ్ కంపెనీవారి స్ప్లిటింగ్ ఫ్యాక్టరీదగ్గర గోగినేని విద్యేశ్వరరావు, మోహనరావుగారలు స్వాగత మిచ్చారు. ఇవన్నీ కలయదిరిగి గూడూరు టి. బి. లో భోజనేసి విశ్రాంతి తీసుకొన్నారు. సాయంత్రం సమితిఅధ్యక్షులు శ్రీ. కుమారస్వామిరెడ్డిగారు తమ సమితి సిబ్బంది రక్షణనిధికిచ్చిన రు. 758 విరాళాన్ని సమర్పించారు.

వాకాడు విద్యాసంస్థలు

పూర్వకాలంలోవాకాడువైభవమేమిటో గాని ఈకాలంలో వాకాడు నేటి నాయకులకు యాత్రాస్థలి అయింది. వాకాడుకు కొత్తవారెవరొచ్చినా విధిగా 'త్రిల్' చూపిస్తారు. మరి గవర్నరు తానుపిర్చిగారు ఆ 'త్రిల్' నుండి ఎట్లా తప్పించుకొగలుగుతారు? గవర్నరు వాకాడు విద్యా సంస్థలనుచూసి చకితులయ్యారు, ఆనందించారు, సంతృప్తిచెందారు.

తొలుత వాకాడు విద్యానగర్ కళాశాల చేరుకోగానే కళాశాల నిర్వాహకుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి గవర్నరుకు స్వాగతమొసంగి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకబృందాన్ని. సమితి అధ్యక్షులను పరిచయం చేశారు. ఎన్. సి. సి. వారి వందనస్వీకారముకాగానే వాకాడు సేవాక్షేత్రం చేరుకున్నారు. అక్కడ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు గవర్నరును పూలమాలాలంకృతులనుచేసి పొర్ధిస్వాగతమిచ్చారు. విద్యా సంస్థలన్నింటినీచూశారు. తర్వాత విద్యాసేనిధికలలో శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. వాకాడు వివిధ విద్యాసంస్థల హాస్టళ్లలో మొత్తం 2915 బాలబాలికలుంటున్నారని, హాస్టల్ భవన ని ర్మా ణా ని కు 2 లక్షల గ్రాంటు యిప్పించవల్సిందని, సం స్థ ల తరఫున హాస్టల్సుకూగా మరో 50 వేలు ఖర్చుచేసినవారని; అంతమంది హాస్టల్ విద్యార్థులంటే 836 మందికిమాత్రమే బోర్డింగ్‌గ్రాంటు లభిస్తుందని, ఈ గ్రాంటు మరి నగంమంది కైనా విస్తరింపచేయాలని, పిల్లల సినిమా థియేటర్, స్విమ్మింగ్‌పూల్ నిర్మాణానికి గ్రాంటు యిప్పించాలని గవర్నరుగారికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ నే దు రు మ ల్లి బాలకృష్ణారెడ్డిగారు ప్రధాని పిలుపునందుకొని దేశరక్షణనిధికి స్వర్ణపతకాన్ని (ఐదేళ్ళక్రితం జి. ప. వారు హరిజనసేవలో పుత్రమర్హుని చేసినందుకు తనకు బహూకరించిన బంగారుపతకం) గవర్నరుకు బహూకరించారు. అనంతరం వాకాడు విద్యాసంస్థల పిల్లల క్రీడోత్సవ విన్యాసాలు ముద్దుటగా ప్రదర్శించారు.

గవర్నరుగారిప్రసంగం ఐదునిమిషాలే అనివున్నా ఇరవైనిముషాలసేపు మాట్లాడారు. మండల మండలానికి ఒక బాలకృష్ణారెడ్డి అవతరించాలన్నారు. ఇక్కడ శిక్షణగరపుతున్న విద్యా స్వ భా వ వైవిధ్యాన్ని కొనియాడారు. వివిధరకాల కార్యక్రమాలతో పెనవేసుకొన్న యీ సేవా సం స్థ ల ను చూ సి పులకాంగితులయాననిచెప్పారు. బృహత్తరమైన రెసిడెన్షియల్ సంస్థగా రూపొందుతున్న వాకాడు విద్యా సంస్థలకు హాస్టళ్ళ నిర్మాణానికై ప్రభుత్వ ఆర్థికసాయం వి రి వి గా లభింపగలదని ఆశాభావం వ్యక్తంచేశారు. శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిని, ఇతర కార్యకర్తలను వేనోళ్ళ అభినందించి నెల్లూరుకు కారులో పయనమైనద్దారు.

మరునాడు ఉదయం అనధికారులతో ఇంటర్వ్యూలన్నారు. శ్రీ ఆర్. ఎల్. రెడ్డి వెళ్లి సోమశిల కావాలన్నారట. శ్రీ వెన్నెలకంటి రా ఘ వ య్య వె ళ్ళి దాలాదాలా మా ట్లా డి వ చ్చా ర ట. శ్రీ కోవి రామయ్యచౌదరి వెనుకబడ్డ తాలూకాల ఆర్థికస్థితిగతుల్ని వివరించారట. కావలి కాలేజి తరఫున లెక్చరరు శ్రీ వై. వలపతిరావువెళ్లి నవంబరులో నెహ్రూ కాలేజీగా పేరుమార్చేసందర్భంలో త ను రు రూ దా రావాలని ఆహ్వానించారట. జీవర్స్ ఫెడరేషన్ తరఫున సింగరాజు రామకృష్ణయ్య, సుందరరావు, తిరుపాలుగారలువెళ్లి24 పేజీల 'గ్రంథం' యిచ్చివచ్చారట. జి.ప. సెకండరీ పాఠశాలల పుపాధ్యాయులు సంఘంతరఫున రామస్వామిరావు, సి. ఎస్. కృష్ణరావుగారలువెళ్ళి వినతిపత్రం యిచ్చివచ్చారు. హోమ్‌గార్డులువెళ్ళి దేశరక్షణనిధికి రూ. 250 లు, లేడీస్‌క్లబ్‌వారు వెళ్లి రూ. 2500 లు యిచ్చివచ్చారు. తర్వాత ప్రెస్‌వారితో ఇంటర్వ్యూఅన్నారు. విశేషాలేమీలేవు. అంతే, నెల్లూరు పర్యటన అయిపోయింది. భోంచేసుకొని పరివార సమేతులై మద్రాసుకు వెళ్లారు.

బా గ నే వుం ది - గవర్నరుగారువచ్చి దేశరక్షణనిధికి మొత్తం రు. 20,619-19 పైసలు జమచేసుకొంటే, ఆయన పర్యటనకు అయినఖర్చు లక్షరూపాయలుంటుం దని విషయజ్ఞుల అంచనా. ఇష్టాపుంటుందో మనవాళ్ళవనులు. — సూ. వి.

TALLUR PANCHAYAT SAMITHI

Rc. F3. 1973/65.

Office of the Panchayat Samithi, Tallur Dt. 19-10-65.

Tender Notice

* * *

Sealed tenders are invited from the Social welfare Contractors of Nellore District for the supply of first quality of rice, Groceries etc, for the Government Boys Hostel, Darsi. The tenders should reach the under signed not later than 4 p.m. on 10-11-65.

The tender form and the detailed informations regarding the nature, quality and quantity of articles reqnired and the period of supply etc., may be had from the Block Development Officer, Panchayat Samithi, Tallur.

Intending tenderers should pay an earnest money deposit of Rs. 100/- into the Sub Treasury at Darsi to the head of account of "Tallur Panchayat Samithi funds" and enclose the chalan to the tender. The tender should be sent in sealed covers superscribed as-'tender for the supply of Rice, Groceries etc.. for the Government Boys Hostel Darsi'. The tenderers should specify the rate at which the rations shall be supplied to each boarder as per the table given below, it being under stood that each article conforms to first grade standards and is free from adultration etc. The rate so tendered will include the cost of transport so concerned.

The tenders will be opened at 5 p.m. on 10-11-65 by the Block Developement Officer, Pancheyat Samithi, Tallur. The tenderers may also be present if they so desire. The undersigned reserves the right to reject any tender without assigning any reasons what so ever.

The sanctioned rate for food charges is Rs. 20/- per boarder per month. The supplies should be made for 5½ months from 16-11-65 to 30-4-66.

The successful tenderer should produce selvency certificate to an extent of Rs 10,000/- and should execute an agreement for the supply of food stuffs.

Table of rations per boarder per day.

1. Rice: 438 grams
2. Toor Dhal: 44 grams.
3. Milk 8.8 grams.

Gingle Oil: 17 grams

Vegetables costing Rs. 0-03 together with the required condiments like chillies, sa t, Tammrind, Onions, Mustard etc., and fire wood.

Shaik Khader,
Block Development officer.

జిల్లా రాజకీయాలు

(5 వ పేజీ తరువాత)

అధ్యక్షస్థానంలో కూర్చో బెట్టబడ లేదు. ఎవరి శ్రద్ధ నా బాధకలిగేదేగదా! అలా ఎందుకు జరిగిందో అర్థంకాదు. ఎందుకు జరిగినా, ఎవరివల్ల జరిగినా తప్పే. సంజీవరెడ్డి ఆనాడు అధ్యక్షత వహించి వుంటినా వారికివచ్చేలాభంకాని. వ్యతిరేకులకు కలిగేనష్టంకాని ఏమీ వుండేదికాదు. వ్యక్తులు, వర్గాలమధ్యవున్న సంబంధాలు తెలిసినవే అయినపుడు, యిలాంటి లాంటి నాలవల్ల ఎవరు ఆపోహపడతారు? బాధ పాట్లు పడతారు? నెల్లూరు అసంతృప్తి తర్వాత, కందుకూరు 'అవమానం' వెంబడించేసరికి, కలతకలిగి, వైఖరిలో పూర్తి మార్పు వచ్చినదంటారు. దాని ప్రభావం మొన్న కనిగిరి కార్యక్రమంలో బట్టబయలైనదని చెప్తారు. ఇకముందు అన్నచోట్ల కూడా వీరివైఖరి ఆ విధంగానే వుండవచ్చునంటారు. కందుకూరులో అవిధంగా జరగకుంటే యింకా కొంతకాలం అంతరంగికంగా ఎట్లున్నా, బహిరంగంగానైనా వ్యవహారం నాజూకుగా వుండివుండేది.

మొన్న 20 తేది నాయుడుగారు కనిగిరికిపోతే అందరూ గైరుహాజరు! దాన్ని బహిష్కరణఅన్నా అనౌచిత్యం కాదు. సమితి అధ్యక్షుడు మొదలు, పంచాయతీ అధ్యక్షులవరకు ముఖం తప్పించారట. కడకు రామసుబ్బారెడ్డిగారుకూడా అదృశ్యమట! శాసనసభ్యుడు శ్రీ పులి వెంకటరెడ్డి మాత్రం సభకు హాజరైనాడుకాని, వేదికమీదకు రాలేకపోయాడట. అంతే కాదు, తమకు చేతనైనంతవరకు ఇతరులనుకూడా ఈ కార్యక్రమంతో సహకరించనివ్వలేదట. వీరు ఈవిధంగా ఎందుకు చేశారో వూహించలేము. నాయుడుగారి కార్యక్రమం తమతో సంప్రదించకుండా, తమకు సంబంధంలేకుండా, తమప్రత్యర్థులు ఏర్పాటు చేసినందువల్ల వీరు యీ విధంగా సహాయ నిరాకరణం చేశారని ఒకవార్త. జిల్లా అధిష్టానవర్గ ఆదేశమని యింకొక వదంతి. కారణమేదైనా వీరు అవలంబించిన వైఖరిమాత్రం అనుచితమైనది, సంకుచితమైనది.

కనిగిరి కార్యక్రమానికి సమితి మాజీ అధ్యక్షుడు అధ్వర్యం వహించాడట. పొదిలిలో సరే శాసనసభ్యుడైన నారాయణస్వామి బొరవదీసుకున్నాడు. కార్యక్రమం కాంగ్రెస్ మంత్రిది. ఏర్పాటుచేసినవారు కాంగ్రెస్‌వారులు. అలాంటప్పుడు వీరు చేసినపని ఎంత అనాలోచితమైనదో ఒకసారి ఆలోచించుకుంటే తెలుస్తుంది. తమతో సంప్రదించకుంటే, సలహాపడకుంటే తాము నెత్తినవేసుకొని చేయక పోవచ్చు; కాని వూళ్ళో వుండకుండా, కనపడకుండాపోవడమేమిటి? బాధ్యతగలవారు చేయవలసినపనా యిది? తమవర్గం పక్షంగా ఎన్నో కార్యక్రమాలేర్పాటుచేయబడుతున్నవిగదా, ఒక్కదానైనా తమ వ్యతిరేక వర్గీయులతో సంప్రదించి చేస్తున్నారా? అట్లా చేయలేదని, వారు సభలకు రాకుండా బాయ్‌కాట్ చేశారా? ఇక్కడ గమనించవగిన ముఖ్యాంశం ఒకటున్నది. చెంచురామానాయుడుగారు తన సందార్శ కార్యక్రమాన్ని సమితి అధ్యక్షులకు, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులకు, ఎం. ఎల్. ఏ. లకు, ఎం. ఎల్. సి. లకు పంపారు. స్థానికుల విషయం ఎట్లున్నా, మంత్రిగారి కార్యక్రమాన్ని గౌరవించవలసిన ధర్మం వీరిదికాదా?

ఇలాంటివాటివల్ల వెలితి పడడంతప్ప సాధించేదేమీవుండదు. ఆ విషయం ఆ కార్యక్రమాలలోనే తేటతెల్లమైంది. ఎవరు సహకరించకపోయినా; ఎవరు మూతి ముడుచుకున్నా, ఎవరు ముఖం త్రిప్పుకున్నా ప్రజలేమో మామూలు కంటె ఎక్కువ వుత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమాలు వూహించినదానికంటే విజయవంతంగా జరిగిపోయాయట. ఇకముందైనా వాళ్ళుకాని, వీళ్ళుకాని యిలాంటి విషయాల్లో దృష్టిని, హృదయాన్ని, ఆలోచనను కొంత విశాలము, వున్నతము, వుదాత్తము, దీర్ఘము చేసుకుంటే బాగుంటుంది.

స్వల్పమైన ఈ సంఘటనలవల్ల జిల్లా రాజకీయాలలో జరుగబోయే నష్టమేమీలేదనవచ్చు. కాని ఇవే కడకు అవాంఛనీయమైన పరిణామాలకు దారితీయకుండాపోవు. ఎవరెంతవద్దన్నా, ఎవరెంత కాదన్నా కాంగ్రెస్‌లో గ్రూపురాజకీయాలుపోవు. కాని అవి కనీసహుందా హద్దులను దాటకూడదనిమాత్రం ఎవరమైనా కోరవగివుంటుంది.

రక్షణ నిధి

(5 వ పేజీ తరువాత)

కలెక్టరుద్వారా 6 వేలు

11-10-65 నుండి 28-10-65 తేది వరకు కలెక్టరుగారికి రక్షణనిధికిగా మొత్తం రూ 6,805-30 లు అందినట్లు తెల్పుతున్నారు.

ఇందులో నూరు రూపాయలకు మించి వున్న మొత్తాలు:— నెల్లూరు కోఆపరేటివ్ హౌస్‌బిల్డింగు సొసైటీ రూ 1000; నెల్లూరు రోటరీ క్లబ్బు రూ 900, నెల్లూరు పెద్దాసుపత్రి రూ 565; గూడూరు పోస్టాఫీసులు రూ 401; జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు రూ 357-46; పొదలకూరు బి. డి. ఓ. రూ 210; నెల్లూరు అమెరికను ఆస్పత్రి రూ 200-23; సూళ్లూరుపేట తాలూకాఫీసు రూ 200-23; వి. రాఘవయ్య రూ 179; తాళ్లూరు సమితి రూ 150-10; కోవూరు తాలూకాఫీసు రూ 140; జిల్లా హెల్తాఫీసరు రూ 128-30; రాపూరు తాలూకాఫీసు 116; పొదిలి పంచాయతీ సమితి 116; పొదిలి పంచాయతీ 116; పొదిలి కిరాణావ్యాపారులు 116; పొదిలి వర్తకులసంఘం 116; పొదిలి వస్త్రవ్యాపారులు 116; పొదిలి టీచర్లసంఘం 116; పొదిలి నెహ్రూ మెమోరియల్ క్లబ్ 116; పొదిలి సమితి సిబ్బంది 116; పొదిలి జి. ప. హైస్కూలు 116; నెల్లూరు స్త్రీల కళాశాల 114; సూళ్లూరుపేట తాలూకాఫీసు రూ 100.

ఇతర విరాళాలు

దేశరక్షణ నిధికి పంపబడిన విరాళాలు మాకందిన వార్తలనుండి—

కావలితాలూకా తెల్లబాడు పౌరులు రూ 116; వెంకటగిరి ఆర్. వి. ఎం. హైస్కూలు విద్యార్థులు 55; గూడూరు ప్రజాసేవాసంఘం 232; కోటసమితి సిబ్బంది 269; కోట ఎల్. ఎఫ్. ఆస్పత్రి ఉద్యోగులు 38; కాలిరెడ్డిపాళెం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వుద్యోగులు 33; విద్యుద్వాకోద్యోగులు డివిజనల్ ఇంజనీరు ఆర్. వి. నాయుడుగారిద్వారా 1061; విడవలూరు మిడిల్‌స్కూల్ సిబ్బంది 34-40; పొదిలి హైస్కూలు విద్యార్థులు 332, ఉపాధ్యాయులు 116; కుల్లూరుహైస్కూలు ఉపాధ్యాయులు 50-43; 15 తేది దుత్తలూరు పంచాయతీలోని కమ్మవారిపాళెంలో జరిగిన జిల్లానాయకుల సభలో 7 ఏండ్ల బాలుడు జంగా కామేశ్వరప్రసాద్ రూ 1, మద్దిరెడ్డి గురవారెడ్డి 116, నేలూరు హనుమంతనాయుడు 116; పెదారికట్ల హైస్కూలు టీచర్లు 56-77; బుచ్చిబాలుర హైస్కూలు ఉపాధ్యాయులు 100; వెంకటాచలం సమితిలోని వెంకనపాళెం ప్రాథమిక పాఠశాల స్కౌట్లు వసూలు 20-91; విడవలూరు ప్రాథమిక పాఠశాల వుపాధ్యాయులు 25; విద్యార్థులు 25; కోట హైస్కూలు ఉపాధ్యాయులు 106-21; కామిరెడ్డిపాడు హైస్కూలు వుద్యోగులు 45-60; నెల్లూరు సబ్‌రీజినల్ ఏరియ వర్క్సర్ టీచర్సు అసోసియేషన్ రూ. 116; కామేపల్లి హైస్కూలుసిబ్బంది మంత్రి శ్రీ నాయుడుగారిద్వారా రూ.70-82; ఉలవపాడు సమితి బాలికా పాఠశాల పిల్లలు రూ. 14-10; వరిగొండ హైస్కూలు వుపాధ్యాయులు-విద్యార్థులు రూ. 69-87 తడ వుపాధ్యాయులు రూ. 59-05 లు.

సూళ్లూరుపేట సంఘం

పౌరరక్షణ సంఘనిర్మాణం కోసం శ్రీ యాగంటి రామలింగంగారు 12 తేది ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కాళంగి రాజగోపాల్ అధ్యక్షత వహించిన ఈ సభలో ఇంటి కృష్ణరావు, రామలింగం ప్రభృతులు వుపన్యసించారు. ఈ సంఘానికి కాళంగి రాజగోపాల్ అధ్యక్షుడుగ, ఆర్. ఎం. అంజనేయులు వుపాధ్యక్షుడుగ, టి. ఎస్. గణపతి కార్యదర్శిగ, టి. సుబ్బరాయశెట్టి సహాయ కార్యదర్శిగ ఎన్నుకోబడినారు.

ఏకభుక్తపు దీక్ష

ఆహారపదార్థాల కొరవు కొరకు దేశంలో అత్యవసరపరిస్థితి వున్నంతవరకు తాను ప్రతి గురువారం ఒకపూట ఆహారాన్ని మానివేయుటకు నిశ్చయించుకున్నానని కాంగ్రెసువాది శ్రీ శ్రీకొలను దశరథరామరెడ్డి తెల్పుతున్నారు. మంచిదే.



జిల్లాపరిషత్తు కార్యాలయానికి విచ్చేసిన గవర్నరు శ్రీ శానుపిళ్లైగారికి స్వాగతమిచ్చి తీసుకపోతున్న ఛేర్మన్ శ్రీ ఎల్లసరెడ్డి చంద్రశేఖర రెడ్డి, కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ కూడా చిత్రంలోవున్నారు. (ఫోటో: ఎతిరాజ్)

సమగ్రతాపరిరక్షణ

(5 వ పేజీ తరువాత)

దారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ సి బి. గుప్త, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి. సత్యనారాయణ వుపన్యసించారు. శంకర్ కుమార్తె కుమారి కృష్ణవేణి రచించిన వివేకానందుని చరిత్ర గ్రంథప్రతులను కస్తూరిదేవి విద్యాలయం ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సావిత్రమ్మ స్కౌటులకు పంచిపెట్టారు. ఎ. బి. యం. గర్ల్స్ ట్రెయినింగ్‌స్కూలు వుపాధ్యాయిని మిస్ సుగుణమ్మ గైడ్ జనరల్ వగైరాలను గూర్చి వివరణ ప్రసంగం చేశారు. శ్రీ పి. పుల్లయ్య ధన్యవాదాలతో సభ పరిసమాప్తమైంది.

* * *

మహిమలూరు హైస్కూలులో వుపాధ్యాయులు, విద్యార్థులు దేశ స్వాతంత్ర్య సమగ్రతా పరిరక్షణ ప్రమాణాన్ని స్వీకరించారు. రాదుపు పథకంక్రింద సి. బి. డి. కట్టుటకు, వారానికొకపూట అన్నం మానివేయుటకు నిర్ణయించుకున్నారు. యుద్ధంలో అశువులర్పించిన వీరజోదులకు జోహార్లుచెప్పారు.

* * *

తడ హైస్కూలులో శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి అధ్యక్షతన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ జి. వి. ఎస్. శాస్త్రి సమైక్యతాదిన ప్రాముఖ్యతను చక్కగ వివరించారు.

* * *

విరూరు మిడిల్‌స్కూల్‌లో మాతృభూమి పరిరక్షణదీక్ష గైకొనబడింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. వెంకటరెడ్డి జండా నెగురవేసి, వుపన్యసించారు.

* * *

ఇంకేదో హైస్కూలులోకూడా జరిగినట్లు ఒకరు వ్రాస్తున్నారు. వ్రాసినవారి వూరుపేరు లేనట్లే, స్కూలు వూరుపేరు కూడా లేదు.

ఒంగోలు

(5-వ పేజీ తరువాత)

ప్రభుత్వం. ప్రస్తుతంవున్న స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్. సుబ్బరావుగారు బదలీ చేయబడి, వారిస్థానంలో శ్రీ సుబ్బరాజు అనే వారిని వేశారని తెలుస్తున్నది.

వన్‌గేట్ అంటే గొప్పే. కాని యిప్పటికే వన్నులు భారమనుకుంటున్న ప్రజలకు ఇదేమీ సంతోషాన్ని కల్గించడంలేదు.

సంతపేట పోస్టాఫీసు

సంతపేట పోస్టాఫీసును టెలిగ్రాం, టెలిఫోను సౌకర్యాలుకూడావుండే ఆఫీసుగా మార్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ మార్పు ప్రజలకు మంచి సౌకర్యం.

అమ్మనబ్రోలు ఆపరేషన్లు

శాసన సభ్యుడు డాక్టరు బి. వి. ఎల్. నారాయణగారు అమ్మనబ్రోలులో కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని ప్రారంభించి, ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ప్రతి డాక్టరు చేయవలసిన నిర్మాణాత్మక సేవ యిది.

నమ్మకమైనవి — పొదుపైనవి — బలమైనవి

విూనక్ & విూనక్

క్రూడాయిల్ వర్టికల్ టైపు

6 B. H. P., **650** R. P. M., యింజన్లు

1. ఇది క్రూడాయిలుతో పనిచేయును.
2. డిజైను తేలికయగుటచే నడుపుట సులభము.
3. ఇది నమ్మకమైనది. భారతదేశమంతా పేరుగాంచినది.
4. ఇది మన్నికగా చాలాకాలము పనిచేయును.
5. దీని విడిభాగములు తేలికగాలభించును.
6. సర్వీసు యిచ్చుట చేయబడును.

ఈ యింజను ఆంధ్రా గవర్నమెంటు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారిచే తక్కావి ఋణములకు నెం. H. P. S. (3) 2156/65 తే 23-5-65 ది లేఖ కాంట్రాక్టు అప్రూవ్ చేసినారు.

ధర రూ. 2350 లు.

ఎక్సయిజు డ్యూటీ సేల్సుటాక్సు అదనం.

వివరములకు:-

సర్వేపల్లి నరసింహారావు,

శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగు కంపెనీ,

16/4 ఎ. వుయ్యాలకాలువ వీధి,

నెల్లూరు.

Printed and published by N. Sree Ramamoorthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)